Pallavi Akurathi

Telugu Literature

Paper - II

మహాప్రస్థానం - ఆత్మాశ్రయ శైలి

" - కరుణ, వీర రసాల ఆవిష్కరణ

" - భావకవిత్వ వాసనలు

" - అభ్యుదయ కవిత్వం

" - ప్రతీక వాదము

" - మరో ప్రపంచం ఆవిష్కరణ

" - శ్రామిక జీవన సౌందర్యం

ఆంధ్రనాయక శతకము - భక్తి భావం

- దాసుల కవితా రీతులు

- వ్యాజస్తుతి

అల్పజీవి - సుబ్బయ్య మనస్తత్వ చిత్రణ

గబ్బిలం - జాషువా కవితా వైశిష్ట్యము

గబ్బిలం - కరుణ రసావిష్కరం

గురజాడ కథానికలు - సత్య వాస్తవం

గురజాడ కథానికలు — స్త్రీ పాత్రల ఔన్నత్యం

కృష్ణ పక్షము — ప్రకృతి కవిత్వము

సుగాత్రీ శాలీనుల కథ — సహజ సౌందర్యం &
శ్రామిక జీవన సౌభాగ్యం

సినారె "ఆధునికాంధ్ర కవిత్వము" లో
ప్రశ్నాలకి పనికి వచ్చే విషయాలు

కొన్ని మాదిరి ప్రశ్నాలు

పరదా పద్ధతి --- చారిత్రక & సామాజిక
వనజభవ ప్రభావు --- మనస్తత్వ
గ్రీకుశిల్పిరంగులు --- చారిత్రక సామాజిక
అంతటి లజ్జ --- మనస్తత్వ
తళతళల మెఱుగులు --- కళా సౌందర్య
మిగుల జగంబు చెగ్గదిల --- కళా సౌందర్య
ఘుప్పున కుసుమ --- కళా సౌందర్యం

Q: శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో ఆత్మాశ్రయ శైలి ని వివరించండి. 1

Ans: కవి తాను దర్శించిన సత్యం, శివం, సౌందర్యాలను ప్రకటించడానికి రెండు మార్గాలున్నాయి —
1) వస్త్వాశ్రయ రీతి
2) ఆత్మాశ్రయ రీతి

వీటిని వరుసగా Objective Poetry అని Subjective poetry అని పాశ్చాత్య విమర్శకులంటారు. ఈ విభాగం తెలుగు సాహిత్యం లో ఆర్ష సంప్రదాయ ప్రకారం వచ్చిందే.

ఆత్మాశ్రయ కవితలలో మూర్తికల్పనం — నాయికా నాయకులు ఉండరు. కవియే దీనిలో ఆలంబన విభావం. సుఖం గాని దుఃఖం గాని ప్రణయం గాని ప్రళయం గాని కవియే స్వయంగా అనుభవించి, ఆలోచించి, సూటిగా కవిత్వబద్ధం మొనర్చుతాడు.

ఆత్మాశ్రయ కవిత్వం లో కవి సొంతగొడవయే తప్ప అనంతమైన లోకవృత్తముండదనే ఒక విమర్శ ఉంది. ఇది సమంజసం కాదు. కవి తనను తాను ఎన్ని రకాలుగా ఎవరి అనుభూతులైనా ఎవరి భావాలనైనా తనవిగా భావించి రాయవచ్చు భావించుకోవచ్చు, కాబట్టి ఆత్మాశ్రయ రీతిలో లోకవృత్త ప్రదర్శనకీ, వస్తు వైవిధ్యం ప్రకటించడానికీ వీలుంటుంది.

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' గేయకావ్యం సంకలనం లో ఆత్మాశ్రయ రీతి ఎన్నో రకాల్లో కనిపిస్తుంది.

పాశ్చాత్యుల ఆంగ్లేయ కవిత్వం లో 'Elegy'

① (స్మృతి గీతము) ప్రధానమైనది. Elegy నిర్వచనం -

"The Elegy is a lyric expressive of melancholy or grief, in particular when commemorative of a dead friend"

శ్రీశ్రీ 'కొంపెల్ల జనార్ధనరావు కోసం' రాసిన "అంకితం" కూడా ఇలాంటి స్మృతిగీతమే!

"తుదకు నిన్ను విషనాగుల లోకి లాగి,
జీవిత లక్ష్యాలను నిలువెల్లెత్తులూ చేసి,
మా కళ్ళల్లో గంధక జ్వాలలు,
గుండెలలో గుగ్గిలపు ధూమం వేసి"

— — — —

"ఎక్కడకు విసిరిందయ్యో నిన్ను!
ఎంత మోసగించిందయ్యో మమ్ము!"

ఈ పద్యాల్లో స్నేహితుని మరణం శ్రీశ్రీ గుండెకి చేసిన గాయాన్ని చూడవచ్చు.

② అభ్యుదయ కవిగా శ్రీశ్రీ తనని తానే వ్యక్తం చేసుకున్న గీతాలు 'మహాప్రస్థానం' లో అనేకం ఉన్నాయి. 'జగన్నాథుని రథచక్రాలు' గీతం లో

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"దగాపడిన తమ్ములారా!
మీ బాధలు నే నెరుగుదును..."

"మీ బాధలు, మీ గాథలు
అవగాహన నా కవ్వలాయి!"

"మీ జనం కలం పట్టి
ఆకాశపు దారులంట
అడావుడిగ వెళిపోయే

- - - - - - - - -

జగన్నాథుని రథచక్రాల్
రథచక్ర ప్రళయ ఘోషా
భూమార్గం పట్టిస్తాను!
భూకంపం పుట్టిస్తాను!"

ఈ పంక్తుల్లోని నేను, నాకు, పట్టిస్తాను, పుట్టిస్తాను ఇవన్నీ ఓ అభ్యుదయ కవిగా ~~[illegible] [illegible]~~ శ్రీశ్రీ ప్రత్యక్షంగా మాట్లాడడాన్ని సూచిస్తాయి.

'గర్జించు రష్యా' గీతిక లోని

"బాల్టిక స్వర్గాన్ని కలగన్న రష్యా
రష్యా! రష్యా! రష్యా! నా రష్యా!"

అంటున్నప్పుడు మరో ప్రపంచం (సామ్యవాద సమసమాజం) ను కలగంటున్న శ్రీశ్రీ కన్పిస్తాడు.

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కవి స్వయంగా తన సొంత అనుభూతుల్ని తన అనుభవాల్ని తన భావాల్ని తన ఆలోచనల్ని ప్రత్యక్షంగా ప్రకటించడం ఆత్మాశ్రయరీతి లో ఒక కోణం కాగా (3) ఇతరుల అనుభూతుల్ని ఇతరుల భావాల్ని తనవిగా చేసుకుని తనవిగా వాటిని ఉపలక్షీకరించడం ఆత్మాశ్రయరీతి లోని మరో కోణం. ఈ రెండు రకాల కోణాన్ని "కైక" కవిత లో చూడవచ్చు.

"నే నొంటరినై
నిద్రను వెలియై
చీకటిలోపల నా గదిలో,
నా గదిలోపల చీకటిలో,
చీకటిలో...
ఆకటిలో... "

ఈ పంక్తుల్లో ప్రతి ఒక చీకటిగదిలో ఒంటరిగా నిద్రలేక ఆకలితో అలమటిస్తున్న అభాగ్యుడి ఆవేదనని ఆర్తిని తన అనుభూతిగా చేసుకుని ప్రకటించడం గమనించవచ్చు.

ఆత్మాశ్రయరీతి లో కవి తన గురించి లేదా లేదా తనవిగా మలచుకున్న ఇతరుల భావాల్ని తన భావాల్ని పాఠకులతో పంచుకుంటున్నట్లుగా వ్యక్తం రాయడం ఒక శైలి కాగా (4) తనలో తానే మాట్లాడుకుంటున్నట్లు రాయడం మరొక శైలి. 'దేని కొరకు' కవిత లో

Downloaded at : ourstudycircle.in

శ్రీశ్రీ ఈ రెండవ శైలి ని ప్రదర్శించి చూపారు.

"శ్రీనివాసరావ్ !
ఏమిటిసమేయ్ ?
నడిరాతిరి కడలి వద్ద
వెర్రిగాలి ఉపన్యాసాలిక,
నీలోనే నీవేదో ఆలపించుతావ్ ?
అవ్యక్తపు భావాలేవో ఆలపించుతావ్ ?
జగమంతా నిదుర మునిగి
సద్దణగిన నడిరాతిరి
నీలోనే నీవేదో ఆలపించుతావ్ ?
శ్రీనివాసరావ్ !
శ్రీనివాసరావ్ ! "

అన్ని సందర్భాల్లో భావకవిత్వం లోని 'ఏకాంత ప్రియత్వం' ప్రభావం కన్పిస్తుంది. తన ఏకాంతాన్ని తానే ఆస్వాదిస్తున్న శ్రీశ్రీ ఇక్కడ కన్పిస్తాడు.

(2) శ్రీశ్రీ <u>ఓ అభ్యుదయకవి</u> గా తన కర్తవ్యాన్ని, తన ఆకాంక్ష ని ప్రత్యక్షంగా వెల్లడించిన సందర్భాలు " కవితా! ఓ కవితా! ", "ప్రతిజ్ఞ"

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"కవితా! ఓ కవితా!" అనే గేయమంతా

శ్రీశ్రీ నవ్యకవిగా అభ్యుదయకవిగా ఉండటంలా తానే

పరుచుకొని చెప్పిస్తాడు.

" కవితా! ఓ కవితా!
నా యువకాశల నవపేశల సుమగీతావరణంలో
నిను నేనొక సుముహూర్తంలో "

అంటూ మొదలుపెట్టి ఆరు లక్షల గేయంలో

అడుగడుగునా

" నీ రూపం కరావందున
నా గుహల్లో, గుటిల్లో, చీకటిలో
ఒక్కడనై ప్రశ్నించిన రోజులు లేవా? "

" నా గీతం విరియ నక్షత్రాల
ప్రాణస్పందన పొందింది
నీకై నే వేచిన వేయి క్షణాల "

" మరి నిన్ను స్మరిస్తే
నా కలుపించే దృశ్యాలా? "

" ఇంకా నేనేం విన్నానా? "

" విన్నానమ్మా! విన్నా నిన్ను విన్నాను!
నా విశ్వతి వస్తృతి విస్తరించగా "

ఇలా గేయమంతా శ్రీశ్రీ తానే కనిపిస్తా

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ
నా బాధ జనులు పాడుకొనే
మంత్రంగా మోగించాలని"

శ్రీశ్రీ తన హృదయంలోని ఆకాంక్షని బయటపెట్టి

చివరికి

"నీ చేలాంచలముల విసరుల
కెరటాలలో నిర్మించిన
నా నుడి నీ గుడి గా
నా గీతం నైవేద్యంగా, హృద్యంగా
అర్పిస్తాను"

అని తన గీతాన్ని కవితామతల్లికి నైవేద్యంగా అర్పించాడు.

'ప్రతిజ్ఞ' కవిత లో కూడా శ్రీశ్రీ అభ్యుదయవాదిగా

"నాలో కదిలే నవ్య కవిత్వం
కార్మికలోకపు కల్యాణానికి
శ్రామికలోకపు సౌభాగ్యానికి"

సమర్పిస్తానని ప్రతిజ్ఞ చేయడం కనిపిస్తుంది.

'అద్వైతం' కవిత లో శ్రీశ్రీ భావకవిత్వం
లోని ప్రణయకవిత్వం వెలిబుచ్చాడు. ఇందులో కవి ఓ
(3) ఏకపక్ష ప్రేమికుని (one side love) భావాల్ని తనవిగా

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఆత్మాశ్రయగీతాల లో ప్రకటించారు.

"నీ మోవికి కావిని నేనై
నా భావికి దేవివి నీవై
నీ అంతర నిశ్వాసంలో
నా జీవన నిశ్వాసంలో"

"మానసానికి రాణివి నీవై
హృదయానికి బానిస నేనై"

వంటి పద్యాల్లో శ్రీశ్రీ వికసన్న ప్రేమ గల ప్రేమికుని భావాల్ని లలితంగా ఒలికించడం గమనించవచ్చు.

ఆత్మాశ్రయగీతాల లోని సన్నిహిత గీతాల్లో

(1) స్వీయ బాల్యస్మృతిని శ్రీశ్రీ 'శైశవ గీతి' లో చూపారు.

"నా గత శైశవ రాగమాలికల
ప్రతిధ్వనులకై,
పోయిన బాల్యపు చెరిగిన పదముల
జాడల కోసం
\- - - -
మెరుపు విరుస్తూ ఇటు రాల్చింపక
నను చూస్తుంటే నవ్వొస్తుందా?
ఉడుతల్లారా!
బుడతల్లారా!
ఇది నా గీతం, వింటారా?"

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అనే పంక్తుల్లో శ్రీశ్రీ యొక్క బాల్యం జ్ఞాపకాలు 5

(nostalgia) వెల్లడౌతుంది వెల్లడౌతాయి

'ఒక రాత్రి' ఖండిక లాంటి వెన్నెల మీద
ప్రకృతి కవిత్వమే అయినా అది నిరాశా భావమాత్రంలా
ఆహ్లాదంగా ఆనందంగా ఉండదు.

"గగనమంతా నిండి, పొగలాగ క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను!"

(5)
అట్టి పంక్తుల్లో సామాజిక వాస్తవాలు ఒంటబట్టిన శ్రీశ్రీ
కళ్ళు ప్రకృతిని ఎలా దర్శిస్తాయో తెలుస్తుంది.

'మహాప్రస్థానం' లాంటి ఖండికల్లోంటిలాగే
(6)
"జయభేరి" లాంటి ఆత్మవిశ్వాసాలు చాలా విలక్షణమైంది.

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!"

ఇక్కడ 'నేను' శ్రీశ్రీకి వేరే ఒక వ్యక్తికి భౌతికమైన
ప్రతినిధిగా పైకి కనబడుతున్నా విశాలమైన సాముదాయిక
వాచకంగా కార్మికులన్ని ప్రతిబింబిస్తూ 'నేను' అనే
ఏకవచనాన్ని వాడడం గమనించదగింది. ~~మరో విధంగా~~
చెబితే ఈ 'నేను' పదం ప్రపంచం లోని ప్రతి

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కార్మికుడికి వర్తిస్తుంది. అంటే ఈ గేయాన్ని ప్రతి కార్మికుడూ తన గేయం గా విన్పించవచ్చు! పై పంక్తుల్లో కార్మికుడు వస్తుసేవల ఉత్పత్తి లో నా భాగస్వామ్యం ఉంది అని చెబుతున్నాడు.

"శీతకాలం కోత పెట్టగ
కొరడు కట్టి
ఆకలేసి కేక లేశానే!"

అప్పుడు కార్మికుడు తాను పడుతున్న కష్టాన్ని నివేదించడం చూస్తాం.

"నే నొకణ్ణే
నిల్చిపోతే -
చండ్రగాడ్పులు, వానమబ్బులు, మంచుసోనలు
భూమి మీదా
భగ్నమౌతాయి!"

అంటుంటే కార్మికుడు సమ్మె బెదిరింపు చేయడం విన్పిస్తుంది.

"నే నార్చిస్తే ధాత్రిమీదా
నిండిపోయా -
నా ఆయుధాల శరాలతే
లోకమంతా జల్లులాడే
ఆ మహోత్పాతాలగుతాయి!"

అని కార్మికుడు తను సమ్మె చేస్తే అప్పుడు లోకమంతా కార్మిక సంక్షేమం గురించే ఆలోచిస్తుందని చెప్పటాన్ని నా మీదికే

Downloaded at : ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

~~[illegible]~~

~~[illegible]~~

నా గురించే కవనగానాయని ~~ఆశించడం~~ కనిపిస్తుంది.

" నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను! "

అనే పంక్తుల్లో రాజీపడని విప్లవ నాయకుణ్ణి ముందే ప్రకటించడం చూడగానే శ్రీశ్రీ నిబద్ధతల్ని పెరగడం గమనించవచ్చు. (7) ఆః!

~~ఆత్మాశ్రయతలో~~ వైవిధ్యాన్ని పెంచారు

కృష్ణశాస్త్రి గారు కూడా " ~~చెప్పిన~~ మాట అది ~~చెప్పినట్లు~~ మరొకటి ~~చెప్పదు~~ " అన్నారు... ఇది 'కవులకి' శైలికి & బాగా వర్తిస్తుంది.

~~అభ్యుదయ~~ కవిత్వం లోనూ ~~ఆత్మాశ్రయతలో~~ ని ~~అవకాశం~~ ఇమిడ్చి తన గేయాల్ని పాఠకులు తాదాత్మ్యం పొంది చదువుకునేలా చేసిన శ్రీశ్రీ [illegible] ప్రతిభ అద్భుతమైంది. ~~అందుకే~~

" నేనొక దుర్గం!
నాదొక స్వర్గం!
అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం! "

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఆ పద్యాలు శ్రీశ్రీ విప్లవశీలత్వ

ఆత్మాభివ్యక్తిగా చెప్పినా అవి శ్రీశ్రీ కే వర్తిస్తాయి!

అప్పుడు అనంతర సిద్ధాంతం శ్రీశ్రీ మార్గం!

సి. నారాయణ రెడ్డి గారు తమ 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు : ప్రయోగములు' గ్రంథం లో "జయభేరి" లోని ఆత్మాశ్రయతను ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించారు.

"నేను సైతం ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను"

అన్నప్పుడు అనంతమైన సామాజిక చైతన్యానికి తాను ఏగా ఒక ప్రతినిధినని శ్రీశ్రీ చెప్పదలుచుకున్నాడని సినారె గారన్నారు. ప్రపంచమనే హోమజ్వాలలో కవి తనను సమిధగా పేర్కొన్నాడని సినారె అంటారు.

"నా కుహూరుత శీకరాలే
లోకమంతా జల్లులాడే
ఆకుటూర్తాలాగమిస్తాయి"

అనడం లో శ్రీశ్రీ తాను కోకిలయై కుహూరావాలు చేసినప్పుడు లోకము వసంతానుభూతిని పొందునని (వైనటం) బోలుని వ్యంగ్యమని సినారె గారన్నారు.

Objective & Subje... కవిత్వము అంటూ విభావనను... సొంత గొడవే కాదు

రూపాలు → Objective

1) సంప్రదాయ కవిత్వం < కొంపెల్ల / బాల్య
2) అభ్యుదయ కవిగా
   - కవితా ఓ కవితా
   - ప్రతిజ్ఞ
   - ... రథ చక్రాలు
3) ఇతరుల భావాలు తనవిగా
4) తన లో తాను
5) శ్రీశ్రీ కళ్ళలో ప్రకృతి
6) జయభేరి (నేను = కార్మికుడు)
7) ఆః! (నేను = ప్రతి ఒక్కరూ

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో 'కరుణ, వీర రసాల ఆవిష్కరణను తెలుపండి.

సంకలనం.

Ans: శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండ కావ్య ఒక ఖండ కావ్యం లో రససిద్ధి కి అవకాశముందా లేదా అన్నది కొంత చర్చనీయాంశమైనది. (1)

" కావ్యములు రస ప్రధానములు. ఖండకావ్యములు భావ ప్రధానములు. కావ్యములందు పెక్కుచోట్ల నందు భావములుండవచ్చును. కాని కావ్యము సమష్టి మీద రసాభివ్యంజకముగా యుండును. ఖండకావ్యములందును భావములు రసవ్యంజకములు కావచ్చును. కాని ఖండకావ్యములు ప్రధానముగా ఒక భావమును అభివ్యంజించునవియై యుండును."

అని విశ్వనాథ వారన్నారు.

అయితే ఖండకావ్యం లని కొన్నింట్లో విభావాది సామాగ్రి పుష్కలంగా లేకపోయినా కథ లేకపోయినా కథను బట్టి, పద్యసంఖ్యను బట్టిగాక భావతీవ్రతను బట్టి దానిని వ్యక్తీకరించు సుందర రచనా రీతిని బట్టి రససిద్ధి కలుగుటకు అవకాశముండునని సి.నా.రె. గారు 'ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు : ప్రయోగములు' లో అన్నారు. మనం 'మహాప్రస్థాన' విషయం లో అంగీకరించవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"నెత్తురూ, కన్నీళ్లూ తడిపి కొత్త tonic
తయారు చేశాడు శ్రీశ్రీ ఈ వృద్ధ ప్రపంచానికి."

(2)

అది 'యోగ్యతా పత్రం' లో చలం
అన్న మాటల్ని ధ్వనింపచేసి వీర, కరుణా రసాలే!

(3)

"All is well with the world" అన్న
సంతృప్త భావన సామ్యవాద విప్లవం రావడానికి ఓ ఆటంకం.
అందుకే ఈ భావాన్ని ఛేదించేందుకే అభ్యుదయ కవిత్వం
లో ఆకలి కేకల్ని వినిపింపచేస్తుంది. అందుకే ఇది కరుణారసాన్ని
చిందించగలదు.

'కావిరి నిండిన కన్నులలో'
'కుంపటి కప్పిన గుండెలలో'
'బాధల గాథల బాటలలో'
'నిద్రను వెలియై'
'చీకటిలో..
ఆకటిలో..'

వేసిన "కేక" గురించిన వర్ణన పఠితకి ఆ కేక వెనుకనున్న
ఆర్తి, ఆర్ద్రతా భావాన్ని మన గుండెకి తాకేలా అందించగలుగుతుంది.

అభ్యుదయ కవిత్వం లో పీడితుడి మీద
జాలి కలిగించడం ఓ అవశ్యకమైన లక్షణం. ఈ జాలి,
(4) సానుభూతి కలిగించే ప్రయత్నం కరుణా రసావిష్కరణకు
కారణమవుతుంది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'బాటసారి' కథకు కరుణారసం చెందిస్తుంది.

A

'బాటసారి' కథ లో బాటసారి

శోకమనే స్థాయీ భావానికి ఆలంబన విభావము.

ఈ కథ లో దిగులు, భయం, కలత మొదలైన సంచారీ భావాలు స్థాయీభావమైన శోకరసానికి పోషకం గా తోడ్పడేవే.

ఒంటరి బాటసారి "కూటికోసం, కూలి కోసం
పట్టణంలో బ్రతుకుదామని"
బయలు దేరాడు. అతడు పట్టణం లో

"మూడు రోజులు ఒక్క తీరుగ
నడుస్తున్నా దిక్కు తెలియక —
నడి సముద్రపు నావ రీతిగ
— — —
తిరుగుతుంటే —"

ఇలా దిక్కు తెలియక తిరుగుతున్న బాటసారి దారి తప్పాడు.
బాటసారి లాంటి శోకమనే స్థాయీ భావాన్ని

"చండ చండం, తీవ్ర తీవ్రం
జ్వరం కాస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే —
మబ్బుపట్టి, గాలికొట్టి,
వానవస్తే, వరదవస్తే,
చిమ్మచీకటి క్రమ్ముకొస్తే
దారితప్పిన బాటసారికి
ఎంత కష్టం!"

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఈ పంక్తుల్లోని మబ్బు, గాలి, వాన, వరద, చిమ్మచీకటి లాంటి వాతావరణపు వర్ణన అంతా ఉద్దీపనా విభావం గా పనిచేసి శోకమనే స్థాయీభావపు అనుభూతిని రసస్థితికి తీసుకెళ్లేందుకు తోడ్పడుతుంది. కళ్లల్లో చెలమల్లాగా చెరిగిపోని మంటలు, గుండుసూదులు గుచ్చినట్లు గా అనిపించే శిరోవేదన సాత్త్విక అనుభావాలు గా చెప్పవచ్చు. ~~తిరి~~

" బాటసారి కళేబరం లో
కీటకాయువు ఆడుకుంటోంది!"

అని గేయాన్ని విషాదాంతం గా చేసి కరుణామయంగా పరిణమింపజేశారు. ~~ఈ~~ గేయం మధ్య మధ్య లో

" తల్లిమాటలు చెవిని పెట్టక " . . . .

' కళ్ళ వాకిట నిలిపి చూచే
పల్లెటూళ్ళో తల్లి ఏమని
పలవరిస్తోందో . . ? '

' తల్లిపిచ్చి కళ్ల దృశ్యం
కళ్ళ ముందట గంతువేయగ '

' పల్లెటూళ్లో తల్లికేదో
పాడుకలలో పేగు కదిలింది! '

అని బాటసారి తల్లి ని ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ కవి తన గేయాన్ని మరింత ఆర్ద్రమొనర్చారు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'భిక్షువర్షీయసి' లో ఒక ముసలి బిచ్చగత్తె ఎంతటి దయనీయమైన పరిస్థితుల్లో బతికిందో కళ్ళకు కట్టినట్లు చిత్రించడం ద్వారా కరుణారసాన్ని పోషించారు శ్రీశ్రీ.

"దారిపక్క, చెట్టుక్రింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసల్దొకతె
మూలుగుతూ, ముసురుతున్న
ఈగలతో వేగలేక.

ముగ్గుబుట్టవంటి తలా,
ముడతలు తేరిన దేహం,
కాంతిలేని గాజుకళ్ళు,
తనకన్నా శవం నయం.

పడిపోయెను జబ్బుచేసి;
అడుక్కొనే శక్తిలేదు;
రానున్నది చలికాలం;
దిక్కులేదు దీనురాలు.

ఎళ్ళు గుదిరి, కళ్ళ కదలి,
బతుకంటే రోసి సదలి —
పతిమున్న బండరాతి
పగిదిగనే పడి ఉన్నది."

బిచ్చగత్తె బాధని బాగా పెంచేవిగా ముసిరే ఈగలు, ముసలి తనం.. కాంతిలేని కళ్ళ, జబ్బు చేయడం, అడుక్కునే శక్తి కూడా లేకపోవడం, రాబోయేది చలికాలం కావడం, ఆమె అనాథ కావడం ఈ పంక్తుల్లో కన్పిస్తాయి.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కరుణం శోకమూలకం. శోకం ఆశానిరాశల వల్ల ఏర్పడుతుంది. పైన చెప్పిన బిచ్చగత్తె ఎదుర్కొన్న/, ఎదుర్కోబోయే/ ఎదుర్కోవాల్సిన పరిస్థితుల వల్ల ఆ బిచ్చగత్తె కి బతుకాలన్న ఆశ కూడా చచ్చిపోయిందని చెప్పి కవి కరుణారసాన్ని పెరుగుతె పండించాడు.

'కవితా! ఓ కవితా!' ఖండిక లో

"కాలువ నీళ్ళలో జారిపడి
కదులుతున్నా బాలిక
ఊగులాడు వృత్తావృత్తాలాపన!
ప్రేలాపన!
కడుపు దహించుకుపోయే
పడుపుకత్తె రాక్షసరతిలో
అర్ధనిమీలిత నేత్రాల
భయంకర బాధల పాటల పల్లవి!
— — —
సమ్మెకట్టిన కూలీల,
సమ్మెకట్టిన కూలీల భార్యల, బిడ్డల
ఆకటి చీకటి చిచ్చుల
హాహాకారం! ఆర్తారావం!"

అనే పంక్తుల్లో కరుణారసానికి సంబంధించిన భావమైన దైన్యం కనిపిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"ఆకలైతే, పేదల గుండెలు!
అశ్రువులే నిండిన కుండలు!
శ్మశానమున నశించేటి
చలిబారిన వెలి రాబందులు!"

అందుకే నాకే "పేదలు" ఖండిక కూడా కరుణారసప్లావిత మైనదే.

"జగన్నాథుని రథచక్రాలు" ఖండిక లో కూడా 'దగపడిన తమ్ముల' బాధలు, గాథలు లోని భావాన్ని కలిగించేలా కవి వర్ణించారు.

అభ్యుదయ కవిత్వం కాదు. కరుణరసాన్ని వీరరసం వైపు మళ్లించడం లోనే 'అభ్యుదయం' ఉంది! Very good

వీరం ఉత్సాహ మూలకం. ఉత్సాహం ఆశాప్రగతి వల్ల పొంగులెత్తుతుంది. (x) 'మహాప్రస్థానం' లోని గేయాలలో చాలా భాగం వీర రౌద్ర రసభరితమైనవి. అందుచేత ఆ రసాలకనుగుణమైన ఓజస్సు గల శబ్దాన్ని శ్రీశ్రీ ఎంచుకున్నాడు. జవం, జీవం, కండ, గుండె గల శబ్దాలను ఏరుకొని వాని చేత కసరత్తులు చేయించాడు ఫలితంగా రసవృష్టులు కురిపించాడు.

(x) మ.ప్ర. లోని అనేక గేయాలలో (P.T.O)
నిర్వేదం విషాదం వల్ల ఆశాభావం
... అవి ఉత్సాహం కలిగిస్తాయి.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

" కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,
హృదంతరాళం గర్జిస్తూ —
పదండి పోదాం,
వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం ? "

" నెత్తురు మండే
శక్తులు నిండే
సైనికులారా ! రారండి
హరోం ! హరోం హర
హర ! హర ! హర ! హర !
హరోం హరా ! అని కదలండి ! "

ఈ పంక్తుల్లో చలం అన్నట్లు

(1) 'యువక సైనికుల, నూతన యుగ నిర్మాతలకి background music క్రింద, marching band కింద, ~~కొత్త రక్తాన్ని~~ కదను త్రొక్కించే సంగీతం' వినబడుతుంది. ఉత్సాహం, ప్రవాహ కెరటం లా ఉవ్వెత్తున పైకెగుస్తుంది.

(2) 'జయభేరి' గీతిక లోని

" నే నొక్కణ్ణే
నిల్చిపోతే —
చండ్రగాడ్పులు, వానమబ్బులు, మంచుసోనలు

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

భూమి మీదా
భగ్గుమంటాయి!

— — — —

రగిల్చి పగిలిపోయి
నిర్ఘాలు విర్రిల్లి
మహాప్రళయం జగం నిండా
ప్రగల్భిస్తుంది! "

అన్న పంక్తుల్లో వీర రసానికి సంచారి భావాలైన క్రోధం, ఆవేశం, ఉగ్రత మొదలైనవి కనిపిస్తాయి.

'ఆహ్వానం' గేయం లో

(3)

" కనకదుర్గా చండసింహం
జూలు దులిపి,
ఆవులించింది!
ఇంద్రదేవుని మదపుటేనుగు
ఘీంకరిస్తూ
ఘూరల్ చేసింది! "

అనే పంక్తుల్లో క్రోధం, ఆవేశం అనే సంచారి భావాలు కనిపిస్తాయి.

" నందికేశుడు రంకె వేస్తూ
గంగడోలును
కదిపి గెంతేడు! "

అనే పంక్తుల్లో వీరరస స్థాయీ భావమైన ఉత్సాహం ఉరకలేస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'ప్రతిజ్ఞ' లోని

~~"ఘర్మ జలానికి~~
~~ధర్మ జలానికి~~
~~ఘర్మ జలానికి ఖరీదు లేదోయ్!"~~

~~"విశ్రాంతులకు, విహారాద్రులకు~~
~~నోరుమెదపే [illegible] లేదోయ్!"~~

" అనాథులందరూ
అశాంతులందరూ
దీర్ఘశ్రుతిలో, తీవ్రధ్వనితో
విప్లవశంఖం వినిపిస్తారోయ్!"

(4) ఈ పంక్తుల్లో ఉత్సాహ భావం తొంగిచూస్తుంది.

'నవకవిత' లోని

~~" రాబందుల రెక్కల చప్పుడు~~
~~పయోధర ప్రచండ ఘోషం~~
~~ఝంఝానిల షడ్జధ్వానం"~~

'జ్వాలా తోరణం' లోని

"ఏదీమి లోకం మార్తాండేయుని
పదాఘాతమున ప్రకంపించగ
కురుక్షేత్రమున రుద్రుడు వ్రాసిదరు
గదాఘాతమున గజగజలాడగ"

(5) పంక్తులలో వీరరస ప్రధానమైన ఉద్రేక భావం వ్యక్తమౌతుంది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మహాప్రస్థానం కావ్యం లో ఉత్సాహపూరిత స్థాయీభావం

(5)

ఉరకలెత్తిన గీతాల్లో 'గర్జించు రష్యా' ఒకటి.

" గర్జించు రష్యా!
గాండ్రించు రష్యా!
పర్జన్యశంఖం పలికించు రష్యా!
దౌర్జన్య రాజ్యం ధ్వంసించు రష్యా!
తే తే, రష్యా!
రా రా, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! ఓ రష్యా! "

ఆవేశం, ఉత్సాహం పలికించేందుకు కవి భావాలని పద పునరుక్తి చేశారు

" రా రా రా, రష్యా!
తే తే తే, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! ఓ రష్యా! "

అంతే కాక ఈ పునరుక్తి ఒకచోట రావడం కాక గీతం లో పలుమార్లు పునరావృతమై ఆవేశం, ఉత్సాహ భావాల్ని గీతం ఆద్యంతం ఏకధాటి గా కొనసాగించడం లో వీరరస సిద్ధి కలుగుతుంది.

(6)

'జగన్నాథుని రథచక్రాలు' గీతం లో కూడా కవి ఈ పద పునరుక్తి ద్వారా ఆవేశం, ఉత్సాహం తెప్పించడం చేశారు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

" జగన్నాథ
జగన్నాథ
జగన్నాథ రథచక్రాల్!
జగన్నాథుని రథచక్రాల్!
రథచక్రాల్
రథ చక్రాల్
రథ చక్రాల్, రథ చక్రా
లొస్తున్నా యొస్తున్నాయి!"

పంక్తుల ఇందుకు ఉదాహరణ. ఈ గేయం లోనే

"సింహాచలం కదిలింది
హిమాలయం కదిలింది
వింధ్యాచలం పగిలింది
సింహాచలం
హిమాచలం
వింధ్యాచలం, సంధ్యాచలం
మహానగా లెగురుతున్నాయి!
మహారథం కదులుతున్నది!
చూర్ణమాన
ఘూర్ణమాన
దీర్ణమాన గిరిశిఖరాల్
గిర గిర గిర తిరుగుతున్నాయి!"

పంక్తుల్లో పదాల పునరుక్తి ద్వారానే గాక

(7) ఓజస్సు గల శబ్దాల్ని వాడటం ద్వారా వీరరస స్ఫూర్తిని ప్రసాదం చేసింది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మహాప్రస్థానం లోని అన్ని గేయాలు చదువు

తుంటే చలం అన్నట్లు 'ఇవి మాటలు కావు,

అక్షరాలు కావు - ఉద్రేకాలు, బాధలు, యుద్ధాలు - అతని

(శ్రీశ్రీ) హృదయం లోంచి మన హృదయం లోకి

direct గా పంపిన ఉత్సాహాలు, నెత్తురు కాలవ

అనిపిస్తుంది'.

మరికొన్ని గేయాల్లో 'దిక్కులేని దీనుల

మూగవేదన, కాలి కింద నలిగిన చీమల బాధ

విరిగిన చప్పుడు, నీళ్ళ లేక ఎండుతున్న గడ్డిపోచ

ఆర్తనాదం' వినిపిస్తాయి.

వెరసి మహాప్రస్థానం ఖండకావ్యం

వీర కరుణ రసాలను నిక్షిప్తం చేసుకున్న అభ్యుదయ

కవిత్వ సమం.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

“శ్రీశ్రీ అనంతర మార్గాన్ని వాది నమ్ముకొన్నను
మహాప్రస్థానంలో భావకవిత్వ వాసనలు పోలేదు”
— పరిశీలించుమనది.

తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుదయయుగ సారథిగా కీర్తికెక్కిన వాడు శ్రీశ్రీ. భావకవిగా "ప్రభవ" అభ్యుదయకవిగా "మహాప్రస్థానం" విప్లవకవిగా "ఝుంఝు" రచించి కవితాప్రస్థానంలోని మూడు దశల్ని దాటిన ఘనుడాయన.

~~(1928 లో అచ్చయిన 'ప్రభవ' శ్రీశ్రీ భావకవిత్వ నీడ దాటి అభ్యుదయ కవిత్వపు యెండలోకి ప్రవేశించడానికి తోడ్పడిన రచన. దీని తర్వాత శ్రీశ్రీ అభ్యుదయకవిగా మహాప్రస్థానం చేశాడు.)~~ అయితే అతని మహాప్రస్థానంలో భావకవిత్వ వాసనలు పోలేదని పలువురు విమర్శకులు అభిప్రాయపడ్డారు. భావకవిత్వ లక్షణాలు మహాప్రస్థానంలో తొంగి చూసే వైనాన్ని క్రింది విధంగా పరిశీలించవచ్చు.

* కవి హృదయములో తటిల్లత వలె అప్పుడప్పుడూ మెరసిపోయిన భావముల అక్షరాకృతియే భావకవిత్వమని శ్రీశ్రీ గారు భావించారు.

(1) భావకవిత్వానికి ముఖ్య లక్షణం <u>ఆత్మాశ్రయత్వం</u>. కవి తన అనుభూతులను, భావాలను నేరుగా తానే వెల్లడిస్తాడు. పరులచేత అనుభవింపచేయటానికి వీలున్న స్వీయానుభవాలనే కవి ఆత్మాశ్రయరీతిలో కవితలో ఉదాత్తీకరించి కళామయం చేస్తాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

శ్రీశ్రీ 'జయభేరి' లో

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!

— — — —

నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను!"

అంటూ తన అనుభూతిని, తన ఆశయాల్ని పాఠకులలో పంచుకొంటాడు. అయితే ఇది వ్యక్తి చైతన్యం సమూహ చైతన్యంగా పరిణమిస్తున్న భావజాలమని తెలుస్తోంది.

శ్రీశ్రీ రాసిన 'ఆః!' అభ్యుదయకవిత్వానికి చక్కని నిదర్శనం.

"నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నే నెగిరిపోతే
నిబిడాశ్చర్యంతో వీరు -
నెత్తురు క్రక్కుకుంటూ
నేలకు నే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే —"

వీటిలో కవి సమాజం తన గెలుపు, వైఫల్యాల పట్ల చూపే ప్రతిచర్యని వెల్లడించాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'ప్రవాళం' అనే కవిత విఫలప్రేమను ప్రతిబింబించింది.

" నీ కంకణ నిక్వాణంలో
నా జీవన నిర్వాణంలో
నీ మదిలో దిగులు తీరేనా
నా హృదిలో జ్వాలలు రేగి
నీ తలపున రేకులు విచ్చె
నా వలపున బాకులు గుచ్చె — "

ఈ పంక్తుల్లో విఫల ప్రేమ గూర్చి కవి వ్యక్తీకరించాడు.

(2) భావకవిత్వానికి ప్రకృతి కి గాఢమైన బంధం పెనవేసుకుపోయి ఉంటుంది. చాలా కవితల్లో పలుచోట్ల ప్రకృతి తొంగిచూస్తుంది.

'జయభేరి' అని ఈ శ్రీశ్రీ పంక్తుల్లో

" నేనొక్కణ్ణే ధాత్రి నిండా
నిండిపోయా —
నా కుహూరుత శీకరాలే
లోకమంతా కల్లలుండే
శ్రీ వచనాలు లాగ మిన్నాయి! "

లోకమంతటా వ్యాపించాడని చెప్పదలచుకున్నాడని

ప్రకృతి లో లీనమవ్వాలని భావకవి పడే తపన లాంటి తపన గోచరిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'శైశవ గీతి' శీర్షికలో శిల్పం

" గరికపచ్చ మైదానాల్లోనూ
తామరపూవుల కోనేరులలో
పంటచేలలో బావుల గట్లలో
— — —
ఎక్కడ చూస్తే అక్కడ మీరై "

అన్న ప్రకృతి వర్ణనలు కన్పిస్తాయి. ఇదే శీర్షికలో 'ఋతువుల రాణీ వసంతకాలం' 'ఆ కంచు వృషభముల నిశ్వాసం క్రూర గ్రీష్మం' 'చలి వణికించే శైశిర కాలం' అని ప్రకృతి చలనాన్ని కూడా కవి వర్ణించడం భావకవిత్వ ఛాయల్ని చూపుతుంది.

భావకవిత్వం తెలుగు సాహిత్యానికందించిన గొప్ప సంపద 'పద చిత్రాలు', 'భావ చిత్రాలు'. ఇవి (3) మాటల బొమ్మలు. శ్రీశ్రీ సైతం మహాప్రస్థానంలో అక్కడక్కడా ఇలా మాటలతో బొమ్మలు గీశాడు.

'ఒకరాత్రి' శీర్షికలో

" ఆకాశపు ఎడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి! " అలాంటి
పదచిత్రమే!

భావకవిత్వంలో ప్రకృతిలో ఎవరూ గమనించని (4) చిన్న చిన్న కెరటాలే ఆధారం చేసుకొని మూలంగా వర్ణించిన

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఖండికలు అనేకం. ముఖ్యంగా కవికొండలవేంకటరావు

" దారున్నవి వుంటాయి
దారంటూ గడ్డి నిరుణ్ణివి వుంటాయి
— —
బండి నడుస్తూ వుంటే
చక్రాలు పాడుస్తూ వుంటే
మళ్ళీవ గర్భమంటాయి " అని 'గడ్డిపూలు' ని

గురించి రాశారు. (అ)(గా) కూడా ఇదే తత్వాలలో

" కాట్లవేనుగాళ్ళ, ఆటలాగాళ్ళ, బల్లచాగాళ్ళ
నీవేపే చూస్తూ వుంటాయి!
ఆమలాలు కనుగొమంటాయి! " అని

కవితావేశం ఉంటే అన్నీ కవితామయమేనని చాటారు.

" ఎదియో అపూర్వ మధుర రక్తి స్ఫురియించుగాని అర్థమ్ముగాని భావగతమ్ముగాని " అని కృష్ణశాస్త్రి చెప్పారు. ఈ

(5) 'అస్పష్టత' భావకవిత్వ లక్షణాల్లో ఒకటిగా చెప్పొచ్చు. (అ)(గా) 'మహాప్రస్థానం' కవితా సంపుటిలో అస్పష్టత పలు ఖండికల్లో కన్పిస్తుంది. 'ఒకరాత్రి' ఖండికలో

" గగనమంతా నిండి, పొగలాగ క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను!
— — — —
విశ్వమంతా నిండి, వెలిబూది పోలె
బహుళ పంచమి జ్యోత్స్న భయపెట్టు నన్ను! "

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పై పంక్తుల్లో ఏదో భయాన్ని కలిగించే భావమైతే ఉంది గాని అది ఇదీ అని స్పష్టంగా చెప్పటం అస్పష్టత కన్పిస్తుంది.

'దేని కొరకు' ఖండికలో

"వేలకొలది వేలలో, వేసవి వానలలో
దారికొలది దారులలో కానరాని కాంక్షలలో
- - - - - -
నీలోనే నీ వేదో ఆలపించుచుంటావ ?
ఆలాపనవా !" అనే పంక్తుల్లో కూడా ఇలాగే అస్పష్టత గోచరిస్తుంది.

(6)

భావకవిత్వంలో సౌందర్యారాధన ప్రముఖలక్షణమని చెప్పవచ్చు. శ్రీశ్రీ పై కూడా ఈ ప్రభావం ఉంది. కాని అతడు ఆరాధించినది శ్రామిక సౌందర్యాన్ని. 'ప్రతిజ్ఞ' ఖండికలో

'శ్రామిక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని' చాటి చెప్పాడు.

'మానవుడా' ఖండికలో

"సౌందర్యం ఆరాధించేవాడా!
కోకిలలో శిల్పంలో
పురుగులో, పుష్పంలో
మెరుపులో, మేఘంలో
సౌందర్యం ఆరాధించేవాడా!" అని సౌందర్యారాధనా తత్వాన్ని వెల్లడించాడు.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

భావకవి ప్రేయసి కోసం తపన పడటం కన్పిస్తుంది. శ్రీశ్రీ కూడా అభ్యుదయ(?) ఈ భావాలు ప్రదర్శించారు. "అద్వైతం" ఇందుకు ఉదాహరణ.

~~శ్రీశ్రీ [illegible] [illegible] " [illegible] ! [illegible] !" [illegible]~~

~~" నీవైన బ్రతుకే ఒక తపస్సై~~
~~వెదుకాడే నిమిషాలందున నిశాలందున~~
~~ఎటు నే చూచిన చాటులాలంటారవు~~
~~మట్టి మాయల నటనలలో~~
~~నీ రూపం కానరాదున~~
~~నా కళాలా కటలా చీకటిలా~~
~~ఒక్కదానై ప్రసక్తిన రోజులు లేవా ? "~~

భావ కవిత్వం లోని ప్రణయ కవిత్వం 'అద్వైతం'

అనే పంక్తులు అందుకు నిదర్శనం.

భావకవిలో శిఖరమైన కృష్ణశాస్త్రి గారి (7) ప్రభావం శ్రీశ్రీ పై ఎలా ఉందో వివరిస్తూ ఆరుద్ర గారు 'సమగ్రాంధ్ర సాహిత్యం' లో క్రింది ఉదాహరణ ఇచ్చారు. 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం'

కృష్ణశాస్త్రి గారి 'నా విరుల తోట' గీతిక లో

" నా విరుల తోటలో చెలి కన్నె నొకర్తె
పవడపు గులాబి మొగ్గ
— — — —
అప్పుడు నా వెర్రి చూచి నా యలరు తేని
మున్నుగా మోడు మోసేను బాధి, యొగ్గె

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కోకిలమ్మ కోయని యేడ్పు కాదు నేస్తా!
మా కారకు దారి చూపెడు మందపవను
జోకొట్ట జాలిగ నాకీ నిట్టూర్పు విసరె!"

ఈ పద్యానికి శ్రీశ్రీ 'భిక్షువర్షీయసి' కి ప్రత్యక్షంగా గాని వైరుధ్యాలని పోలికలున్నాయి.

" ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిదని
వెర్రిగాలి ప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది!

ఎవరూ ఏమీ కొరుకుతూ
ఏమో అనలేదు సుమీ
ఒక కాగితం పడవేసుకు
తొందరగా తొలగి తొంగ "

'కృష్ణశాస్త్రి గారి 'మందపవనుడు' శ్రీశ్రీ గారి 'వెర్రిగాలి' అయింది. శాస్త్రి గారి 'కోకిల' బదులు శ్రీశ్రీ గీతంలో ఎవరూ ఏమీ అనలేదు ఇల్లాంటివి కనిపిస్తాయి. స్థూలదృష్టికి కనబడదు గాని సూక్ష్మంగా పరిశీలిస్తే నిర్మాణ విధానాలలో ఈ గీతాల మధ్య ఉన్న

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

నిర్మాణ విధానాలలో వైరుధ్య సంకేతాలు కనబడుతాయి, శ్రీ (శ్రీశ్రీ) గారు వ్యక్తపరిచారు.

(8) భావకవిత్వంలో విశ్వప్రేమతత్వం

కనిపిస్తుంది. (ఉదా) 'జయభేరి' ఖండిక లో సైతం

" నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!
నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రువొక్కటి ధారపోశాను! " అన్నప్పుడు శ్రీశ్రీ యొక్క

విప్లవం కోసం కవి చేయదలుచుకున్న విశ్వప్రేమతత్వం ప్రతిఫలిస్తుంది.

భావకవిత్వ లక్షణాలలో ప్రధానమైనది (9) 'స్వేచ్ఛా ప్రియత్వం'. భావకవి సంప్రదాయ సంకెళ్ళనుండి విడివడాలని స్వేచ్ఛగా విహరించాలని కోరుకుంటాడు. (శ్రీశ్రీ) కవితల్లో సైతం ఈ స్వేచ్ఛా ప్రియత్వం కనిపిస్తుంది. 'కవితా! ఓ కవితా!' ఖండిక లో

" శ్మశానాల వంటి నిఘంటువుల దాటి
వ్యాకరణాల సంకెళ్ళు విడిచి

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఛందస్సుల సర్పపరిష్వంగం వదలి–"

స్వేచ్ఛగా కవిత్వం సృష్టి చేయాలని శ్రీశ్రీ భావించాడు.

ప్రాచీన పద్యాలు, ఛందస్సులు కాదని కావ్య ప్రక్రియను వలదని నూతనంగా ఖండకావ్య ప్రక్రియను చేపట్టింది భావకవిత. ఈ ప్రభావం తోటే శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండకావ్య సంపుటిగా వెలయించాడు. వచన కవిత్వాన్ని, మాత్రా ఛందస్సును ఆదరించి పద్యాల స్థానంలో గేయాలు విరచించాడు.

'మహాప్రస్థానం' ఖండికలో

"నదీనదాలూ,
అడవులు, కొండలు
ఎడారులా మన కడ్డంకి ?
— —
మరో ప్రపంచం
మరో ప్రపంచం
ధరిత్రి నిండా నిండింది" అనే పంక్తుల్లో స్వేచ్ఛాగానం

ఎన్ని ఆటంకాలైనా ఎదుర్కోగలమని చెప్తాడు. స్వేచ్ఛా-సమానత్వాలు నిండిన 'మరో ప్రపంచం' గానం స్వేచ్ఛాలోకం కోసం కవి పరితపిస్తాడు.

భావకవిత్వచ్ఛాయలేవిధంగా 'మహాప్రస్థానం' కవితా సంపుటిలా తోచినా దాని ఆత్మ మాత్రం మార్క్సిజమే!

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

భావకవిత్వ లక్షణాలలో ఒకటి ~~నిరాశావాదం~~.

అభ్యుదయ ఆశావాది కవి అయిన శ్రీశ్రీ కూడా

'మనమంతా బానిసలం
గానుగలం, పీనుగులం
వెనుకదగా, ముందుదగా
కుడియెడమల దగా దగా!

ఏదీ సుఖం, ఏదీ సుఖం
ఏదీ సుఖం జగత్తులో!
బ్రతుకు వృథా! చదువు వృథా!
కవిత వృథా! వృథా, వృథా!

అని 'చేదుపాట'

పాడడం భావకవిత్వ ప్రభావం వలననేమో అనిపించక మానదు.

(3)

శ్రీశ్రీ భావచిత్రములను విడిగా తీసి చూపుట సాధ్యము కాదు. ఇన్ని గేయములలో మాత్రము మిగిలిన శక్తుల ప్రమేయమంతగా లేని స్వచ్ఛమైన భావనాశక్తి ప్రజ్వరిల్లినది. 'చరాచర' అన్న గేయమిట్టిదే. ఋషుల వంటి మునుల నాటి వెన్నెల గగనమంతయూ నిండి పొగవలె క్రమ్మి కప్పి భయపెట్టింది. ఆకాశపు ఎడారిలో ఇసుక తుఫాను రేగినది. అట్టి భయంకర స్థితిలో కొండ 'కరకుటెలుగు'లా చప్పుడించింది. కరికి గిరికి గల సాదృశ్యము ను గుర్తించుటకు కొండ ను కరి వలె గాక కరకుటెలుగు వలె నున్నదని భావించుట చక్కని భావనాశక్తికి నిదర్శనము. ~~ఈ~~ గేయము లోనే ఉన్న

" ఆకాశపు ఎడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి" అన్న భావచిత్రము

అనన్యమైనది. 'ఖండ శశి' లో విరహతాపము భరించలేక కవి కి నెలవంక 'వంపు తేరిన కత్తి వలె' కనిపించింది.

అదే విధంగా 'శైశవ గీతి' గేయం లో

Downloaded at : ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

శ్రీశ్రీ నిసర్గరమణీయమైన భావనా శక్తి పతాకస్థాయిని చేరుకున్నది. 'కంచు వృషభముల అగ్నిశ్వాసం శ్రేష్ఠ' అనుట ప్రగాఢ భావనాబలమును తెలుపుచున్నది. కంచుతో చేయబడిన వృషభములు శ్రేష్ఠ రూపములతో ప్రాగి వున్నను. ఆ వృషభముల నోటి నుండి, ముక్కుపుటముల నుండి వేడిగాలి ప్రచండ రూప భంగిమలుగా నుండును. 'అగ్నిశ్వాస' అను పదములో పదచిత్రములో ఇంతటి భావన నిక్షిప్తమైయున్నది.

స్మృతి గీతాలు : మిత్ర / ఆప్త స్మృతి 'అంకితం'
బాల్య స్మృతి 'శైశవ గీతి'

Gist

1) ఆత్మాశ్రయత్వం 'ఆః!' 'నా నుడి నీ గుడిగా' 'నీ మోవి కావినే'
2) ప్రకృతి 'ఋతువుల రాణీ...' 'గరికపచ్చ...' 'ఒకరాత్రి'
3) ప్రణయ కవిత్వం 'అద్వైతం'
4) చిన్న చిన్న అంశాలే కవితా వస్తువులుగా గడ్డిపూలు > రొట్టెముక్క
5) భావుకత్వం ఒకరాత్రి < కరి కళేబరం / కాళ్ళు తెగిన 'కంచు వృషభముల అగ్నిశ్వాసం'
6) అస్పష్టత 'దేవి కొరకు' ఏకాంత ప్రియత్వం
7) స్మృతి గీతాలు 'అంకితం' 'శైశవ గీతి' (10) సౌందర్యారాధన
8) స్వేచ్ఛా ప్రియత్వం 'స్మశానాల వంటి...'
9) ఆరుద్ర వైరుధ్య సామ్యాలు మంద పవనుడు - వెర్రిగాలి
కోకిలమ్మ - కుక్క, లాంద
11) ప్రక్రియా పరంగా

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మహాప్రస్థానం లో అభ్యుదయ కవిత్వ లక్షణాలు

Gist

Intro → సామాజిక-చారిత్రక నేపథ్యం for మ.ప్ర.
progressive poetry
Indian Progressive Writers Manifesto
Symbolism

(1) బీదవారి జీవితాల కష్టాలు, దుఃఖాలు ... వీటి వెనుక
సంపన్నవర్గం ఎలాంటి వాళ్ళని దోచుకోవడమే కారణమని చెప్పడం..
ఉదా: భిక్షువర్షీయసి, ఉన్మాది

(2) జగన్నాథ రథచక్రాల...
సంస్కరణ కాదు విప్లవం కావాలి

(●) పాత వ్యవస్థ కదలిపోవడం + పునాదులతో పెళ్ళగింపబడడం +
పాత పునాదులపై కొత్త వ్యవస్థ పుట్టడం...
ప్రభుత్వాలు పతనమవడం, పెద్ద వ్యాపార సంస్థలు కూలిపోవడం మొ॥
వాటి వినాశోత్సవం — సింహాసనం కూలింది
ఠంఠం ఠంఠం

(3) "Proletariat has no Nation"
"Workers of the world unite" -- ~~[illegible]~~
దేశ చరిత్రలు

(4) కవితా ఓ కవితా అద్భుతమైన సౌందర్యం ---

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

(5) రచన ఎందుకు వస్తుంది -- రచన లోని ఆ లక్ష్యాలే
మా ప్రపంచ లక్ష్యాలు

(6) భవిష్యత్తు దర్శనం --- "స్వాతంత్ర్యం సమభావం
పునాదులై --"

(7) పెట్టుబడి దారీ వ్యవస్థలోని అన్యాయాన్ని తెలుపుతూ
'వాడు' లో "~~అధరం~~ ఆశ చేసిన --"

(8) సాంఘిక - ఆర్థిక చరిత్రలో కార్మికుడి పాత్రని విస్తృతం చేశారు
చెపుతూ శ్రమ ప్రేమం -- + ఎండకాలం మండినప్పుడు

(9) అందువల్ల చరిత్ర రచనా పద్ధతి మార్చాలని చెపుతూ
తాజ్‌మహల్ నిర్మాణానికి + రాళ్ళెత్తిన కూలీలెవ్వరో

(10) కార్మికుల సమ్మె

(11) సమ్మెలు తర్వాత ఫలితాన్ని రాబట్టే ఆశాభావం --- "నే నాకత్తి --"

(12) ఈ వాతావరణం కోసం చేసే విప్లవ ప్రయాణం మరెంత బాగా
దూరమౌతుందని --- "పదండి ముందుకు" "దారి పొడుగునా గుండె నెత్తురు
---"

(13) విప్లవ మార్గం నుండి తప్పుకుపోయే వారిని
"ఎగిరేటి ఉల్లాస --"
విప్లవ మార్గం వెంట వచ్చేవాళ్ళు
"నెత్తురు మండే"

(14) "రాబందుల రెక్కల చప్పుడు
-- పక్షధ్వానం"

(15) ప్రతిజ్ఞ "శ్రామిక లోకపు
సౌభాగ్యానికి" కవిత్వం
రచించాలని తెల్పితే ఆయనదని
కవితకి నైవేద్యం!

మ.ప్ర. కవితల్లోనూ వినపడుతుంది

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మహాప్రస్థానం లోని అభ్యుదయ కవిత్వం

శ్రీశ్రీ రచనల్లో మకుటాయమానం గా నిలిచిన "మహాప్రస్థానం" ~~అభ్యుదయాంధ్ర సాహిత్య మార్గానికి~~ ఆంధ్ర సాహిత్యం లో ~~మహాకావ్యం~~ అభ్యుదయ కవిత్వానికి 'మానిఫెస్టో'.

భావకవిత్వమునకు ఆఖరుబాటుగా, సామాజిక చైతన్యము పల్లవనానముగా, మార్క్సు వాదము ఆలంబనంగా, వస్తు ప్రాధాన్యము, వాస్తవిక దృక్పథము, మానవతావాదము, ప్రగతిశీలకమైన మార్పు ప్రధాన లక్షణములు గా తెలుగులో అభ్యుదయకవిత్వము ఆవిర్భవించింది / అవతరించింది. కవిత్వము ను జీవితమునకు చేరువగా తీసుకువచ్చి అభ్యుదయ కవిత్వమునకు భగీరథుడైనాడు శ్రీశ్రీ.

కొత్త ఛందస్సు తో, సరికొత్త వస్తువు తో శ్రీశ్రీ రాసిన

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!"

- - - - -

నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను!"

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

అన్న 'జయభేరి' గేయాలు అభ్యుదయ కవిత్వానికి ద్వారాలు తెరిచింది. ఇది ఆత్మాశ్రయ రీతిలో వ్రాసిన గేయమైనను దీనిలోని వ్యక్తి చైతన్యము సామాజిక చైతన్యములో భాగస్వామి. భావకవిత్వ ఉక్కు పిడికిలి నుండి బయటపడి భాషలో, భావంలో, ఛందంలో, పదబంధంలో, అలంకారంలో, ఉక్తి చమత్కారంలో కొత్త పోకడలు పోయి నూతన జగత్తును సృష్టించాడు శ్రీశ్రీ.

"కష్టజీవులకు, కర్మవీరులకు
నిత్య మంగళం నిర్దేశిస్తూ
స్వస్తి వాక్యములు సంధానిస్తూ
స్వర్ణ వాద్యములు సంరావిస్తూ
వ్యథార్త జీవిత యథార్థ దృశ్యం
పునాదిగా ...

ఉండాలి అభ్యుదయ కవిత్వమని అభ్యుదయ రచయితల ప్రజలే ప్రమాణాలు అని శ్రీశ్రీ చాటాడు.

అభ్యుదయ వాదానికి ముఖ్యమైన సాహిత్యవాద సిద్ధాంతం మహాప్రస్థాన గేయాలలో సామవేదం లా ధ్వనిస్తుంది. కార్మిక లోకపు కళ్యాణం, శ్రామిక లోకపు సౌభాగ్యమే ఆశయముగా శ్రీశ్రీ తన అభ్యుదయ రచన గావించాడు.

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

" కావున - లోకపుటన్యాయాలూ
కాల్చే ఆకలి, కూల్చే వేదన
దారిద్ర్యాలూ, దౌర్జన్యాలూ
పరిష్కరించే, బహిష్కరించే
బాటలు త్రొక్కే పాటలు వ్రాస్తా "

నవ్య కవిత్వం రాస్తానని శ్రీశ్రీ చేసిన 'ప్రతిజ్ఞ', రాసిన ప్రతిజ్ఞ గేయం శ్రీశ్రీ కవిత్వానికి గా అభ్యుదయ కవిత్వానికి "మానిఫెస్టో" వంటిది. సామ్యవాద అంతిమ ధ్యేయమైన వర్గరహిత సమాజాన్ని మరో ప్రపంచంగా శ్రీశ్రీ చిత్రించి దాన్ని శ్రీశ్రీ తన అభ్యుదయాన్ని ఆవేశంతో ప్రతిపాదించాడు. శబ్దం అర్థాన్ని మించి సప్రయోజనంగా ఆయన రచనల్లో సాగించింది. చేరుకొనేందుకు "మహాప్రస్థానం" సాగించమంటాడు.

" మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది! -

— — — —

కనబడలేదా మరో ప్రపంచపు
అగ్నికిరీటపు ధగధగలు,
ఎర్రబావుటా నిగనిగలు,
హోమజ్వాలల భుగభుగలు? "

మహాప్రస్థాన గేయం సంపుటానికి ముకుటాయమానముగా నిలిచిన ఈ గేయమే తరువాతి అభ్యుదయ కవిత్వానికి నాందీగీతముగా మారినది. ౪
ఈ మహాప్రస్థాన గేయం సామాన్యుల మనిషిని

౪ శ్రీశ్రీ గారి ప్రధానముగా వ్రాయబడిన ఈ మహాప్రస్థానము ప్రపంచ ప్రబోధగీతము. ఇందులో సైనికులు యుద్ధసంబంధులు కారు. వీరు 'రక్తము పారించువారు కారు' పేదలు — విశ్వశ్రామికులు. ఇందులో మరో ప్రపంచం ధరిత్రి నిండా నిండిన సమసమాజము.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఉద్దేశించి వ్రాసిందయితే ఆయన 'దేశచరిత్రలు'
బౌద్ధికలోకాన్నుద్దేశించి వ్రాసింది. ఇందులో వర్గ సంఘర్షణా
సిద్ధాంతాన్ని కవితా పరం గా చెప్పాడు.

"ఏ దేశ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వ కారణం?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం."

~~ఈ~~ గేయం లోనే మరొచోట శ్రీశ్రీ

"పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను"

అని గతితార్కిక భౌతిక వాదాన్ని / వాద సారాన్ని
సూత్ర ప్రాయంగా సంధించాడు.

##

అధివాస్తవిక వాదము అభ్యుదయకవిత్వంలో అంతర్భాగము. దీనికి వ్యక్తావ్యక్త (Sub-Conscious or Sub-Conscious) వ్యావస్థ ప్రధానము, ఫ్రాయిడ్ మనోవిశ్లేషణా శాస్త్రము దీనికి వెన్నెముక వంటిది. శ్రీశ్రీ రచనల్లో కొంత ~~ఈ~~ అధివాస్తవికత ధ్వంసం, హాస్యం, అవహేళనల ద్వారా వెల్లడౌతుంది.

"మాయంటావా? అంతా
మిథ్యంటావా?
నా యుద్ధాల వేదాంతో!
ఏమంటావు?

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

జమిందారు రోల్సు కారు

మాయంటావా ? బాబూ

ఏమంటావు ?

వంటి గేయాలు (శ్రీశ్రీ) రచనల్లో సర్రియలిజానికి ఉదాహరణలు.

(శ్రీశ్రీ) లక్ష్యించిన అభ్యుదయ మార్గం లో సంప్రదాయ బద్ధమైన ఆధ్యాత్మిక చింత లేదు. ఆధ్యాత్మిక దృష్టిలో జగం మిథ్య. మోక్షం సత్యం. అభ్యుదయవాది దీన్ని ఖండించి ఆర్థిక అసమానత్వం లో వర్గ సంఘర్షణల్లో కళ్ళ ఎదుట కనబడే వాస్తవ జగత్తు సత్యమంటాడు.

"పాలికాపు నుదుటి చెమట (1)
కూలివాని గుండె చెరువు
బిచ్చగాని కడుపు కరువు
మాయంటావా ? "

అని మిథ్యావాదాన్ని కవిత్వంలో అడుగుతాడు (శ్రీశ్రీ). అభ్యుదయ కవిత్వానికి 'వాస్తవిక వాదమే' అతి ముఖ్యము. అది ఇందులో ప్రతిఫలించింది.

అభ్యుదయ వాదం అందించిన ప్రధాన భేదం వస్తువు కు సంబంధించింది. మార్క్సిస్టు భౌతికవాదం, వాస్తవికతా వాదాల చే ప్రభావితుడైన (శ్రీశ్రీ) తన 'ఋక్కులు' గేయం లో

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!"

~~add~~ ~~[illegible]~~ here

అప్సరసలు, స్వర్గం, నందనవనం మొ॥ అతీంద్రియ వస్తువులు, పూలు, వెన్నెల మొ॥ అందమైన వస్తువులే గాక జుగుప్సాకరమైన వస్తువులు కూడా కావ్య వస్తువులుగా స్వీకరించవచ్చునని అభ్యుదయ దృక్పథాన్ని చెప్పాడు శ్రీశ్రీ. 'కాదేదీ కవితకనర్హం' అన్నది అతని అభిమతం.

మానవతావాదము అభ్యుదయ కవిత్వానికి ఒక లక్షణము. అభ్యుదయవాదము శాంతి ప్రయత్నాన్ని ప్రదర్శిస్తుంది.

(2)

"స్వాతంత్ర్యం
సమభావం
సౌభ్రాత్రం
సౌహార్దం
పునాదులై ఇళ్ళు లేచి
జనావళికి శుభం పూచి
శాంతి, శాంతి, శాంతి, శాంతి
జగమంతా జయిస్తుంది!"

అని శ్రీశ్రీ సైతం తన శాంతి కాముకత్వాన్ని అభ్యుదయ ధోరణిలో ప్రదర్శించాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

అభ్యుదయ వాదికి రచన అలంకారం కాదు. శిల్పం కాదు. ఆచరణకు, అవగాహనకు తోడ్పడే వాఙ్మయోపకరణం లేదా ప్రచార సాధనం. అభ్యుదయ వాదం కవిత్వాన్ని, సాహిత్యాన్ని సామాజిక దర్శనం మూలంగా ప్రతిపాదించింది. అందుకే విప్లవ ప్రబోధం, యదార్థ జీవిత చిత్రణం ద్వారా సమాజం పై, నిత్యం జరుగుతున్న అన్యాయం పై అవగాహన ఏర్పరచ యత్నిస్తుంది అభ్యుదయ కవిత్వం.

"కూటి కోసం, కూలి కోసం
పట్టణంలో బ్రతుకుదామని
- - - - -
జ్వరం వస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే- "

అంటూ పట్టణంలో దారితప్పిన బాటసారి వ్యథా భరిత జీవితాన్ని కళ్ళముందుంచుతాడు.

"దారి ప్రక్క, చెట్టు క్రింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసల్దొకతె
- - - -
"ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరి" దని

అందర్నీ ప్రశ్నిస్తాడు (శ్రీశ్రీ). ప్రపంచం బాధంతా

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

తన బాధ గా చేసుకొని ఆ బాధా పరివర్తనానికి అభ్యుదయ దృక్పథం లో సాహిత్యాన్ని ఆయుధంగా వాడాడు శ్రీశ్రీ.

అభ్యుదయ కవిత్వం కాల్పనిక/ అతీంద్రియ సౌందర్యం కంటే సామాజిక సౌందర్యం గొప్పదని భావిస్తుంది. అందుకే శ్రీశ్రీ

"శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని" అంటూ చెప్పాడు.

మహాప్రస్థానం లో అభ్యుదయోదయాన్ని గురించి శ్రీశ్రీ యే స్వయంగా ఇలా చెప్పారు.

"నేడే, ఈనాడే, ఈనాడే
జగమంతా బలి వితర్ది!   వితర్ది = వేదిక
నరజాతికి పరివర్తన!
నవజీవన శుభ సమయం!
అభ్యుదయం!"

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అభ్యుదయ కవిత్వ లక్షణంగా చెప్పబడే

(5) <u>విప్లవ ప్రబోధానికి</u> మహాప్రస్థానం లోని శబ్దశక్తితో నిండిన, ఆవేశంతో కూడిన పలు గేయాలు దర్పణాలుగా నిలుస్తాయి.

"పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం, పైపైకి!
ఎముకలు క్రుళ్ళిన
వయస్సు మళ్ళిన
సోదరులారా! చావండి!
నెత్తురు మండే,
శక్తులు నిండే
సైనికులారా! రారండి!

హరోం హరోం హర!
హర! హర! హర! హర!
హరోం హరా! అని కదలండి!"

కదం త్రొక్కుతూ, పదం పాడుతూ సాగే ఈ గీతం మార్చింగ్ బాండ్ కు అనువైన గతిలో సాగుతున్నట్లు అనిపించే అద్భుత విప్లవ ప్రబోధ గేయం.

ప్రగతిశీలకమైన మార్పును కోరేది అభ్యుదయ కవిత్వం. శ్రీశ్రీ కోరుకున్న ఆ ప్రగతి

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

సమసమాజ స్థాపన దిశగా సాగేది. అందుకోసమే (శ్రీశ్రీ) అన్నాడు / అంటాడు

"మీ కోసం కలం పట్టి,
ఆకాశపు దారులంట
అడావుడిగా వెళిపోయే
అరుచుకుంటూ వెళిపోయే
జగన్నాథుని రథచక్రాల్!
రథచక్ర ప్రళయఘోష
భూమార్గం పట్టిస్తాను!
భూకంపం పుట్టిస్తాను!"

(శ్రీశ్రీ) "మహాప్రస్థానం" అంటాడుగనా అభ్యుదయ కవిత్వం ఆ నుండి కదిలేది, కదిలించేది, పెనునిద్దుర వదిలించేది, ముందుకు నడిపించేది, పరిపూర్ణపు బ్రతుకిచ్చేది. అందుకే ఆయన అభ్యుదయ కవిత్వానికి పట్టుగొమ్మ / అభ్యుదయ యుగకర్త.

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad
Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మహాప్రస్థానం లోని అభ్యుదయ కవిత్వం

Introduction : 1930 తర్వాత ఒక దశాబ్దము పాటు ఆంధ్ర సాహిత్యలోకము నుత్తేజితమొనర్చిన అభ్యుదయ కవిత్వోద్యమ మూలవిరాట్టు శ్రీశ్రీ. శ్రీశ్రీ యొక్క 'మహాప్రస్థానం' కే యీ సంపుటిని అభ్యుదయాంధ్ర సాహిత్యమునకు నాందీగ్రంథముగా చెప్పవచ్చు.

బూర్జువా చరిత్రకారులు దేశ చరిత్రలను వివిధ దేశములను మధ్య జరిగిన యుద్ధముల పరంపరలుగా చిత్రించారు. చరిత్రను ఈ దృక్పథం లో చూచుటను మహాకవి సమ్మతించడు. శ్రీశ్రీ యీ దృక్పథమును

'ఏ యుద్ధం ఎందుకు జరిగెనో
ఏ రాజ్యం ఎన్నాళ్ళుందో
తారీఖులు దస్తావేజులు
ఇవి కాదోయ్ చరిత్రకర్థం'
'నైలునది నాగరికతలో
సామాన్యుని జీవనమెట్టిది
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవ్వరు'

అను చరణములలో స్పష్టముగా వెల్లడించినాడు

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

పాలక వర్గ మెప్పుడు పాలిత వర్గమును పీడించుచునే యుండును. దీనినే శ్రీశ్రీ

'నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకుతినడం'

అని వ్యాఖ్యానించినాడు.

'ధనవంతుల పన్నాగాలు
ఇంకానా! ఇకపై చెల్లదు'

అని పెట్టుబడిదారీ వర్గమును ప్రతిఘటించినాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని దోపిడీ విధానమును నిర్మూలించుటకు విప్లవకారులందరు ఏకము కావలెనన్న మార్క్సు ప్రబోధ ప్రభావము శ్రీశ్రీ

'చీనాలో రిక్షావాలా
చెక్ దేశపు గనిపనిమనిషీ
ఐర్లాండున ఓడ కళాసీ
అణగారిన అర్భకులందరూ -
హటెన్ టాట్, జూలూ, నీగ్రో
ఖండాంతర నానా జాతులు
చారిత్రక యథార్థ తత్వం
చాటిస్తారొక గొంతుకతో'

ఎంత తప్పుమో కర్తలకు తెలియనిది కాదు. మొట్టమొదట శతకమంతయు అట్లే నిర్వహించి, పండిత పామరులచే శిరఃకంపనము చేయించుటకు సామాన్యమైన పని కాదు. ఆంధ్రనాయక శతకమును అట్టి అసిధారావ్రతముగా నిర్వహించిన మహనీయుడు కాసుల పురుషోత్తము కవి. "కీర్తి నిందగ వర్ణించి గెలుపరులు "నన్న [illegible]చన వాక్యములను అలనన్నయామాగ నెగ్గించుకొనువాడు.

నిందాస్తుతికంటటి అద్భుత రచనను మరిచూపుట దుర్లభమని చెప్పుటలో అతిశయోక్తి కాజాలదు. ఉద్యులాగ

(1) కనబడి ఉద్యోగకాకపోవుటలో నీకది నేర్పు మరిగ్రామ మెచ్చుదనియుక్తి

మచ్చుకు:

భల్లూకనాథుంబు పడిలేక ఫలభుక్తి
హేయంబు దోచదటే దింక నీకు
సంక్రందనాత్మజ స్యందన సారథ్య
మెరుసగా దోచదటే దింక నీకు
గోపాలరాజేక గోవత్స పాలనం
బెగ్గుగా దోచదటే దింక నీకు
వ్రజ బాలికా మత్త వస్త్రాపహరణము
హీనమై తోచదటే దింక నీకు
మ్రుచ్చుతనంబు తెలియక యుచ్చుజేయు
చెప్పుమిది భక్తవరులమటి జేసి అంత
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమత జీవ, శ్రీకాకుళాంధ్రదేవ!

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఈ పద్యం లో కవి

"శబరి ఎంగిలి చేసిన పండ్లు తింటివి; అర్జునుని తేరు నడిపితివి; ఆల మందను మేపితివి; గోపస్త్రీల చీరలను దొంగిలించితివి; ఇవి నీవు చేయదగని హీన కార్యములు. నీకు భక్తులు నీ బంధువులు తెలియరు, అని నిందించినట్లు గా కన్పడుతుంది. కాని "కొందరు ఈ పనులు భక్తుల మీద ప్రేమతో చేసినవని సమర్థించుకున్నారు" అని అనడం లో నిజమేనని నిందా రూపక స్తుతి మనకు స్ఫురిస్తుంది. ఈ పద్యం లో కవే తనంతట తాను గా 'భక్తవత్సలమతి వేసి' అనడం ద్వారా నింద నుండి స్తుతి ని స్ఫురింపజేశారు.

అంతట

నీవే కావు, నీ తలంపులే గొప్పది అనే స్తుతిని

(2) పేర్కొన్న నిందార్థక పద్యంలో కవి చెప్తాడు. ఈ పద్యం వ్యాజస్తుతి పద్యాలలో పరాకాష్ట వంటిది.

26వ పద్యం.

ఆలు నిర్వాహకురాలు భూదేవి యై
అఖిలభారము దుమాత్మ్య బెట్టె
నిష్టసంపన్నురాలిందిర భార్య యై
కామితార్థము దన్ని ఘనత బెట్టె
గములగబ్బుడు సృష్టికర్త తనూజుడై
బహుకుటుంబము దన్ని బలిమి బెట్టె
గలుగ విధ్వంసిని గంగ కుమారి యై
బహుళ పాపము దన్ని ప్రతిభ బెట్టె
నాంధ్రు బిడ్డలు బెట్టు ప్రఖ్యాతి గాని
మొదటినుండియు నీవు దామోదరుడవే
17 చిత్ర చిత్రు - - -

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఈ పద్యంలో కవి " సర్వాన్నీ నీవే భూదేవి అనీ
భార్యవల్ల అఖిల భారతుడనీ, గొప్ప సంపద కలిగిన లక్ష్మీదేవి అనీ
మరో భార్యవల్ల కాముడైన ప్రద్యుమ్నుడనీ, సృష్టికర్త అయిన బ్రహ్మ అనీ
కొడుకువల్ల పెద్ద సంసారి అనీ, పతిత పావని అయిన గంగానది
అనీ కూతురువల్ల పతిత పావనుడనీ, భార్యలవల్లా, పిల్లలవల్లా
నీకు ప్రఖ్యాతి గల్గిందా కాని మొదటినుంచీ నీవు నిష్ప్రయోజనుడవే"
అని, (అనడం) నిందాపూర్వకంగా తప్పుపట్టడం ఉంది. నీవే కాదు నీ సంబంధాలు
గొప్పవే అనే స్తుతి ~~ఉంది~~ పద్యంలో స్ఫుటంగా ఉంది.
చివరలో "మొదటినుండియు నీవు దామోదరుడవె" అనటం
మహత్యుల ప్రయోగం. "దామోదర" శబ్దానికి దరిద్రుడు
[నిష్ప్రయోజనుడు], యశోదచే ఉదరమున త్రాడు గలవాడు
అనే శ్లేషార్థాలను కవి చక్కగా ఉపయోగించుకొన్నాడు.

(3) అవతార చరిత్రను భావించదగినవి.

రామునివల్ల తనువు దోచినట్లు ఇలాంటి నేర్పు,
భక్తిచే గలిగిన రసానుభూతులవంటివి ద్రాక్ష పండు వలె
అంతగా వెంటనే రసమనుభవించదగియున్నవి.
ఉదాహరణగా ~~[illegible]~~
~~[illegible]~~ పరశురామావతారం

పరశురామావతారం పద్య శ్రీరామ చరిత్ర

పరశువెత్తి, రాజుల కుత్తుకలను కోసావని, రాజుల
రక్తంలో పితృతర్పణాలు చేసావని విమర్శను కవి
నింద ~~[illegible]~~ స్తుతి. "వసుధపై రక్త ప్రవాహాలు ఉనరించు

20

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

లక్షలాంటి బల్లి తర్పణములు చేసి బల విప్రులకు ధారపోసినట్టి కర్తయే కాని బ్రాహ్మణ ప్రత్యాఖ్యానమగునా ? అని వేల్పుకోళ్ళం చెప్తున్నాడు. విష్ణుమూర్తి మోహినీ వేషమున దైత్యుల నోరుకొట్టి అమృతమును దేవతలకు పంచి పక్షపాతము చూపుట, నృసింహావతారమున బాలుడైన ప్రహ్లాదుని కాపాడుట, రామావతారమున శిలనైన అహల్యగా మార్చుట మున్నగు వర్ణనలను [illegible] కవి దూషించినాడు.

కృష్ణావతారమునాటి చర్యలను తన పద్యములుగ వర్ణించి వ్రజాంగనల మానములు హరించుట, ~~కంస మర్దనము~~, పూతనాదుల ప్రాణములు హరించుట, కంస మర్దనము, గోపికావస్త్రాపహరణము మొదలగునవి శ్రీకృష్ణునకు అపకీర్తి ఆపాదించినవని తన బాహ్యంగా విమర్శించెను. అయితే నిగూఢంగా భగవంతుని లీలలను స్తుతించడం ఇందులో ఉంది.

ఒక వ్యక్తిని పరిహసించునప్పుడు అతని

(4) బంధువర్గమును, తలిదండ్రులను ~~[illegible]~~ దుర్వర్తనలు నిందలు లోకసహజము. [illegible] కవి నారాయణుని [illegible] చర్యలను నిందించునప్పుడు సుభద్ర మున్నగువారి దోషములు నిర్దేశించెను.

"అన్న రాజుకేమున్న నీసోదరి
ఉంటికి ఓగిరా నయికానిపై"

అను పద్యమున సుభద్ర యతివేషమున ఇంటికి

20 వచ్చిన అర్జునుని ప్రేమించిన ఉదంతము సూచించెను.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

* "నీ శిష్యులము దెన్నుకనుంగాని యుగాశ్వ
లక్షు బను శ్రీయను సంబోధము జగతి ...."

అను పద్యంలో తవి నా రాజుగారి

"నీ పెద్ద కొడుకైన బ్రహ్మ ~~[illegible]~~ అనాథులు(?) పనులు చేయుచుండును; నీ చిన్నకొడుకు మన్మథుడు స్త్రీ పురుషులను మోహముతో బంధించును. జగన్మాతయైన నీ భార్య లక్ష్మి చపలత్వము గలదై చంచల స్వభావముతో సంచరించును. ఇక నీవో అందరిని పాలించే మానవుడు లేకనే నల్లని దేవుడవు.

నాకంటెను సుగుణాఢ్యుడు లేడని మీరు
నీవు చక్కని దేవుని మీ ఇంటి వరుస".

అని తెనాలి చెప్పాడు.

రాముల పాండురంగమాహాత్మ్యకవి, తెనాలి, ఉద్భటారాధ్య

వికటకవిలక్షణములో ఉండదగిన మహాకవి. భాగవతులు ఆశ్వాసాంతములలో(?) పాలకుర్తి రామకవిలో ఎవరు రాసినారని ~~[illegible]~~ నమ్మలేదు కదా రాముల పాండురంగమాహాత్మ్యకవి రాసినాడని వారు చెప్పేవారు.

(1)

శ్రీనాథుని ఉద్యోగ స్తన పద్యం ద్వారా ... భారతీయులకు నైవేద్యంగా రచించి పాఠకులకు రంజింప చేసిన కవి ప్రతిభ నిజ స్తనలకు అనుగుణంగా, భక్తిభావ సౌందర్య విధానంగా వస్తురూపమైన సనాన్ని ఎన్నుకొనడంలోని కవి ప్రతిభ ప్రశంసనీయంగా ఉంది.

సాధారణంగా శబ్దసౌందర్యమును చూపి అర్థ సౌందర్యం

మనుష వంజి మాడు

కవిత్వ నమూనాలుకోట చి

గొప్పదనం

15

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

లోపిస్తుంది. కాని శబ్దార్థాలకు ప్రాధాన్యం చేకూర్చి కనులకు
వాటి ద్వారా తన కవితా పంక్తులకు విశిష్టత కల్పించారు.
చెవిలో పడ్డ వెంటనే శబ్దం దాని శ్రావ్యతవల్ల సుఖానుభూతి
కలిగిస్తుంది. పద్యం వివరించే అర్థం మనసుకి
హత్తుకునేదిగా ఉంటుంది. ఈ విధంగా శబ్దార్థాలచే చిత్రవిచిత్ర
విన్యాసాన్ని ఈ సాహిత్యవేత్త చేయించారు. పైన పేర్కొన్న
కొన్ని పద్యాలే గుండెలను దారకాలు. (3) అట్టి ప్రయోగాలను
సందర్భములలో తగు (4) ఈ శతక కర్త ఉపయోగించినాడు.
సున్నితమైన పల్లవులు, సుకుమారమైన భావాలు
ఈ శతకం నిండా చల్లని పలుకులు, శబ్దసౌందర్యం,
చిత్రవిచిత్ర సమాసాల పదగుంభనం, వక్రోక్తి కనిపిస్తాయి.
ఇవన్నీ రసజ్ఞులకు ఎంతో విందుభోజనం సమకూరుస్తాయి. (5)

ఈ శతకములోని కొన్ని పద్యములలో సంభాషణాత్మకశైలి
కనిపించుచున్నది. స్వామి ఎవరు నన్నెట్లు బ్రోచెదవు కవి
సంభాషణ ధోరణిలో ప్రశ్నించెను. "రమణీ మణులతో రథమెక్కి
ఊరు వీధులలో [illegible] ఊరేగినావు చెప్పవే మమ్ము"
"అపకీర్తి గాదె లోకములందు వస్త్రావస్త్రములతో వరలినావు"
మొదలగు పద్యాలు చిత్రించి. కవి హృదయమున గల తీవ్రమైన
(6) ఆవేదన ప్రతిపద్యమునందును స్పష్టమగుచున్నది. నారాయణుని
పరిహసించుటకు, వ్యంగ్యాలతో నిందించుటకు ఈ కవి ఎంచిన
(7) సునిశితమైన శైలిని సంతరించుకొనినది.

22 ఉదాహరణకు: "బొమ్మ చేపట్టిన ముద్దు బిడ్డయున్నది
లోకేశ్వరున సల్లాపము గలవా" అని పద్యము

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఆంధ్రనాయక శతకమంతా వ్యాజస్తుతుల ద్వారా పరిపూర్ణమైంది. దానితోపాటు అందులో (8) అక్కడక్కడ వక్రోక్తి కూడా చేరినట్లు కనిపిస్తుంది. వ్యంగ్య రచనా విధానానికి ఈ శతకం పరమోత్కృష్టమైన ఉదాహరణగా చెప్పవచ్చు.

~~దీనికి (ఉదా) పద్యాలు చూద్దాము~~:

మామ యింటికి బోవ మంచి యర్థము లేదు 93 పద్యం
చెలికత్తె కారణం బలదేవ సుతుకు
పెనుక కంటకు లేదు పుట్టింటి గల మేలు
డెందు వన్నెలు బెట్టు నేమి గొప్పు?
మరదు మాత్రం బైన మగవ నెరాపదు
కోడలా పెట్టునే అలుకల్లు మాని
యున్నది మేహాండమున్న దిబ్బెదొక్క
లొట్టిగద్దది దీని దాటునేమి?
వివ్వరింటికి బోయిన నేమి ఫలము
ఉన్నచో నుండి పెరుగు చెంపొందు మయ్య
~~చెలితే~~ చెలితే — —

విష్ణువుని మామ యింటికి వెళ్లవద్దని అక్కడ మంచినీరు కూడా పుట్టవని కవి చెప్తున్నాడు. యిద్దరైన వారింటి యింటికి కూడా వెళ్లవద్దని అటుపై నిచ్చి కరువుడని చెప్పాడు తన్నుకాపాడెన వాన్నపుని యింటికి కూడా వెళ్లవద్దని అటుపై బొక్క రచ్చ నోటికి అడ్డతెరవ వివరిస్తున్నాడు. యిందులోని అంతరార్థం వ్యాజస్తుతి అని అంటున్నాడు. ~~అప్పుడు~~ విష్ణువింటికి వెళ్లినా ఏమీ ~~లభించదు~~ లభించదని, స్వామిని శ్రీ కాకుళం క్షేత్రంలో నిత్యం వసించమని కవి శ్రీ ప్రార్థించాడు.

12

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కాసుల పుణ్యపురుషకవి చేసిన ఆంధ్రనాయక

శతకాన్ని ఆ దేవదేవునికే అంకితం చేశాడు. భక్తివైభవం

శతక మంగీకరింపుము జగతి జనుల దర్శ

దర్శ కావ్యస్తి భూపాల వలెం నల్ల"

అని పలుకుతూ అతని వినయానికి తార్కాణమవుతున్నది.

పుణ్యపురుష కవి రచించిన ఈ శతకమును

విని తెలంగాణ అంకితమై శ్రీ కాకుళాంధ్ర దేవుని

అనవరతము ప్రసన్నవదనుడైనాడు. ఆంధ్రనాయక శతకమునకు

అంతకంటె సార్థకత ఏమున్నది?

ఆంధ్రనాయక శతకం తెలుగు సాహిత్యంలో ఒక

విశిష్ట శతకంగా పేరుపొందింది. భక్తి ముక్తికి గ్రంథకర్త

అద్భుత రచన వెనుకటి మాటలు తెలుపదని అనేకమంది

పెద్దలు భావించినారు కనుకనే విజ్ఞుల శతకాలలో ఇది

ఎనుకువంతమైనదని పేరొందినట్లున్నది. ఆంధ్ర సాహిత్య

సరస్వతి కంఠమున కాసులవారి ఆంధ్రనాయక శతకం

"కాసులపేరు" వలె ప్రకాశించు చున్నది.

ఆంధ్ర సాహిత్యమున మహాకావ్య రచన చేయక,

కవీంద్రుల సరసన పేరుపొందిన కవి పుణ్యపురుష

కవీంద్రుడు తప్ప అన్యులు లేరు. దీనికి మూలకారణము

అద్భుతమైన శ్రీ ఆంధ్రనాయక శతక రచనయే.

— ० —

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఒక వ్యక్తి ని నిందించేటప్పుడు ఆ వ్యక్తి ని నిందించబడానికి మాత్రమే పరిమితం కాకుండా అతని కుటుంబ సభ్యుల్ని యొక్క బంధువర్గం లోని వారి యొక్క లోపాల్ని కూడా ఎత్తిచూపి దెప్పి పొడవడం లోక సమాజం ... ఈ లోక సమాజ నిందా పద్ధతి కి ప్రతిబింబిస్తూ కాసుల కవి వారు -

Introduction (X) ఆంధ్రనాయక శతకము వ్యాజస్తుతి శతక రాజము గా వెలుగొందడానికి అందులోని వ్యాజస్తుతి శిల్పపు గొప్పదనమే కాక ఈ శతక పద్యాల్లోని కవిత్వ రామణీయకత, భక్తితత్పరత లకూ నిందర్భం కూడా అందుకు దోహదం చేసింది.

ఆంధ్రనాయక దేవాలయాలు అక్కడ ఉండా పురాణేతిహాసాల్లో చేయుండాడు అని కవి ని ఉద్రేకపరిచాయి. ఆ సందర్భంలో అసలు దేవుని మీదనే దండెత్తినాడు కవి. హేళనించాడు. పరిహాసాలాడాడు. సరసోక్తులు ప్రవచించినాడు. సాధింపులకు దిగినాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

15-7-06

సుబ్బయ్య పాత్రలో మనస్తత్వ చిత్రణ

ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని, అతడి అంతరంగాన్ని - అవగతం చేసుకునేందుకు ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్తలలో ఒకరైన ఆల్ఫ్రెడ్ అడ్లర్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో ఆత్మన్యూనతకు సంబంధించిన సిద్ధాంతం ముఖ్యమైనది. రాచకొండ విశ్వనాథశాస్త్రి రచించిన 'అల్పజీవి' ఆల్ఫ్రెడ్ అడ్లర్ ప్రతిపాదించిన "ఆత్మన్యూనతాభావం" (inferiority complex) సిద్ధాంతం నేపథ్యంలో రచించబడిన నవల.

last para లో రాయాలి!

ఒక వ్యక్తి తన బాల్యంలోని ఎదుర్కొన్న కొన్ని సంఘటనల కారణంగా ఆ వ్యక్తిలో ఆత్మన్యూనతాభావం ఏర్పడుతుందని, ముఖ్యంగా బాల్యంలో తల్లిదండ్రుల ప్రభావం ఒక వ్యక్తిపైన బలంగా ఉంటుందని అడ్లర్ సిద్ధాంతీకరించాడు. అయితే వ్యక్తి జీవితంలో ఏదైనా తీవ్రమైన సంఘటన జరిగి, బాల్యదశలోని పరిస్థితిని గుర్తుకుతెచ్చి, దాని స్వరూపాన్ని స్పష్టంగా గ్రహించడంవల్ల, ఆ వ్యక్తి ఆత్మన్యూనతా భావంలోంచి బయటపడవచ్చునని కూడా అడ్లర్ సూచించాడు. 'అల్పజీవి' నవలలోని సుబ్బయ్య పాత్ర ఈ సిద్ధాంత ప్రాతిపదికగా సృష్టించబడిన పాత్ర.

8 lines

నవల ప్రారంభంలోనే సుబ్బయ్యలో ఆత్మన్యూనతాభావం ఎంత తీవ్రంగా స్థిరపడిపోయిందో రచయిత స్పష్టంగా చెబుతా

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"సుబ్బయ్య సుందరుడు కాడు"
అది సుబ్బయ్య అభిప్రాయం
"సుబ్బయ్య పిట్ట చావు దద్దమ్మ"
అదీ సుబ్బయ్య అభిప్రాయమే.
ఈ వాక్యాలతో 'అల్పజీవి' నవల ప్రారంభమవుతుంది.

తనను గురించి తాను చాలా తక్కువగా అంచనా వేసుకోవడం ఆత్మన్యూనతా భావానికి లోనయిన వాడి ముఖ్య-లక్షణం. ~~[తను సుందరుడు కాను. తను పిట్ట చావు దద్దమ్మ అని సుబ్బయ్య అనుకుంటాడు.]~~ తనను గురించి తాను ఇంత తక్కువగా అంచనా వేసుకునే వాడిని బయటి ప్రపంచం కూడా చాలా తక్కువ వాడిగానే చూస్తుంది. సుబ్బయ్యను అతని భార్య సావిత్రి, అతని బావమరిది వెంకట్రావు, అతని తాలూకు తమల, అతని కొడుకు కృష్ణుడు, అతని ఆఫీసులో పనిచేసే హెడ్ క్లర్క్ మొదలైన వాళ్ళంతా వట్టి భయస్తుడు, పనికిమాలినవాడు, అసమర్థుడు అని భావిస్తారు. మొత్తం సమాజం అతన్ని "సుబ్బయ్య పాపం వట్టి భయస్తుడు" అని నిర్ణయించేసింది. ఇలా ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్నవాడి జీవితం ఎలా ఉంటుందో మనం సులభంగానే ఊహించుకోవచ్చు.

సుబ్బయ్య ఏ పనీ ధైర్యంగా చెయ్యలేడు. ఎవరి

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

లోపల సమాజంలో ప్రవర్తించే తీరు. తనగురించి అందరూ పిరికివాడని చెప్పుకుంటున్నారని బాధపడలేదు. "నేను పిరికివాణ్ణి" అన్న అభిప్రాయం అతనికి ఉంది.

సుబ్బారావు జీవితంలోని 'phobia' లను, అంటే అభ్యసనలను, మనస్తత్వ శాస్త్రవేత్తలు చెప్పినట్లుగా అతని బాల్యజీవితంలో జరిగిన సంఘటనలే కారణం. సుబ్బారావుకు పదేళ్ళ వయసప్పుడే అతని తల్లి చనిపోయింది. అతని తండ్రి సవతిని రెండో పెళ్ళి చేసుకున్నారు. సుబ్బారావు సవతితల్లి వికృతంగా ఉండటమే కాకుండా చాలా క్రూరంగా కూడా ఉండేది. ఆమెను మొదటిసారి చూసినప్పుడు సుబ్బారావు జడుసుకొని తండ్రి చుట్టూ చేతులువేసి గట్టిగా పట్టుకొని నిల్చుండిపోయాడు. ఆమె వచ్చిన మరునాడే సుబ్బారావును కొట్టింది. ప్రశ్నిస్తే రెట్టింపు కొట్టేది. అకారణంగా తిడుతూ కొడుతూ ఉండేది. ఆమె ఉన్నన్నాళ్ళు సుబ్బారావు నరకయాతన అనుభవించాడు. 15 సంవత్సరాలు వచ్చేవరకు ఆమె సుబ్బారావు తండ్రితో కాపురం చేసింది. తర్వాత ఎవరితోనో లేచిపోయింది. అలా ఆమె ఆ ఇంట్లోంచి వెళ్ళిపోయినప్పటికీ ఆమె సుబ్బారావులో సృష్టించిన భయం మాత్రం అతనిలోంచి వెళ్ళిపోలేదు. సుబ్బారావులో స్థిరపడిపోయిన అభ్యసనలను భ్రాంతికి ప్రధాన కారణమేదో దీనికి తోడుగా సుబ్బారావు పనులలో

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"primal trauma" అనటం ప్రసిద్ధి.

(సుబ్బయ్య తన చిన్నతనంలో ఒకసారి తండ్రి)

సోమయ్యతో కలిసి రాత్రివేళలో నిర్మానుష్యమైన వీధిలో వెళుతూండగా ఒక ఘోరమైన సంఘటన జరిగింది. ఎవరో ముగ్గురు దుండగులు బాకులు తీసుకొని వాళ్ళను చుట్టుముట్టారు. తర్వాత కొట్టటం మొదలెట్టారు. సోమయ్య సుబ్బయ్యను ఎత్తుకొని పారిపోయేటందుకు ఫలితం లేకపోయింది తండ్రికి దెబ్బలు తగిలాయి. సుబ్బయ్య ఓ ప్రక్కనపడి భయంతో వణికి పోయాడు పడిపోయాడు. తలకు దెబ్బ తగిలింది. అతని తండ్రి వాళ్ళు కొడుతున్న దెబ్బలకు తాళలేక "అమ్మో! నాయనో!" అని కేకలు వేశాడు. ఆ కేకలు పసివాడైన సుబ్బయ్య గుండెల్లో లోతుగా లోతుగా నాటిపోయాయి. భయం అతని గుండెల్లో గూడు కట్టుకుంది. పెద్దయిన తర్వాత కూడా సుబ్బయ్యకు ఆనాటి దృశ్యం కళ్ళకు కట్టినట్టుగా కనబడేది. ఒక్కసారిగా అర్ధరాత్రి నిద్రలోనుంచి లేచి తుళ్ళిపడేవాడు. "నాన్నని ఎవరో కొడుతున్నారు. చంపేస్తున్నారు" అని అరుస్తుండేవాడు. రాత్రుళ్ళు ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళలేకపోయేవాడు. భయంతో బిక్కుబిక్కుమంటుండే వాడు. ఈ భయమే సుబ్బయ్యను ఆత్మన్యూనతకు గురిచేసింది. ~~ఆ park~~ సుబ్బయ్యలోని ఆత్మన్యూనతాభావానికి కారణమైన ఈ particular complex గురించి తెలియనివాళ్ళు అతడిని 'పిరికిపంద' అనేవారు. తనలో చిన్నతనంనుండే

"can be mentioned

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పెరుగుతున్న 'భయం' కారణంగానే సుబ్బయ్య ఆఫీసరును, తప్పుచేస్తున్న భార్యను, బావమరిదిని, అందరికీ భయపడుతూ ఉండా వచ్చాడు.

సుబ్బయ్య భార్య సావిత్రిది చాలా అందమైన రూపం. తనమీద తనకు విశ్వాసం, గౌరవం ఉన్నది. ఆమెకు వివాహమైన త్వరలోనే సుబ్బయ్యమీద ఏవగింపు కల్గింది. అలాగే పిరికివాడని అతని అసహ్యించుకోవడం మొదలుపెట్టింది. సుబ్బయ్య పనిచేసే ఆఫీసులో కూడా అందరూ అతన్ని అసమర్థుడని, పిరికివాడని చిన్నచూపు చూసేవాళ్ళు. డిస్పాచ్ సెక్షన్లో పనిచేస్తున్న సుబ్బయ్య ఆఫీసులో జరిగిన కొన్ని మార్పుల కారణంగా అకౌంట్స్ సెక్షన్లో కొస్తాడు. ఈ సెక్షన్లో లంచాలు తీసుకొనే అవకాశం ఉన్నా "కేవలం భయం కారణంగా" సుబ్బయ్య లంచాలు తీసుకొనేవాడు కాదు.

అతని బావమరిది వెంకట్రావుకు ఒకసారి పదివందల రూపాయలు అవసరమొచ్చాయి. గవరయ్య అనే ఒక కాంట్రాక్టర్ ఫైల్ సుబ్బయ్య దగ్గరకొస్తుంది. వెంకట్రావు సుబ్బయ్య దగ్గరకొచ్చి గవరయ్య దగ్గర పదివందలు లంచం తీసుకొని తనకిమ్మని అడుగుతాడు. "నేను లంచం తీసుకోనని" సుబ్బయ్య అంటాడు. కానీ వెంకట్రావు వత్తిడివల్ల సుబ్బయ్య గవరయ్య దగ్గర పదివందలు లంచం తీసుకొని ఆ డబ్బు

can be Mentioned

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కరువటంటే కష్టం కోసం విడవమంటే పాడుకోసం పరిస్థితి లో వెంకట్రావు కిస్తాడు. ఈ విధానం ఆ జీవులో పొక్కపోదు. పెడ్డర్గ్ సుబ్బయ్య సేవను మార్పిస్తాడు. సుబ్బయ్య గవర్నయ్య పని చేస్తే పెట్టుబడి పోవడంలో తన డబ్బు లేకి (లేకపోతే కాపురంలో గాలిస్తానని బెదిరిస్తాడు) ఇవ్వమని గవర్నయ్య. ఇప్పుడైనా సుబ్బయ్య దగ్గర డబ్బు లేదు. భావపరంగా వెంకట్రావు పుచ్చుకున్న డబ్బు లేకి ఇవ్వకపోగా డబ్బు మొట్టి తీసుకుంటున్నాడు (x) గాలంలో సుబ్బయ్య యొక్కరమైన మానసిక వేదనకు గురవుతాడు అతనికి పిచ్చెక్కినట్లుంటే, అతని పిచ్చాసుపత్రిలో చేర్పిస్తారేమో అన్నట్లగా అతడి ప్రవర్తన మారిపోతుంది. ఇలాంటి విషవలయంలో చిక్కుకున్న పిరికి గాళ్ళ మనస్తత్వం, అలాగా పిరికితనంతో బాధపడిన లోకులూ 'అల్పజీవి' నవల అద్భుతంగా మన ముందుంచాడు. ఈ ప్రధాన కథ తో పాటు సుబ్బయ్య వ్యక్తిత్వ లోతుల్ని రచయిత అడుగడుగునా ఆవిష్కరిస్తారు. లోకంలో అందరూ తనను చూసి నవ్వుతున్నారని అనుకోవడం సుబ్బయ్య మనస్తత్వం. అందుకే సుబ్బయ్యకు లోకం అందవికారంగా కనిపిస్తుంది. "వెధవ లోకం! వెధవ మనుష్యులు. ప్రళయం వచ్చి అంతా అంతమైతే బాగుంటుంది" అనుకుంటూ 'ముక్కు ఆలోచనలు' చేసేవాడు.

ఇంతగా కుంగిపోయిన స్థితిని సుబ్బయ్య సాగించే ఊహలగానాలే ఇంకా లోతైనంగా. 'ఆల్ప'

* "ఆల్ప్నానెట్ (బ్రాండ్)" కి స్వప్నానికి fantasies సన్నాహం.

(ఎడమ అంచున: కరువుల్లో సుబ్బయ్య సిలె వెంకట్రావు 1000 అప్పు తీసుకున్న ...)

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అయితే సుబ్బయ్య ఊహాలోకాలన్నీ తన కాపురం కంటే,
పేదరికంకు వచ్చిన కష్టాలే ఎక్కువగా ఉంటాయి. కోరుకోని
పెరుగుతున్న ఖర్చుల భారం చూపినప్పుడల్లా సుబ్బయ్య
ఖర్చుల భారం బాధిని అయినప్పటికీ ఆనందిస్తూ ఉంటాడు.
ప్రతిరోజూ ఉదయం పేపరు చదువుకుని తన ఇంటి నుండి
నుంచి వెళ్లి ఫ్యాక్టరీ చేరే వరకు - భర్త, ఉద్యోగిలా ఉండి
బతికేస్తూ, బాధ్యతలు తెలియని స్థితిని సృష్టించాడు సుబ్బయ్య
ఆఫీసు కొలువుకు కూడా సృష్టించాడు. ఇక తన
ఇంటి నుండి నుంచి వెళ్లి ఇద్దరు ఆడపిల్లలకు ఒక సవతి
తల్లిని, ఆ సవతి తల్లి వల్ల వాళ్ళు పడుతున్న కష్టాలని
ఊహిస్తాడు. ఇదే తీరులో ప్రతిరోజు తన ఇంటి నుండి
నుంచి వెళ్లి మున్సిపాలిటీ 'మునిసిపాలిటి వాడి' అని
నామకరణం చేసి - అతనికి ఓ దేవుడి చేత శాపం ఇప్పిస్తాడు.
ఈ ఊహాలోకాలన్నింటి వెనుక - సుబ్బయ్యలోని అసంతృప్తి,
అతని అచేతనలో అణిచివేయబడిన లైంగిక వాంఛలు
ఉన్నాయి. మనోరమను చూసినప్పుడు కూడా సుబ్బయ్యలో
ఈ తరహా Ego-morphism కనిపిస్తుంది. ఆమెకు
'నల్లపిల్ల' అని నామకరణం చేసి - ఆమె గురించి కథలు
అల్లుకుంటూ ఉంటాడు. అతని భార్య అర్థంలేని పరిధికి
వెళ్ళిపోతాడు. మళ్ళీ పెద్ద [illegible] వాడు.
చేసుకుందామనుకున్నప్పటికీ ఆమెకి నచ్చిన వాళ్ళని వెతికి
కానీ భగవంతుడు సుబ్బయ్యని వాళ్ళకు సృష్టించలేదు. ఇక

can be sublimated

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇంకో కథలో అసాధకనలు పెళ్ళి కాలేదు పెళ్ళి చేసుకోనని చెప్తుంటూ ఉంటుంది. కాని - సుబ్బయ్యను చూడగానే ఉద్రేకం పొందుతుంది. ఎందుకో కథలో మనుషులంటేనే నమ్మకం లేనటువంటి ఆమెకూడా సుబ్బయ్యను చూసి మనుషులమీద నమ్మకం పుట్టుకొస్తుంది. అంటా - అన్ని fantasies లోను సుబ్బయ్య గారి తక్షణ నాయకుడు. స్త్రీ హృదయ విజేత.

సుబ్బయ్య fantasies లో ఎంతటి conquering hero dreams మాత్రమే కాక - suffering hero dreams కూడా కొంటాయి. అన్ని మనస్తత్వ ప్రాంతానికి గురైనవారికి ఈ రెండు లక్షణాల ప్రకటనలు సహజమే. సుబ్బయ్య అంతం లేకుండా నివేదనలో చెప్పుకున్నాడు ఆత్మన్యూనతలో ఒక విధమైన స్వార్థపరత్వం లోనవుతాడు. ఆ సందర్భంలో ఒక సారి - తాను ఆత్మహత్య చేసుకొని అందరి నిరాశ భావాన్ని పొందినట్లు ఊహిస్తాడు. ఆత్మన్యూనతను పోగొట్టుకోడానికి చేసిన "masculine protest" తనపట్ల ఈ ఎంతటి ప్రకటన కలిగిన సామూహిక ద్వారా లభించే అధికారం కలిగింది!

23-

ఇది ఏమైనా, ఈ నవలలో మొదటి నుంచీ, చివరి వరకూ ఒక 'అర్థరహిత' అంతరంగం కనపడుతుంది ఆ అంతరంగంలో చెలరేగే సంఘర్షణలను అర్థం చేసుకోడానికి రచయిత చైతన్యస్రవంతి విధానాన్ని వాడారు

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

దీపమైపోతున్నారు. "ఎవరైనా వచ్చి బల్లెంతో పొడిస్తే
సరిగ్గా మీద వేస్తే......
ఎవరికోసమో నా వేదన బాధలు ....
కళ్ళు మూసుకున్నా తెరుచుకున్నా వెంటాడుతోంది.....
నల్లచీరావిడ.... ఏదో వస్తే బావున్ను...
ఇలాంటప్పుడే..... నాకెప్పుడూ అమ్మ అలా ఉన్నారేం....
ఆకలివేస్తోంది....

మంటో చెప్పిన ప్రవర్తన స్వగతాల్లో సుబ్బయ్యకు చిన్నతనంలో తల్లి దూరమవడం వలన కలిగిన basic anxiety, పెద్దతనంలో సంఘంలో పొందిన న్యూనతాభావం, అభద్రతలో ప్రాబల్యమైన తీవ్ర వాంఛలు, అవన్నీ కలగాపులగంగా కనబడతాయి.

ఆత్మన్యూనతాభావంతో బాధపడుతున్న వ్యక్తికి అండగా నిలిచే వ్యక్తి కావాలి. అతని సమస్యను అర్థం చేసుకుని అతనిమీద సానుభూతిని, ప్రేమను, జాలిని వర్షించేవాళ్ళు కావాలి. అలాంటి వ్యక్తులు దొరికినప్పుడే ఈ మానసిక వైకల్యానికి గురైనవాళ్ళు మామూలు మనుషులు కాగలుగుతారు. సుబ్బయ్య జీవితంలోకి ప్రవేశించిన మనోరమ సరిగ్గా అలాంటి స్త్రీ. సుబ్బయ్యలోని ఆత్మన్యూనతాభావాన్ని బద్దలు చెయ్యగల్గింది. సుబ్బయ్య అభద్రతలో 'ఆధిక్యత' (superiority) కోసం జరుగుతున్న

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

<u>అలాంటప్పుడే మనోరమ సంతృప్తి నిస్తుంది. దబ్బు...</u>

అల్పజీవి నవలను రా.వి. శాస్త్రి ప్రతీకాత్మకంగా ముగించాడు. చివరలో తన్నున్న సుబ్బయ్యను మనోరమ వచ్చి పలకరిస్తుంది. అతడు ఆనందంలో ఉప్పొంగి పోతాడు. ఈ నవల చివరి వాక్యంలో చెప్పినట్లు "ఈ సముద్రం కదులుతుందా ఉప్పొంగుతుంది!". జీవితం అంటే మార్పు - మనిషంటే మార్పు - మనిషి ఎప్పుడూ ఒకేలా స్థిరంగా ఉండడు - సుబ్బయ్యలో కూడా మార్పు వస్తుందన్న ధ్వనితో రా.వి. శాస్త్రి 'అల్పజీవి' నవలను ముగించాడు.

విషయం లో కూడా గవరయ్య బారి నుంచి మనోరమే సుబ్బయ్యని రక్షిస్తుంది. ఇంత చేసిన మనోరమ నవల చివర్లో చివరి కలవడానికి రమ్మంటే సుబ్బయ్య భయపడతాడు?.. ఆవిడ పెళ్ళి చేసుకుంటుందా, డబ్బు అడుగు

"వెనక్కి తిరిగి చూస్తున్నాడు
శైశవం బాల్యం యౌవనం.
అంతా బాగా ఉంది"

ఆ దారుల వెనక్కి పోతుంది
ఈ వెలుగు ముందుకి లాగుతోంది
ముందు ఇలా నానా రకాలు చూస్తాడు.

"ముప్ఫయ్యేళ్ళకి మూలసూత్రం
సేఫ్, సెక్యూర్, సెటిల్.
అందుకోసం -
అందరి దగ్గరా ఒదుగు"

"పుట్టించే ఈ అస్తిత్వం, ఈ అందర్నీ చూసి నిమిషం నిమిషానికి వాదులాడల
అందరి దగ్గరా అమ్ముడవుతాం 'దాసోహం, దాసోహం'
ఈ క్షణం వరకూ అలా వెళ్ళింది జీవితం భయంగా, దీనంగా, క్షుద్రంగా
దౌర్భాగ్యంగా, దైన్యంగా.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

గబ్బిలం - జాషువా కవితా వైశిష్ట్యము

~~[illegible]~~

~~[illegible]~~. నవ్య వస్తువును సంప్రదాయక పద్యం లో పొదిగి తనదైన శైలి లో విశిష్ట కవిత్వం సృష్టించినవాడు జాషువా. ~~[illegible]~~

జాషువా కవిత్వాన్ని అతని వ్యక్తిత్వం నుండి విడదీసి చూడలేము. అవి ఒక దళితుడి కారణాలు, ఉపాలంభనాలు అవిభాజ్యంగా కలిసి మండిన అనలజ్వాలలు. 'నా కవితావధూటి వదనంబు నెగాదిగ జూచి ... "భళీ భళీ" యన్నవాడె "మీదే కుల" మన్న ప్రశ్న వెలయించి, చివుక్కున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగును ...' అని చెప్పుకున్నాడు జాషువా. జాషువా కవిత కు ఊపిరి అతని ఆవేదనలు వాగ్దానమైన అవిరి.

కవీంద్రుని కవిత్వం ఎలా ఉంటుందో స్వయంగా జాషువా నే చెప్పిన పద్యాల ఆయన కవితా దృక్పథం ధ్వనిస్తున్నది. ఆ దృక్పథమే జాషువా కవితా స్వరూపానికి అక్షరాలా వర్తిస్తుంది.

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad
Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

" మదమరాళంబుల కుదురైన నడలా
వరకవీంద్రుని కావ్య ప్రపంచమందు
ప్రతిపదంబున మదికి దర్శనమొసంగు "

ఈ పద్యం లో ఉత్తమ కవిత్వానికి ఉండవలసిన <u>సమగతి</u>, <u>[illegible]శక్తి</u>, <u>ప్రౌఢి</u>, <u>మార్దవం</u>, <u>మాధుర్యం</u> సూచించబడ్డాయి.

1) <u>సమగతి</u>: జాషువాకు పద్యాన్ని చెక్కి పెట్టడం తెలుసు. భావాన్ని చిత్రచిత్రాలుగా మార్చడమూ తెలుసు. కవి ఎప్పుడో తప్ప అతడి దారి తప్పలేదు. సూటిగా, సెలయేటిధాటిగా, వాడిగా, వేడిగా, రసావేశజీవనాడిగా కవితలు చెప్పడం అలవరుచుకున్నాడు. అతని కవిత్వానికి ఆవేశం జీవం. జర్మన్ మహాకవి గేథే అన్నట్లు "True art cannot exist without emotion". జాషువా అనుభూతితో చూస్తాడు. ఆవేశంతో రాస్తాడు. ఆ ఆవేశాన్ని వెల్లువలా కాకుండా పిల్లకాల్వలా పారిస్తాడు. ప్రణాళికాబద్ధంగా ప్రవహించే రసావేశమే ఉత్తమ కవిత్వాన్ని సృష్టించగలుగుతుంది. థామస్ వర్డ్స్ 'Poetry is emotion put into measure' అన్న నిర్వచనం పరమార్థం ఇదే. అందుకే జాషువా కవిత్వం ఎక్కడా గతి తప్పి ఆవేశం లో కొట్టుకుపోదు. కావ్యమంతా ఇదే సమగతి పోషింపబడుతుంది. ఇందుకు 'గబ్బిలం' <u>కావ్యమంతా</u> నిదర్శనమే.

~~[illegible] - [illegible]~~

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

2) <u>వక్రోక్తి:</u> శ్రీనాథుని లాగానే జాషువా సాహిత్యం లో కూడా వక్రత / వక్రోక్తి ఉంటుందని సి.నా.రె. గారు 'సమీక్షణం' లో వివరించారు. 'గబ్బిలం' కావ్యం లో

'చెలువు తెంగలింప, కటిలి తేనియలూరు' అన్నప్పుడు

లకార పునరావృత్తి వర్ణవిన్యాస వక్రత ని సూచిస్తుంది.

3) <u>ప్రౌఢి:</u> అభ్యుదయ దృక్పథం లో నవ్య వస్తువుని స్వీకరించినా పద్యం లోనే కావ్యం వ్రాసిన పాండిత్యం జాషువాది. 'గబ్బిలం' లఘుకావ్యం లో

'కలదప్రాంతమున లోగడగా ...

- ...

- -

- - పూర్వచళుక్య భూపతుల రాజ్యస్థాపితాస్థానికన్' అనే

పద్యం లో ద్విత్వాక్షరాల్ని, సంయుక్తాక్షరాల్ని విరివిగా ప్రయోగించి తన ప్రౌఢి ని ప్రదర్శించారు.

4) <u>మార్దవం:</u> జాషువా తరుణ హృదయం లో చెలరేగిన బాధాగ్ని వేదనా స్ఫులింగం బాధాగ్ని ఖండకృతి గా రూపొందింది. అతని హృదయం లోని వేదన కి ఆర్ద్రత కి అతని పద్యాలని మార్దవం సాక్ష్యం గా నిలుస్తుంది.

'నాదు కన్నీటి కథ సమన్వయము సేయ

నార్ద్ర హృదయంబు గూడ కొంతవసరంబు' అన్న

పంక్తుల్లోని మార్దవం అనుభవించలేని రసహృదయం ఉండదు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

5) <u>మాధుర్యం:</u> శ్రీనాథుడు ప్రకటించిన సరసత్వాన్ని జాషువా.. 'మధుర రసం' గా రూపొందించాడని సి.నా.రె. గారు వివరించారు. అందరూ అసహ్యపు పక్షి గా చూసే గబ్బిలం గొప్పదనాన్ని ఎవ్వరూ ఊహించని కోణం నుంచి చూసి మనకు చూపించిన జాషువా కవిత్వం లోని మాధుర్యమిది

'బిడ్డల గతి పాలిచ్చెడు
దొడ్డతనంబున్న పుల్గ దొరసానివి నా
కష్టపడ దిగిన వేలుపు
గడ్డివి నా మనవి నాలకించెదవు గదా' అని

మాతృత్వ మాధుర్యాన్ని కూడా ధ్వనింపచేశాడు.

6) <u>పద్యం నడక:</u> పద్యం నడక లో కూడా శ్రీనాథుని ముద్ర జాషువా పై స్పష్టంగా ఉంది. గలగలపారే మాటల గారడీల మధ్య, ప్రౌఢగంభీరంగా సాగే సమాసాల మధ్య పాద మధ్యంలో, ప్రారంభంగా యతిస్థానంలో చిన్న సంబోధన విసరడం ఇద్దరికీ అభిమానంగా అలవడిన అలంకారాలు. అందుకే జాషువా 'తబిసిపిట్టా! నీకు మేలయ్యెడున' అంటాడు.

7) <u>అన్య పదాలు:</u> జాషువా లాగా గ్రంథానుగ్రంథంగా ఉర్దూ, పార్సీ పదాలను ప్రయోగించినవారు లేరు. అవి కేవలం ప్రయోగ వైచిత్రి కోసం స్వీకరించినవి కావు. జనం మధ్య నలిగిపోయినవే.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'పరదా' 'ఫిరంగు' 'డేరా' 'సిఫారసు' 'నమాజు' 'మహాలు' వంటి అన్యదేశ్యాలు 'గబ్బిలం' కావ్యంలో కన్పిస్తాయి. ~~(కవి మాతృభాషా, అన్యభాషలా తనను నిర్బంధించినప్పుడు కాకుండా కాయిబెరి పంచలో ఇస్త్రీలు గడపాడలేదు. ఈ ఉర్దూపదాల ఉపయోగం ఈ సహజంగా ఘటించిందని గమనించవచ్చు.)~~

వ్యవహారంలో ఉన్న పదాలు ఏ భాషవైనా స్వేచ్ఛగా కావ్యాలలో ప్రయోగించాలన్న ఆధునిక దృక్పథాన్ని కూడా ఏనాడో సమర్థించాడు. తాను ఛందోబద్ధంగా పద్యాలు వ్రాసినా, భాషా విషయంగా వ్యావహారిక పదప్రయోగాలకే బాసటగా నిలబడ్డాడు. ఛందో నిబంధనలను కొంతవరకు సడలించాలన్నాడు. 'క' కూ 'ష' కారాలకీ యతి లేదన్న వారిని నిశితంగా విమర్శించాడు. (క - ష)

8) <u>పదాల పొదుపు</u>: జాషువా పదాల పొందికలలో కూడా పొదుపును పాటించాడు. శ్రీనాథుని 'కవితాలక్షణాల్లో' ముఖ్యమైన చిక్కబిగువును అతడు చేసిన అనవసర సమాసాడంబరం వైపు మొగ్గు చూపలేదు. లోచనంలో లా లాగించేయడం, నాలుగు చెప్పవలసి వచ్చినప్పుడు చేయి సాగి వేయడం జాషువా పదప్రయోగ విశిష్టతలు. ఈ ఒరవడిలో ప్రాదెలుగు పలుకుబళ్ళు కరళ్ళు కరళ్ళుగా దొరలుతాయి. తెనునాటి నుడికారాలు తళుకులీనుతుంటాయి. పరభాషా పదాలు పల్లటీలు కొడతాయి.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

9) <u>రసపోషణ:</u> జాషువా 'ఈనాడు రచింతు; సిద్ధ కరుణా .. .. పరిశుద్ధరస ప్రబంధమును' అని స్పష్టంగా కరుణారస ప్రాధాన్యాన్ని ప్రకటించినాడు. అయితే సి.నా.రె. గారు జాషువా కవిత్వంలో 'కరుణావీరం' రసమని ప్రతిపాదించారు. కరుణారసానికి సంచారి భావాలు దైన్యం, గ్లాని, జడత, చింత, నిర్వేదం మొ॥. వీర రసానికి సంచారి భావాలు అమర్షం, క్రోధం, వితర్కం, ఆవేగం, ఉగ్రత మొ॥. జాషువా పద్యాల్లోని కరుణావీరం వికారాలలో దైన్యాన్ని, ప్రబోధాన్ని, నిర్వేదాన్ని, క్రోధాన్ని, జడతను, ఉగ్రతను చింతనూ, అమర్షాన్ని - ప్రత్యక్షీకరిస్తుంది.

'వాని తలమీద పులమిన --
-- --
-- --
మోటు ముత్యాలకును గూడ కొదువలేదు'

అన్న పద్యాలలో నిర్వేదంతో నిండిన ప్రబోధమే వెల్లివిరుస్తుంది.

"పులిమూల పెండ్లి సేయుటకు వందలు వేలు --
-- --
-- --
-- -- భాగ్యవిహీనుల క్షుత్తులారునే"

పద్యంలో ప్రతిఘటన రేఖ నొంచి ఎగిరింది.

అభ్యుదయ కవిత్వంలా కరుణావీర ప్రతిపాదనమే ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఇందుకు జాషువా ఆద్యుడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పద్యం పై ప్రేమ : [అభ్యుదయకవిత్వం లోని వర్గసంఘర్షణ, ఆర్థిక వ్యత్యాస నిర్మూలనం, పీడిత వర్గాలపై అనురాగం, సమసమాజ నిర్మాణం, సమర విజయాలు, శాంతి ప్రియత్వం వంటి ఆశయాలు బాపూజీకి ఉన్నాయి. అయితే ఇతని మార్గం వేరు. బాణీ వేరు.] అభ్యుదయ కవులు స్వీకరించిన స్వేచ్ఛందస్సునూ, వచన కవిత్వాన్నీ ఇతడు చేపట్టలేదు. శిష్ట వ్యావహారిక శైలిని అనుసరించలేదు. వ్యావహారిక సన్నిహితమైన గ్రాంథిక శైలిలో ఛందోబద్ధంగా చక్కని పద్యాలనే రచించాడు.

10) భావుకత : ఒక దృశ్యాన్ని కళ్ళముందు బొమ్మ కట్టించడానికి, ఒక సన్నివేశాన్ని మనసుకెక్కించడానికి అక్షరాలనే మాటల బొమ్మలు గీసే కవుల కోవలోని వాడు కాడితడు. ఒక దృశ్యాన్ని చూపించడానికి ఒక్క బొమ్మ వేస్తాడు. అదీ చాలు హృదయం మీద మృదుల ముద్ర వేయడానికి. గబ్బిలాన్ని గురించి

'ముక్కు మొగమ్ము చీకటి ముద్దవోలె
వికారరూపము చేయనగ్గె గబ్బిలమొకండు'

గబ్బిలాన్ని రూపుకట్టించడానికి ఇంతకు మించిన ఉపమానం ఎక్కడ దొరుకుతుంది ?

లఘుకావ్యాలు : రసావేశం లో తూగిసలాడు ఋషులలో స్ఫూర్తి తో కవిత్వాన్ని విసిరే కవి నేల విడిచి నిలకడగా కూర్చుని గ్రంథరచన చేయడు. బాహ్యం మౌనికంగా ఆవేశం తరుముతుంటే

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

కలం అందుకున్న కవి. అందుకే ఆ కలం నుంచి రాబాలు రాసులుగా వచ్చి లఘుకావ్యాలు, ఖండకావ్యాలూ వెలువడ్డాయి. 'గబ్బిలం' అట్టి ఒక లఘుకావ్యము.

11) <u>ఉక్తి వైచిత్రి</u>: శ్రీనాథుని లాగానే జాషువా కవిత్వశక్తి ఎప్పుడూ ఉక్తివైచిత్రి మీదనే సాగుతుందని పొట్లపల్లి సీతారామారావు గారన్నారు. మాటను చమత్కారంగా, భంగ్యంతరంగా చెప్పడమే ఉక్తివైచిత్రి.

'ప్రాక్తనంబైన ధర్మదేవతకు గూడ
నలికి పడు ఇబ్బు గలదు వీడున్నచోట!'

ధర్మపరులైన వారు కూడా ఆతన్ని చేరరానివ్వడం లేదని భంగ్యంతరంగా చెప్పబడింది.

మరో పద్యం

'నరుని కష్టపెట్టి నారాయణుని గొల్చు
ధర్మశీలురున్న ధరణిమీద
కాలుమోపలేక గబ్బిలమెగిరినటే
చరణయుగళి దివికి సాచి నడచు'

మొత్తాని అధిక్షేపంతో మాటబాణమును కట్టి చిత్రాలను వాస్తవికునేటట్టు చేయడంలో ఇతడు సిద్ధహస్తుడని తెల్పుతుంది పద్యం. ఇది జాషువా భావుకతాచమత్కృతులకీ, వాస్తవికతాపరిణతికీ ఎత్తైన దీపంలా భాసిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

<u>అలంకారాలు</u>: రసావేశం గల భాషా ఆవేశాన్ని విరిచేసే శ్లేషల జోలికి యమకాల జోలికి పోలేదు. ఆయన ఒకటి రెండు సందర్భాలు కూడా భావనారమ్యంగానే ఉన్నాయి.

'జీర్ణ దేవాలయములు వసియించలేక
కటిక చీకటులని చాకని గూబలు
అవతారము చేసి ఇచ్చి దివాంధ మొకటి
<u>పగలు</u> వలదని శ్లేషగా పలుకసాగె'

ఈ పద్యంలో శ్లేషను అవమానంగా ప్రయోగించాడు. పగలు అంటే దినమని, విరోధాలని స్పష్టం.

12) <u>సామెతలు - జాతీయాలు</u>: భాషా అవకాశం లభించినప్పుడల్లా చక్కని సూక్తులను, సామెతలను, జాతీయాల్ని వాడుతాడు.

'ధర్మమునకు జరిగి అపమృత్యువు లేదు'
'సత్య వాక్యమునకు చావు లేదు'
'పేదవారికిన చెల్లపెకదా! బలాధికులనేయము'
'వృక్షములు గావు పెద్దల పరిచయములు'
'అసలే మునిగిన దానిమీద పడిసెంబున్నట్లు' మొదలైనవి ఇన్ని అందుకు ఉదాహరణాలు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"కరుణారసమొసంగె కఠిన రాష్ట్రములు
హృదయములను గెలిచి మదులు గొల్చు
వేడికంటె నీటి విలువ సమాజమైన
చలువలేను అశ్రువులకు వేదు" (ముసాఫర్లు)

కావునా కృతుల్లని కరుణవీరాని & కెలకమూ మేలకమూ ~~ఆయన~~ పద్యమిది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

13) ధ్వని : జాషువా కవిత్వంలో ధ్వని దర్శనం కూడా ద్యోతకమౌతుంది. 'గబ్బిలం' కావ్యంలో

'వార్ధక్యమున దాపై పెంపెడ తెల్లనైనది నాశిరస్త్రీక'

అని తెల్లవారవచ్చిందనే విషయాన్ని ధ్వనిగర్భితంగా చెప్పాడు.

'స్వార్థమున నిన్ను గాటమెట్టువలె గారంపు
గడుపునిండిన భాగ్యవంతులము గాను'

అన్నప్పుడూ ధ్వనిగర్భితమైన ఉక్తివైచిత్రి ద్యోతకమౌతుంది.

'హృదయములు గెల్చి నవరసాయితమునేను' అని చెప్పుకున్న జాషువా నిజంగానే ప్రజల నాలుకలయందు జీవించే సుకవి.

['గవ్వకుసాటిరాని పలుగాకుల మూకలసూయచేత న
న్నెవ్విధి దూరినన్ నను వరించిన శారద లేచిపోవునే ?'

అని ధైర్యంగా ప్రశ్నించిన జాషువా తన గంటంతో రవ్వల రాశి ఆంధ్రవాణికి అలంకరించాడు.]

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Gist

Intro → కథా వస్తువు + పద్యలఘుత్వం

'మద మాతంగంబుల ఉద్ధతైన నడలా ____'

1) సమగ్రత
2) వక్రోక్తి
3) ప్రౌఢి
4) మార్దవం
5) మాధుర్యం
6) పద్యాల నడక
7) అన్వాద్యాలు
8) పదాల పొందిక
9) ఉక్తి వైచిత్రి
10) ధ్వని
11) భావుకత
12) కరుణ రసం
13) సామెతలు

ముగింపు →

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'గబ్బిలం' కావ్యంలోని వేదనను గుర్తించి కరుణారసావిష్కరణను చర్చించండి.

చేదుబాధల చిగుళ్ళను మేసి స్వాదుకవితలు ఆలపించిన కవికోకిల గుర్రం జాషువా. ఆయన 'గబ్బిలం' కావ్యం ఆ. తెలుగు సాహిత్యంలో విలక్షణమైన కావ్యం. అస్పృశ్యుని ఆత్మఘోష 'గబ్బిలాని'కి అంతరంగం.

సి. నారాయణరెడ్డి గారన్నట్లు 'అసమసమాజం బాకులు గుచ్చినప్పుడు, అంటరానితనం విషాగ్నులు చిమ్మినప్పుడు, దుర్భర దారిద్ర్యం వెక్కిరించినప్పుడు, దురంతవేదన గుండెల్లో సలసల ఉడికినప్పుడు జాషువా గర్జిస్తాడు'. అదే 'గబ్బిలం' జన్మహేతువై వస్తుంది.

'గబ్బిలం'లో అస్పృశ్యుని ఆత్మ సందేశం ప్రధానవస్తువు కాగా దేశవర్ణనం, ప్రాచీన కళావైభవ స్మరణం ఆనుషంగికాలు. ఈ కావ్యనాయకుడంపునది "తుకతుకనుడుకు నెత్తుటి సందేశము".

'చిక్కిన కాసుచే (దనివి చెందు నమాయకుడెల్ల కష్టముల్
బొక్కెడు బువ్వలో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి..'

పంక్తుల్లో దరిద్రుని దుస్థితి, వేదన వ్యక్తమౌతున్నాయి.

గర్భదరిద్రుడైనా ఆ పేద దేశభక్తుడు.

"ముష్టి ఘటించి వీని కులమున గబళించి దేహమున
చిప్పుయొనర్చు నీ భరత వీరుని పాదము లందకుండగా
చెప్పులు కుట్టి జీవనము సేయును గాని నిరాకరింపదే

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఎప్పుడూ నష్టపడ్డది సుమ భరతాంబని వేని సేవకున "

అస్పృశ్యుడు తనకు అపకారం చేసేవారికి కూడా ఉపకారం చేసే అరుంధతీ సుతుని గొప్పతనం, వాడు పడుతున్న కష్టాల లోతుదనం తెలుస్తాయి.

'వాడు చెమ్మటలోడ్చు ప్రపంచమునకు
భోజనము, పెట్టు వానికి భుక్తి లేదు'

అన్నం పండిస్తూ

కష్టపడినా ఫలితం దక్కని వాని హృదయంలో దహించే వేదన వెల్లడౌతుంది. అందరికీ అన్నం పెట్టే వాడికి మాత్రం అన్నం దొరక్క పోవడం ఎంత ఆవేదనా భరితమో కవి వెల్లడిస్తాడు.

explain సామాజిక లేని జాడ్యం
పరిష్కారం లేని సమస్య

అందరి పాపాల్ని కడిగే గంగ కూడా వాని తలమీది పాపాన్ని కడిగి వేయడానికి కరుణించదు. సర్వ సృష్టి లోనూ పంచ భూతాల్ని దర్శించే హైందవ వ్యవస్థ పాములకి పాలు చీమలకి పంచదార వేసే/పోస్తారు.

అలాంటి కర్మ భూమి లో

హిందూ ధర్మదేవతకి అస్పృశ్యుల పేరుల ఒకర్ని మానసికంగా చిత్రవధకి గురి చేయడం అధర్మంగా కనిపించడం లేదని ఆవేదన .. ఎగతాళి

'ప్రాక్తనంబైన ధర్మదేవతకు, గూడ
నులికిపడు జబ్బుగలదు వీడున్న చోట'

అంటూ ధర్మాన్ని ఆచరించేవారు సైతం అంటరానితనాన్ని అధర్మంగా గుర్తించడం లేదని అస్పృశ్యుని దైన్యాన్ని వెల్లడించాడు.

భగవంతుడే వాళ్ళని ఉద్ధరించడం లేదు, ఇక మనుషులేం కనికరిస్తారు అని నిర్వేదం చెందుతాడు. అసలుకి వాడేం పాపం చేసుకున్నాడో కూడా తెలియని దైన్యస్థితిలో పరితపిస్తున్నాడని వేదనాభరితంగా నివేదిస్తాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఆ దౌర్భాగ్యుని రక్తాన్ని ఆహారించి జీవనం చేస్తుందని వాని దారిద్ర్యపు దుర్భరత్వాన్ని తెల్పుతాడు.

'పులవాటు వేసి నేను కాడుకుల కుట్టించి
ఊరు యజ్ఞాంతమందె త్రాయవలెనె
భార్యయేల కుట్టు బాలిసకని వాడు
కరుపసాగె బ్రహ్మర్బబత్ర దీక్ష'

అనే పద్యము పేదవాని అనంత వేదనకి నిలువుటద్దం. ఒక వ్యక్తి ఎంత దైన్యాన్ని అనుభవిస్తే ఆ జీవితం ఇంకెవరికి వద్దనుకుంటాడో, ఆఖరుకి ఉద్యోగం లేని వైవాహిక జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధపడ్డాడో తేటతెల్లం చేసి అంత వేదనని ఒలికించింది పద్యం.

ఉదయం నుంచి సూర్యాస్తమయం దాకా రక్తమోడ్చి కష్టించినా వానికి దక్కేది గుక్కెడు గంజి మాత్రమేనని తెలుస్తుంది. ఈ దారిద్ర్య బాధలకు తోడు వారినందరూ కసురుకోవడం మరింత బాధాకరం.

'గసరి బుసకొట్టు నాతని గాలిసోక
నాల్గు పడగల హైందవ నాగరాజు'

అని ఏ తప్పూ చేయకుండా పైపెచ్చు తోలించి మొదలు తమకు చాకిరీ చేస్తున్నా ఇంతా సుకరం లేకుండా నాలుగు వర్ణాల వారూ పంచముని పై కసరి బుసకొట్టటాన్ని చూపించి వేదనని వరదలా పారించాడు జాషువా.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'మనుష్ని వంటి మానవులకు లేని గౌరవపదునం
దుల దూగెడు గబ్బిలాల రాణించిగదా' ఇప్పుడూ అంటరాని ఒక పక్షి కూడా తనకన్నా ఉన్నత స్థితిలో ఉన్నదన్న భావన ఆ అస్పృశ్యుని హృదయంలో చిమ్మే వేదాంత్యాన్ని చూపుతుంది.

'దొరకు దిబ్బరు నానంద కిరణాలవలె' అని తన జీవితంలో అన్ని విషాదచీకట్లేనని తెల్పుతాడు.

ఇలా కావ్యంలో నిండినది దీనుడి ఆర్తికి సంబంధించిన కరుణారస తంతువు. జాషువా కవి స్వయంగా '<u>శ్రీ నా నాడు</u> <u>రచింతు రిద్ద కరుణా</u> <u>పరిణాద్ధ రస ప్రబంధముల్</u>' అని చెప్పుకున్నట్లు 'గబ్బిలం'లో ఆ కరుణారసాన్ని ఆవిష్కరించాడు. 'గబ్బిలం' కావ్యంలో పైన వివరించినట్లు దళితుని, దరిద్రుని దీనస్థితిని వేదనని వర్ణించిన ప్రతి అక్షరం కరుణారసాన్ని చిందించేదే. జాషువా కరుణారసావేశానికి 'గబ్బిలం' కావ్యం ప్రత్యక్షాకృతి. అట్టి ఆ కరుణారసాంకితమైన తన జీవితగాథ వినడానికి కొంత ఆర్ద్ర హృదయం కూడా ఉండాలని కావ్యనాయకుడు అంటాడు.

'నాదు కన్నీటి కథ సమస్తాయము సేయ
నార్ద్ర హృదయంబు గూడ గొంత వసరంబు'

అని స్వతి అనడం వెనుక కరుణారస ప్రాధాన్యం వెల్లడౌతుంది.

'<u>ఆయన ప్రతి పంక్తికలూ, కావ్యానికి ముక్తాయింపు కరుణారసం.</u>'

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మనః పరిపాకం. ఏ సామాన్య వస్తువును గ్రహించినా కరుణారసంలోనే రంగరించి శ్రోతృ పాఠకుల మనస్సులను కరిగించి కొత్త మనుషులుగా చేయగల అసామాన్య శిల్పం ఆయనది' అని తిరుమల రామచంద్రగారన్నది నిజమే. 'గబ్బిలం' లో కూడా ఈ శిల్పం అడుగడుగునా ద్యోతకమౌతుంది.

కరుణారసాన్ని వర్ణించిన కవి జాషువా. అయితే సి.నా.రె. గారన్నట్లు జాషువా కవిత్వం చిందించే కరుణారసం ఉత్త కన్నీళ్ళది కాదు. ఉప్పెనలను దాచుకున్నది. జాలి లో బావగారేది కాదు. జ్వాలలను వదిలే ముడుచుకున్నది. ప్రార్థనాత్మకమైనది కాదు. ప్రతిఘటన పూర్వకమైంది. జాషువా 'తుకతుక ఉడుకు నెత్తురు సందేశాలు' అన్నప్పుడు [redacted] ధ్వనించే దిదే.

జాషువా కరుణారసం లో నుండి వీరరసాన్ని పొంగించిన కవి. అతడు చిందించే కన్నీళ్ళు అగ్నికణాలు. అవి దహించేవి కావు. గుండెలను గుద్ది పలకరించేవి. అందుకే సి.నా.రె. జాషువా 'గబ్బిలం' లో 'కరుణావీరం' రసమని అంగిరసమని చెప్పారు.

" ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయింతు గాని దుః
ఖిత మానవులైన పేదల ఫకీరుల కూడుకులైన పాత్రలన్
మెతుకు విదల్పదీ భరతమేదిని ; ముప్పదిమూడు కోట్ల దే
వత వెగటుపడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే "

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అనే పద్యం లో ప్రతిఘటనం లేకి విప్పింది. కరుణ రసానికి సంచారి భావాలు దైన్యం, గ్లాని, జడత, చింత, నిర్వేదం మొ॥. వీరరసానికి సంచారి భావాలు అమర్షం, క్రోధం, వితర్కం, ఆవేశం, ఉగ్రత మొ॥. జాషువా కృతుల్ని గమనించి కరుణావీరం ఏకకాలంలో దైన్యాన్ని, ప్రబోధాన్ని, నిర్వేదాన్ని, క్రోధాన్ని, జడతను, ఉగ్రతను, చింతను, అమర్షాన్ని - ప్రత్యక్షీకరిస్తుంది -

ఇందుకు ఉదాహరణగా

"వాని తలమీద ఫలియించిన పంకిలమును
కడిగి కరుణింప లేదయ్యె గగనగంగ
వాని నైవేద్యమున సంతుష్టపడరె నాడు
మూడు మూర్తులకును గూడ కూడులేదు"

అంటరానితనాన్ని బలవంతంగా పుట్టుకతోనే వాడి మీద రుద్దారు! దాన్నుంచి బయటపడే మార్గమే లేదు గంగ కూడా దాన్నుంచి బయటకు పడేయలేదు.

అనే పద్యాన్ని సి.నా.రె. చెప్పారు. ఈ పద్యాలు నిర్వేదం నిర్వేదం తో కూడిన ప్రబోధమే వెల్లివిరుస్తుంది. అస్పృశ్యుని పాపాన్ని కడిగి కరుణించలేని స్థితిలో గంగ ఉన్నదని నిర్వేదం చెందుతాడు - అయితే అంటరానివాడు పండించిన ధాన్యాలనే నైవేద్యాన్ని చేస్తారు. అందువలన ఆ నైవేద్యాన్ని అంటూనిదని ఆ దేవతలే అనుకుంటే వాళ్ళకు కూడు లేదు. పూజార్లకు పడ లేదు. అందుకే అంటరానితనం అర్థరహితమైందని దాన్ని రూపుమాపించాలని ప్రబోధం.

అభ్యుదయ కవిత్వం లోనూ 'కరుణావీర' ప్రతిపాదనమే ప్రముఖంగా కనిపిస్తుంది. ఇందుకు ఆద్యుడు జాషువాయే.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అట్టడుగు వర్గాల ప్రజల దుస్థితిని సమాజంలోని ఇతర వర్గాలకు తెలిపి వారి హృదయాలను కరిగించి వారిలో మార్పు తేవడం ద్వారా సమసమాజ స్థాపనకు అనువైన వాతావరణాన్ని కల్పించాలనే ఆశయంతో జాషువా కలం పట్టాడు. అందువల్ల కరుణారసం అతని కావ్యాలలో కాలువలై పారడం సహజం.

జాషువా కావ్యాలలో కరుణారసాన్ని అంతర్లీనం చేయటం కూడా ఒక ప్రత్యేక పంథాలో నడుస్తుంది. పాఠకులకు కరుణారసావిష్కారం ద్వారా వ్యక్తి/వస్తువు మీద సహానుభూతి కలిగించి 'కెథార్సిస్' లాంటి అనుభవాన్ని కలిగిస్తాడు. సహానుభూతి కలిగించే పద్ధతి రసమార్గానికి చెందినటువంటిది. జాషువా సహానుభూతి ద్వారా ఒక విధమైన మానసికోద్వేగ ప్రక్షాళనకు తోడ్పడే పద్ధతిని తన కావ్యాలలో అంతర్లీనంగా చూపించాడు. ఈ మార్గంలో కరుణారసావిష్కారం గావించడం ద్వారానే జాషువా తాను కోరుకున్న మార్పును ప్రజలలో తేగలుగుతాడు. ఆచార్య జి.వి.యస్ గారు దీనిని 'విషాదగంభీరం' గా పేర్కొన్నారు. అందుకే జాషువా 'కరుణారసాన్ని వర్ణించిన కవి' అయ్యాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'... మహా నక్షత్ర ప్రపంచంబులో
బుడబుడంబులుటలుం గాక వేదలకు నాప్పల్ చుట్టు పక్కంబులు
న్నలకే ...'

అది అస్పృశ్యుని ఏకాంత/ఒంటరి జీవితం లోని వేదనని చిత్రించి కరుణారసాన్ని పొంగులు వారిస్తాడు. ఘులుగ ఘటులే తనను అస్పృశ్యుని చెప్పి గబ్బిలం లాంటి తన గోడు వెళ్ళబోసుకుంటాడు.

'గిరుల గుండెలు కరిగి నిర్ఝరములట్లు
బుడబుడచున్నవి దాల నన్యా అడింప
బట్ట కళ్ళలో గాదర ప్రజల సంఘ
నిర్గమించెనే యొక్క కన్నీటి చుక్క.'

ఈ పద్యంలో కవి ప్రకృతి తనని ఓదార్చేందుకు కన్నీళ్ళని సెలయేళ్ళ గా పారిస్తున్నదని తన లాంటి మానవుడు మాత్రం ఒక్క కన్నీటి చుక్క కూడా కార్చలేని పాలియ్యాడని చెప్పి పాఠకుల గుండెల్లో అస్పృశ్యుని కోసం తపించే తపనని కలిగించేసేంతటి కరుణారసాన్ని చిత్రించాడు. ప్రాణం లేని ప్రకృతి వాడి వేదనని అర్థం చేసుకున్నప్పుడు ప్రాణమున్న లాంటి వారం మనం స్పందించలేక పోవడం, జాషువా గారి రచనలు చదివిన తర్వాత అసలు సాధ్యం కాదు.

'కుదుపు లేక పదం రాదని నా నమ్మిక' అని చెప్పిన జాషువా కవిత్వం లో అక్షరం అక్షరాలో కరుణారసం తొణికిసలాడుతూ తన వేదనని తన వర్గం వారందరి వేదననీ వెల్లడిస్తుంది. పై నుంచి పెదాల నుంచి రావటం కాక కాల్తున్న కడుపు చివర నుంచి దూసుకు వచ్చే కవిత్వం హృదయాల మీదికి ప్రసరిస్తుంది. ఇలాంటి జాషువా కవిత్వం సజీవంగా నిలుస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

హాస్యం & దాని వెనకనున్న ఆధిక్షేపం రెండూ చెప్పాలి...

గురజాడ కథానికల్లో సభ్య హాస్యం

తెలుగు సాహిత్యంలో ఆధునిక భావ సాహిత్యాల యుగాన్ని ఆరంభించిన మహాకవి ప్రజాకవి గురజాడ. వాడుక భాషకు పట్టం గట్టి భావ సాహిత్యాలను ప్రజల ముంగిటికి తెచ్చినవాడు గురజాడ. తన సమకాలీన సమాజంలో ఉన్న వైరుధ్యాన్ని వివిధ సాంఘిక విశ్వాసాల పట్ల ప్రజలకున్న మూఢనమ్మకాల్ని ఆనాటి దాంపత్య సంస్కరణల పేరా భావజాలాన్ని తన కలం ద్వారా ఎండగట్టినవాడు గురజాడ. ఆయన కథానికలకు మనసుల్లోకి చొచ్చుకుపోయే శక్తి నిచ్చింది ఆయన వాడిన ఆధిక్షేపంతో కూడిన సభ్యహాస్యమే.

జాతీయోద్యమానికి ఊపు నిచ్చిందని. బ్రిటీషు వారి పాలనలో
భారతీయ జాతి అవమాన భారంలో కృంగి పోయి ఉంది. నిరాశామయమైన
స్తబ్దత కి గురై ఉంది. ఈ భావాలు పోగొట్టి ఆత్మవిశ్వాసం
కలిగించడానికి, వలసవాద చరిత్రకారులు భారతదేశం బలహీన
మైందని చూపడాన్ని ప్రతిఘటించడానికి జాతీయ చరిత్రకారులు
ఒకప్పుడు మనదేశం చాలా గొప్పదని రచనలు చేశారు.
గత్రం జాతీయవాదం మీద ఆ ప్రభావం పడింది. అందువల్ల ఆధునిక
కవులు చేసిన దేశవైభవ సంకీర్తన అంతా జాతీయోద్యమంలో భాగమైన
పూర్వవైభవ సంకీర్తనమే.

బ్రిటీషు వారు తాము రాకముందు భారతదేశం
అనేక చిన్న చిన్న రాజ్యాలుగా ఉండేదని తామే సమైక్యత పాలన తెచ్చామని
అసలు భారత జాతీయత సృష్టికర్తలు తామేనని చెప్పుకొన్నారు.
నాటి వలసవాద చరిత్రకారులు తప్పించి ఇతరులెవ్వరూ దీని అంగీకరించలేదు

ఇంకెందరు జాతి గా భారతదేశం ఎప్పటి నుంచో
ఉందని దాన్ని వ్యక్తం చేసే అవకాశం ఇచ్చింది ఆంగ్లేయులే అన్నారు.
ఇందుకు ఉదాహరణగా క్రీ.శ. 300 ప్రాంతం లోని గుప్తుల కాలం
లోని కాళిదాసు ని మేఘసందేశం లో దేశవర్ణన ఉండటాన్ని చెబుతున్నారు.

జాషువా ఆ కాలాన్ని ఈ మేఘసందేశం మనస్సులో
ఉంచుకొని రాశారు. అందువల్ల గబ్బిలం లో కవి పూర్వవైభవ సంకీర్తన
ద్వారా జాతీయతా భావ పునరుద్ధరణ చేశారని చెప్పవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. రాజకీయ దృక్పథం లో వ్యాఖ్యానించండి.

పూర్వవైభవ సంకీర్తన చేయడం ద్వారా జాతి కి ఆత్మవిశ్వాసాన్ని, నూతన శక్తిని అందించి తద్వారా జాతీయోద్యమానికి కొత్త ఊపిరి ఊదడమే రాజకీయత సింహభాగమ్ము గుర్తించాల్సినది 'గబ్బిలం' లోని పద్యమిది.

(x) ఇంతటి ఘనచరిత్ర మనది అని గుర్తు చేసి తద్వారా భారతీయుల్లో అభిమానాన్ని పెంపొందించి అంతటి గొప్పతనం గల మనం ఇప్పుడిలా బానిసలుగా జీవించడం ఏంటని ప్రతి భారతీయుడూ పౌరుషం తెచ్చుకొని స్వాతంత్ర్యం కోసం పోరాటస్ఫూర్తి తెచ్చుకుంటాడని

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. ఆల్పీయత దృక్పథం లో వ్యాఖ్యానించండి.

హృదయము వేగి లోకమనసయి ఇది మోక్షల బుద్ధిమంటుగా
సుదయము తోర్పుగా నడచుచుండు సనాతనధర్మ ధేనువుల
పొదుగు విడుమ పేదల అభాగ్యపు (శ్రీ) గలవారి యాజ్ఞలో
బెదరి గడప్పుకాల కరవిందభవ ప్రముఖామృతాంధసుల.

Ans: ఇది గాంధీగారి హరిజనోద్ధారోద్యమ ప్రభావాన్ని ఇటు ధనిక-పేద అంతరత్వాన్ని మార్చేటట్టు భావజాలాన్ని తెలుపుతున్న ఈ పద్యం గుర్రం జాషువా గారి 'గబ్బిలం' కావ్యం లో ఆధునికత్వం లాంటి ఆల్పీయతా పద్యం.

జాషువా గారి 'గబ్బిలం' కాళిదాసు 'మేఘసందేశం' వలె సందేశకావ్యం. ఇందులో ఒక దళితుడు తన మనోవేదన ను 'శంకరునకు నా సందేశము' ను ఒక గబ్బిలం చేత కైలాసానికి పంపిస్తాడు. ఆ దళితుడు ఆ గబ్బిలానికి తన సందేశాన్ని వినిపిస్తూ దళితుడు అటు ధనం చేత ఇటు దారిద్ర్యం చేత ఎదుర్కొంటున్న విపత్తులను చెప్పే సందర్భంలోని ఈ పద్యం ఉన్నది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. మనస్తత్వ దృష్టాంతం లో వ్యాఖ్యానం

మనుజభవ ప్రభావుఁ డగువాని వసిష్ఠ సపత్నుఁ గౌశి ము
న్యనఘు నిధిలోన మునిగిన యనంత సత్త్వుడు నిన్ను దిట్టి యా
యనిమిషు లెల్ల వానికి భయంబడుచుందురు రట్టి యట్టి ధా
పసుకడ కిల్లు డగుమని పంపిరి యప్పుడి నన్ను బంపగన్.

నన్నయ శకుంతలోపాఖ్యానం లో చూపిన మనస్తత్వ చిత్రణా వైభవానికి పరాకాష్ఠ గా ఈ పద్యం లేదా ముగ్గురి మనస్తత్వాలు ప్రతిఫలించిన ఈ పద్యాన్ని చెప్పుకోవచ్చు.

భారత వంశకర్త అయిన భరతుని పుట్టుక ఈ శకుంతలోపాఖ్యాన ఘట్టం లో చెప్పబడింది. అతని కి ఉత్తమ వారసత్వాన్ని అందించిన తల్లి దండ్రులుగా శకుంతలా, దుష్యంతుల ఘనత ఈ కథ లో వివరించబడింది. అట్టి శకుంతల జన్మవృత్తాంతం ద్వారా భరతుని తాత, అమ్మమ్మల గొప్పతనాలని వ్యక్తీకరించే కథాభాగమే ఈ పద్యం. భరతుని తాత విశ్వామిత్రుడు. ~~[illegible]~~ ~~[illegible]~~.

బ్రహ్మ మహిమ వంటి మహిమ గల వశిష్ఠుడికి వైరం చేసినవాడు, తపస్సాగరం లో మునిగినవాడు, ఆ అనంతసత్త్వుడు విశ్వామిత్రుడు. నీవు మొదలుగా దేవతలందరూ ఆ మహర్షి అంటే భయపడుతూ ఉంటారు. అట్టి భయంకర కోప స్వభావుని పైకి తపస్సు భంగానికి నీ మీద ఇష్టపడి నన్ను పంపమని చెప్పటం న్యాయం కాదని మేనక ఇంద్రుని తో పలికింది.

ఈ పద్యం లో మాట్లాడుతున్నది మేనక,

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మాట్లాడినది ఇంద్రుని తో, వర్ణించేది విశ్వామిత్రుని గురించి కాబట్టి, మేనక, ఇంద్రుడు, విశ్వామిత్రుడు వీరి ముగ్గురి మనస్తత్వాన్ని ఇందులో చూడవచ్చు.

మేనక మిగిలిన తోటి దేవతలందరి లాగానే తాను భయపడటం ఇక్కడ ప్రత్యక్షంగా కన్పిస్తుంది. దానితో పాటే తాను ఆయన జోలికి వెళితే వశిష్ఠుని లా నష్టపోతానేమోనన్న భీతి వెల్లడౌతుంది. దాని తర్వాత సంభాషణ లో 'అయినను నా పేర్చు విదంబున నమ్మునివరు చిత్తంబు మెత్తన చిత్తజాయత్తంబగునట్లుగా జేసెద' అనడం వలన పరోక్షంగా ఆమె ఆత్మవిశ్వాసం వెల్లడి అవుతుంది. ఇంతటి ఉగ్ర స్వభావుడైన విశ్వామిత్రుడిని వశించి అయినా వెళుతాననడం చేత ఇదంతా ఆమె స్వోత్కర్ష కన్పిస్తుంది. తన మాటల్లోనే ఇంద్రుడి మనస్తత్వాన్ని ఎదుటి లోపాల్ని ఎత్తి చూపింది. నర్మగర్భంగా మాట్లాడగల మేనక నేర్పరితనానికిది మచ్చుతునక.

విశ్వామిత్రుడు వశిష్ఠుని అపత్యశోకం లో ముంచాడు. అందుకు కారణంగా అతని లోని ఈర్ష్య, మాత్సర్యాలనే మానవ గుణాల్ని చెప్పవచ్చు. దేవతలకి శాపమివ్వగల శక్తి ఇతనికి ఉంది, అందుకే వారు భయపడుతున్నారు. ఈ శక్తి ఆధిక్యత చేత ఆయనకి దేవతలంటే భక్తి భావన వంటిదేదీ లేదు. అతడు "ఉగ్రకోపి" గా ఉన్నాడు, అందుకే ఇలా బ్రహ్మర్షి కాలేక పోతున్నాడు.

ఇంద్రుని మనస్తత్వాన్ని కూడా మేనక మాటల్లో చూడవచ్చు. తన పదవి మీద విపరీత వ్యామోహం గలవాడు. తన పదవిని కాపాడుకోవాలని ప్రయత్నించడమే ఒక లోపం. దాని కోసం ఎంతకైనా ఒడిగట్టేందుకు సిద్ధపడడం మరో లోపం. తన వద్ద తన కొలువు లో సేవలందించేవారిని రక్షించడం యజమాని విధి. అలాంటిది

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇంద్రుడు తన వద్ద పనిచేసే వ్యక్తిని అందునా ఒక స్త్రీని తన పదవి కోసం తెలిసి తెలిసి ప్రమాదకరమైన పనికి నియమిస్తాడు. అంటే తన సేవకులు తన కోసమే పని వాళ్ళని ఏ విధంగా నయినా వాడుకోవచ్చనే భావం గలవాడిగా / మనస్తత్వం గలవాడిగా ఇంద్రుడు కన్పిస్తాడు.

ఈ విధంగా పదాల పొందిక లో పలువురి మనస్తత్వాల్ని పట్టి అందించిన ఈ పద్యపుష్పం మనస్తత్వ చిత్రణా నైపుణ్యం లో సదా గుబాళిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

4Q4. చారిత్రక - సామాజిక దృక్పథంలో ప్రాశస్త్యం

శ్రీకైలాసాద్రింగురుమ నొక్క యోజన మహాకుంభమున్ పెక్కించి, వా
ఙ్మయాంబుధిన మందరాద్రియగు దీపాంకూరముల మొదికై
మెక్కింప్రోచి ఘృతంబు నించి నిజ వస్త్రాంతంబు నంటించి చే
నొక్కన వత్తిగ నేతదా చేను శశిన యోగంబు వైభవమున.

క్రీ.శ. 9 - 14 శతాబ్దాల మధ్య ప్రబలంగా సాగిన భక్తి ఉద్యమాన్ని అందిస్తూ 15 వ శతాబ్ద కాలంలో భక్తిభావాలు, క్షేత్ర-పర్వ మాహాత్మ్యాల గొప్పదనాన్ని పునరుద్ధరించే ఉద్దేశంలో వెలువడిన గుణనిధి కథా పద్యమిది.

పరమ పాపి అయిన గుణనిధి తన సంకల్పం లేకుండానే శివభక్తి మహిమ చేతనే సద్గతి పొందడం గుణనిధి కథాంశం. కొడుకు చెడునడతని దాచి తనని మోసగించిందని గుణనిధి తల్లిని అంతటైన యజ్ఞదత్తుడు వెళ్లగొడతాడు. దాంతో అన్నాదరించేవారెవరూ లేక గుణనిధి దిక్కులేక తిరుగుతుంటాడు. తినడానికేమీ దొరక్క రోజంతా పస్తుంటాడు. శివరాత్రి శివాలయంలో ప్రసాదం సంగ్రహించేందుకు జనమంతా నిద్రపోయేదాకా మేల్కొంటాడు. తర్వాత మెల్లగా గదిలోపల ప్రవేశించి పెద్ద అన్నం కుండ చూస్తాడు. గది చీకటిగా ఉండడంలో తాను తినదల్చిన పదార్థాలు తేటపరా చూసుకొనేందుకు మూల కొండెక్కుతున్న దీపాన్ని పైకి ఎగదోసి, తన పంచె కొంగు చించి, చుట్టి వత్తిగా చేసి, నేతిలో దీపం పాత్ర నింపి, వత్తి కొంచెం నేతిలో తడిపి అగ్గిలో సంధానించాడు గుణనిధి. అంటే ఈ యాదృచ్ఛిక చర్యయే 'దీపారాధన' అన్నట్టుగా మారడం

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

ఆస్వాద విశేషం.

చరిత్రకారుల ప్రకారం సంచార పశుపాలక తెగలైన వైదికులకి మన దేశం వచ్చేనాటికి స్థల, కాల మహిమల మీద విశ్వాసం లేదు. స్థానిక స్థిర ఆదిమ తెగల సంస్కారాలలో ప్రభావితమై క్రమంగా వారూ ఈ విశ్వాసాలకి అలవాటు పడ్డారు. అందుకే వేదాల్లో విగ్రహారాధన, స్థల-కాల మహిమలు కనబడవు, కానీ పురాణాల్లో మాత్రం ఇవన్నీ చోటు చేసుకున్నాయి.

క్రమంగా గుప్తుల కాలానికల్లా పౌరాణిక మతంలో శైవ, వైష్ణవ సంప్రదాయాలు వృద్ధి చెందాయి. పౌరాణిక దైవాల్లో శివుణ్ణి తమ పరమదైవంగా భావించేది శైవ సంప్రదాయం, గుణనిధికథ ఈ శైవ సంప్రదాయానికి చెందినదే.

అయితే క్రీ.శ. 9-14 శతాబ్దాల మధ్య రామానుజాచార్యుల మొదలైన గురువుల కారణంగా భక్తి ఉద్యమం ఉధృతంగా వ్యాపించింది. ఆధ్యాత్మికమైన అంతరంగిక అనుభూతే ముఖ్యమని అర్థరహిత ఆచారాలు, తీర్థ-క్షేత్ర యాత్రలూ అనవసరమని చెప్పారు. అంతరంగిక అనుభూతి, భక్తి భావం నిండిన అంతఃకరణం లేకపోతే ఎన్ని ఆచారాలు పాటించినా ఎన్ని తీర్థాలూ-క్షేత్రాలూ తిరిగినా ప్రయోజనం శూన్యమని భక్తి ఉద్యమం ప్రబోధించింది.

ఇలాంటి భక్తి ఉద్యమమే మరలా క్రీ.శ. 17 వ శతాబ్దంలో చైతన్యుడు, నింబార్కుడు మొదలైన భక్తులచే ఒక వెలుగు వెలిగింది.

ఈ మధ్యకాలంలో అంటే క్రీ.శ. 15,16 శతాబ్దాలలో భక్తి ఉద్యమాన్ని ఖండిస్తూ, ఆ ఉద్యమ భావాలకు వ్యతిరేకంగా అనేక రచనలు వెలువడ్డాయి. ముఖ్యంగా స్థల పురాణాల్ని పునరుద్ధరించి ఎన్నో క్షేత్ర మాహాత్మ్యాలు వెలువడ్డాయి. స్కాంద పురాణం లోని వారణాసి ఖండమునకు తెలుగు అనువాదమే శ్రీనాథుడు క్రీ.శ. 15 వ శతాబ్దం లో రాసిన 'కాశీ ఖండం'.

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

గుణనిధి కథ లో భక్తి ఉద్యమ ధోరణి

శాండిస్త్రాన్నట్లు గా పరమ పాపి అయిన గుణనిధి తన సంకల్పం లేకుండానే యాదృచ్ఛికం గా చేసిన చర్యలు శివరాత్రి పర్వ దిన ఉపవాసం, జాగరణ, దీపారాధన, శివదర్శనాలే ఆచారాలు గా మారి శివాలయం స్థలం లోనే యాదృచ్ఛికం గా మరణం పొందడం వల్ల ఆ ఆచార, క్షేత్ర, పర్వ మహిమల వల్ల సద్గతి పొందాడు.

ఈ పద్యం లో తాను రహస్యంగా తినదల్చిన ఆహారాన్ని తేరిపార చూడటానికి మాత్రమే వెలిగించిన దీపం దీపారాధన అనే ఆచారంగా పరిణమించి తగిన ఫలాన్ని దక్కించడం ఉంది.

ఈ విధం గా ఈ పద్యం ద్వారా నాటి చారిత్రక-సామాజిక అంశాలను ఆచార, విశ్వాసాలు, మత తత్త్వం దృష్ట్యా అంచనా వేయవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q1. మనస్తత్వ దృక్పథంలో వ్యాఖ్యానం :

అంతట లజ్జ క్రిందు పడ నగ్గలికంబుగ మించి మానసాం
తర్గత ఘూర్ణమైన పతిభక్తి కలంబున దల్లిమాటయు
త్రెంతయు దాను సైరణ, యెప్పటియట్ల యలంకృతాంగియై
యెంతయు నిశ్చలోగ్ర బుద్ధియైన ప్రియుడున్న వనంబులకేగెన్.

Ans: విలక్షణ, విచిత్రాభిరుచులైన ఒక మానసిక రోగం నే ఇతివృత్తంగా తీసుకొని రాయబడ్డ సుగాత్రీశాలీనుల కథలో తొలిరాత్రుల్లో శ్రమిస్తున్న భర్తకు సాయపడాలనే భార్య మనసులోని తపన, ఆ తపన ఆమెకిచ్చిన తెగువ ని చిత్రించే అద్భుత మనస్తత్వ చిత్రణా పద్యమిది.

పింగళి సూరన సుగాత్రీశాలీనుల కథలో తన సౌందర్య దాంపత్య జీవితంలో దగ్గరికి రాలేకపోతుండా ఈ పిల్లనిచ్చినప్పటినుండి శాలీనుడని అతని అత్తగారు తమ తోటలో పనికి నియమిస్తుంది. భర్త అలా కష్టపడుతుండడం భార్య సుగాత్రి ని కలవరపరిచింది. ఎలాగైనా అతడి శ్రమలో పాలుపంచుకోవాలనే తపన ఆమె పై స్త్రీ సహజ సిగ్గు మాత్రం ఉంది. ఆ సమయంలో ఆమె మనస్సులో ~~[illegible]~~ ఘర్షణ మానసిక ~~[illegible]~~ ఫలితంగా చివరికి సిగ్గు అధిగమించి తపన అధికమై సాధించింది. ఆ తర్వాత సుగాత్రి ఏం చేసింది ఈ పద్యంలో వివరించబడింది. సిగ్గు తరిగిన కాగా, ఉత్సాహంలో మునుపు లోని పతిభక్తి కారణంగా తల్లిమాట లెక్క చేయక, చక్కగా అలంకరించుకుని, తన భర్త యున్న ఉద్యానవనానికి ఆనందం లో సుగాత్రి వెళ్లడం ఈ పద్యం లోని విషయం.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'లజ్జ క్రిందు పడ' అంటే దాని అర్థం సుభద్ర కి సిగ్గు పోయిందని కాదు. ఆమెలో సమయం చేయాల్సిన ప్రేమ-లజ్జ ల మధ్య ఘర్షణ ఉంది. ఆ పోటీలో చివరికి సిగ్గు బలం తగ్గి ప్రేమ బలం పెరిగిందని మాత్రమే అర్థం.

ఆ సమయంలో సుభద్ర తన తల్లి మాటలను కూడా లెక్క చేయలేదు. అందుకు ఆమె మనసు లోపల అత్యధికంగా అలరించిన పూర్ణమైన పతిభక్తి యే కారణం.

'ఎప్పటియట్ల యలంకారంబైన(?)' అని కవి ప్రత్యేకంగా పేర్కొనడం ఇతివృత్తంలో ఏదో కీలకాంశం కావడం వల్లనే. సుభద్ర అలంకరించుకోవడానికి కారణం, భార్య అలంకరణలు భర్త కు ఆయురభివృద్ధి కలిగిస్తాయని ఆమె విశ్వసించడం చేతనే. తన భర్త తనను దాంపత్య జీవితంలో దగ్గరకు రానీయక పోవడానికి ఈ అలంకారాలే అడ్డమని ఆమెకింకా తెలియక పోవడం చేతనే.

'ప్రియుడు' అన్న పదాన్ని కవి 'భర్త' పదానికి బదులుగా వాడడం గమనించదగినది. సుభద్ర కి కాంతుడు/భర్త భర్త మాత్రమే కాదు, ప్రియుడు కూడా అయ్యాడు. అంటే ఆమె అత్యాదరంగా ప్రేమిస్తున్న భర్త అని అర్థం.

'ఇంపు లోడ బుట్టెన్(?)' అని పేర్కొనడం ద్వారా కవి 'ఇంపు' పదానికున్న మూడు అర్థాలూ నిర్ధారిత కల్పించారు. ఇష్టం అనే అర్థాన్ని గ్రహిస్తే భర్త కష్టంలో పాలు పంచుకోవాలన్న కోరిక లో వెళ్ళిందని అర్థం వస్తుంది. ఆనందం అనే అర్థాన్ని గ్రహిస్తే భర్త కష్టంలో పాలు పంచుకోబోతున్నందుకు, భర్త ను చేరబోతున్నందుకు వెళ్తున్నానన్న సంతోషమనే అర్థం వస్తుంది. ఇక

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇష్టమూ, ప్రియమూ లేని ఆశ్రమాన్ని స్వీకరిస్తే భర్త మీద సావిత్రి
ఉన్న అపార ప్రేమ చేత ఇంట్లో తెగింపు చేసి వెళ్తుందన్న
భావం స్ఫురిస్తుంది. నిజానికి అప్పటి సావిత్రి మానసిక స్థితిలో
ఆమె మనసులో ఈ భావాన్ని కలగలసి ఉండేవే. ఇలా ఇన్ని
మనోభావాల ను ఎంతో నేర్పుగా ఒక్క పదంలోనే ఇమిడ్చి
పింగళి సూరన తన మనస్తత్వ విశ్లేషణా నైపుణ్యాన్ని
అద్వితీయంగా చాటారు.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

9) కళా సౌందర్య దృక్పథం

తళ తళ మెఱుఁగులు మెఱయఁగ
పెళ పెళ నుఱుములు చెఱల్లి పెటిల్లన పిడుగుల్
నలు గడ బడ బెడదప్పు ధా
రలు గల బలు వాన జలధరంబులు గురిసెన్.

Ans: అను ధ్వన్యనుకరణ పదాలలో ఇటు వర్ణ విన్యాస వక్రత లో వర్షపు ధార ను ధాటి గా వర్ణించిన పద్యమిది.

'కళాపూర్ణ కథ' అయిన కళాపూర్ణోదయం సుదీర్ఘ గాథ లోని ఒక భాగం అయిన సుగాత్రి శాలీనుల కథలో అన మనోవృత్తి ను దాంపత్య జీవితం లో దగ్గర రావాల్సిందా ఉన్న ఇష్టతను పుట్టించడయిన శాలీనుడిని అటు అత్తగారు అమె ప్రాలలుడు లు మారి సమయమిస్తుంది. ఒక సారి ఒక భయంకర వర్షం ఆ రాత్రి ముంచెత్తగా పల్లెల కథన శాలీనుని భార్య సుగాత్రి ఆ వర్ష ప్రభావం ఆమె భర్త మీద పడకుండా కాపాడుతుంది. ఆ భయంకర వర్షాన్ని వర్ణించే సందర్భంలో ఈ పద్యం వస్తుంది. తళతళమని మెరుపులు మెరుస్తూ, పెళపెళ ధ్వనులతో ఉరుములు ఉరుముతుండగా, పెటిల్లు పెటిల్లు మని నలుదిక్కులా పిడుగులు పడుతుండగా మేఘాలు ధారలు గా పెద్ద వాన కురిపించాయన్నది ఈ పద్యం లోని విషయం.

వర్ణ విన్యాస వక్రత ధ్వన్యనుకరణ పదాలతో కలిసి ఈ పద్యం లో శబ్ద చమత్కారాన్ని నింపింది. ఏదైనా శబ్దాన్ని ధ్వన్యనుకరణ పదం వాడి ధ్వనింపజేస్తే అదొక రకం చమత్కారపు గొప్పదనం ఏమీ లేదు. ఈ పద్యంలో 'తళ తళ' 'పెళ పెళ' 'పెటిల్లు పెటిల్లు' అనేవి వరుసగా

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

మెరుపులు, ఉరుములు, పిడుగులను ధ్వన్యనుకరణ పదాలు.
కాని చివరి రెండు పాదాల్లో మాత్రం కవి ధ్వన్యనుకరణ పదాలు
వాడకుండానే ధ్వన్యనుకరణ పదాలు వాడిన లక్షణం తెప్పించాడు.
ఇది కవి గొప్పదనానికి అర్థమవుతుంది. వాన నీరు
ధారగా వేల మార్లైనా పడినప్పుడు 'నలుగడ బడ బెడిదపు'
పదాల్లోని శబ్దం లా ధ్వనిస్తుంది. అలాగే వాన నీరు కేవలం
జల్లుగా పడ్డప్పుడు ఆ చిటుజల్లు శబ్దం 'రలుగల బలు వాన జల'
పదాల్లోని శబ్దం లా ధ్వనిస్తుంది. కాబట్టి మొదటి రెండు పాదాల్లో
వర్ణవిన్యాస వక్రత లేదు, చివరి రెండు పాదాల్లో మాత్రమే వర్ణవిన్యాసవక్రత
ఉంది. ఇలా వర్ణవిన్యాస వక్రత లేని, ఉన్న పాదాల సమ్మేళనం
ద్వారానే వర్షం యొక్క పూర్తి చిత్రం మన కళ్లకు కదులుతుంది. అందువల్ల
ఈ సమ్మేళనం కవి ఉక్తి సౌందర్య పరంగా సాధించిన గొప్పదనం
అవుతుంది.

వైదర్భీరీతి, ఆరభటీ వృత్తి కి ఈ పద్యం మంచి ఉదాహరణ.
అలాగే ఇందులో ద్రాక్షాపాకము, ప్రసాద గుణము ఉన్నాయి.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

"Q" కళా సౌందర్య ప్రకృథం

మిగుల జగంబు బెగ్గడిల మించెద దుర్ధర వృష్టి యుద్ధతిన్
బుగులుచు, ఘుమా ఘుమౌఘు సముదగ్ర నిరర్గళ ఘర్ఘరార్భటిన్
లగన ఘనోచ్చల జ్జ్వల ఝళంఝళ నిర్ఝర ఝర్ఝరీభవ
న్నగ విగళచ్ఛిలాగణా ఘుణాంఘుణా ఘోషణ భీషణంబుగన్

Ans: ప్రబంధయుగ రచనల్లో ఆధునిక నవలాలక్షణాలు కలిగి అభిమానం విశిష్టమైన కళా సౌందర్యం లోనూ కళాపూర్ణోదయం లోనూ కళా సౌందర్య పూర్ణత్వాని కి మెచ్చుతునక ఈ పద్యం.

'కల్పనా కథ' అయిన కళాపూర్ణోదయ సుదీర్ఘ గాథ లోని ఏకదేశం అయిన సుగాత్రీ శాలీనుల కథ లో తన పుణ్యాత్మ ను దాంపత్య జీవితం లో దగ్గరి కి రానివ్వకుండా ఉన్న ఇల్లరికపుటల్లుడయిన శాలీనుడికి అతని అత్తగారు తమ పూర్వీకుల లో పని కి నియమిస్తుంది. ఒకనాటి ఓక భయంకర వర్షం ఆ రాత్రి ని ముంచెత్తగా పతివ్రత అయిన శాలీనుని భార్య సుగాత్రి ఆ వర్ష ప్రభావం తన భర్త మీద పడకుండా కాపాడుతుంది. ఆ భయానక వర్షాన్ని వర్ణించే సందర్భంలో ఈ పద్యం వస్తుంది. కొండల లాని రాళ్లు దొరలి పడుతూ శబ్దాలు చేస్తూ ఉండగా ప్రపంచం భయపడేలా భయంకరంగా ఆశ్చర్యకరం గా ఉరుముల తో వర్షం కురిసిందని చెప్పడం ఈ పద్యం లోని విషయం.

వర్ణవిన్యాస పటుత ఈ పద్యాన్ని చూడగానే కొట్టొచ్చినట్లు కనపడే కళా సౌందర్యాంశం. ఆరభటి వృత్తి కి దోహదం చేసే అక్షర చయనం అక్షర క్రమ నిర్మాణాలు

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఈ పద్యానికి ఒక విశిష్టమైన శబ్ద సౌందర్యాన్ని ఆపాదించింది. రెండవ పాదంలో 'ఘనా ఘనౌఘ' అనే పదాల్లో ఘ కారం మూడు మార్లు, ఆ ఘ కారమే 'ఘుర్ఘురా' లో రెండు మార్లు మూడవ పాదంలో 'ఘనోచ్చల' అప్పుడు ఒక సారి నాల్గవ పాదంలో 'ఘుణం ఘణా ఘోషణా' అనే పదాల్లో మూడు మార్లు పునరావృతం కావడం వలన వృత్త్యనుప్రాసాలంకారం ఏర్పడింది. 'సముదగ్ర' 'నిరర్గళ' అనే పదాల్లోని గ కార పునరావృత్తి నాలుగవ పాదంలోని 'విగళిత' 'శిలాగణ' అనే పదాల్లోని గ కార పునరావృత్తి లోనూ పద్యం లో ప్రాసాక్షరమైన గ కార ప్రాచుర్యం లోనూ కలిసి పద్యం మొత్తం మీద గ కార ప్రాచుర్యం రూపం లో ఉన్న వృత్త్యనుప్రాసాలంకారానికి దోహదం చేసింది. మూడవ పాదంలో 'ఝలం ఝళ' 'నిర్ఝర' అనే పదాల్లోని ఝ కార అనువృత్తి చవర్గ లోని మిగిలిన అక్షరాలైన చ ఛ జ ల 'ఘనోచ్చల' 'జల' 'ఝర్ఝర' 'విగళచ్ఛిలాగణా' అనే పదాలలో కనపడడం వల్ల; 'ఘోషణా' 'భీషణా' అనే పదాలలో 'షణా' అనే అక్షరాల జంట పునరావృత్తి వల్ల ఛేకానుప్రాసం ఏర్పడడం; ఆయా మాటల ఛేకానుప్రాసమే 'ఘనా ఘనౌఘ' లో 'ఘనాఘన' అలాగే 'ఘుర్ఘుర' 'ఝలం ఝళ' 'ఘుణం ఘణా' అనే పదాలలో కూడా ఉండడం ఈ శబ్ద సౌందర్యాన్ని ఇనుమడింప చేసింది. సంయుక్తాక్షరాల ప్రాచుర్యం, మహా ప్రాణాక్షరాల ప్రాచుర్యం ఆరభటీ వృత్తికి దోహదం చేయడం గమనించవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇన్ని విధాలుగా శబ్ద సౌందర్య లక్షణాలు ఒక దానిలాగే మరొక అక్షరం
రావడం ఉండడం ఈ పద్యాలలో వర్ణ విన్యాస వక్రత ను
అనుసరించినట్లు ఉన్నది.

భావానుగుణమైన శబ్ద సౌందర్యం ఉండడం
బంగారంలో తావి అబ్బినట్లుగా ఉంటుంది. ఇక్కడ ఆరభటీ వృత్తికి
కారకమైన శబ్ద సౌందర్యం పద్యంలో వర్ణించబడుతున్న వస్తువు
భయానకత్వం, అద్భుతత్వం అనే భావాల దృష్ట్యా చక్కని
వర్ణించబడ్డాయి. ఈ పద్యాన్ని ఉదాహరణగా చెప్పొచ్చును.

రసానుగుణమైన రచన ఈ పద్యంలో ముఖ్య విశేషం.
కథ లోని రసవైవిధ్యానికి (లే) రసవైవిధ్యంలో భాగంగా చోటుచేసుకున్న
భయానక రసం ఈ సన్నివేశం ద్వారానే కథ లో ప్రవేశించడం జరిగింది.
భయానక రసానికి స్థాయీ భావమైన 'భయం' ఏ వస్తువు వల్ల
ఏర్పడుతుందో ఆ వస్తువే ఈ పద్యం లో వర్ణించబడింది.
ఈ పద్యంలో జగం లోని మనుషులందరూ ఈ భావనకు ఆలంబన
విభావాలుగా ఉన్నట్లు 'మిగుల జగంబు బెగ్గడిల' అనే పదాలలో
చెప్పబడింది. కాని కథ లోని అర్థాల భాగం ఈ భావానికి నాయకుడు
అయిన సూతుడు ఆలంబన విభావం కావడాన్ని తెలియ చేస్తుంది.
ఈ పద్యంలో వర్ణన జరగక పోయినప్పటికీ ఇక్కడ ఆ భావానికి ఆలంబన
విభావం నాయకుడు అయిన సూతుడే. ఈ వర్ణన అంతా ఆ భావానికి
ఉద్దీపన విభావం.

ధ్వని గర్భితంగా ఈ పద్యం పతివ్రత అయిన సూతుని
పాతివ్రత్య మహిమ ను ప్రకటించడంలోనే ఉపయోగపడుతుంది.
కథ లో అర్జునుడి వర్ణన లో సూతుని అనే పాతివ్రత్య మహిమ కు అనగా
భర్త మీద వర్ణ ప్రభావం లేకుండా చేయగలిగింది చూసినప్పుడు

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

10) ఆమె తన మహిమ లో ఎంత భయానకమైన వర్ణాన్ని తన భక్తుల మీద పడకుండా ఆపగలిగిందో ఈ పద్యాలలో భయానకాల్ల వర్ణన వల్లనే తెలుస్తుంది. కనుక సూరన వాటిలోని మహిమ ను భక్తులకు ప్రసాదించేందుకు కనుకనే శ్రీనాథుని ధ్వనింప చేస్తుంది పద్యం.

మిగిలిన ప్రబంధాల మాదిరిగా ప్రతి పద్య శబ్ద సౌందర్యానికై తాపత్రయపడకుండా ఎక్కడ వాడుతూ సమయోచితంగా మాత్రమే తన శబ్ద సౌందర్య రచనా శక్తి ని వినియోగించే సూరన అద్వితీయ కావ్యరచనా శిల్పాని కి నిదర్శనం గా నిలుస్తుంది పద్యం.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

"Q" కళా సౌందర్య దృక్పథం లో వ్యాఖ్యానం

"ఘుసృణ కుసుమమాలాకేళి పాటల్య లీలన్
గిసలయ ములబాయన్ నీరజం బంబుజాప్తుడు (అ)
విసృమర స్రుమర్శ్యా విభ్రమప్రౌఢి మింటన్
బిసరుహ హిత విస్ఫూర్తి పింగళత్వంబు నొందెన్."

Ans: కవి సార్వభౌమ శ్రీనాథ విరచితమైన ఈ 'మాలిని' వృత్త పద్యం సందర్భోచిత వృత్త వైవిధ్యం లో సాయం సూర్యుని అందాన్ని అందిస్తుంది.

గుణనిధి కథ లో పరమ పాపి అయిన గుణనిధి శివభక్తి మహిమ వలన తన సంకల్పం లేకుండానే మరణానంతరం శివలోకప్రాప్తి పొందడం చెప్పబడింది. తన కారణం గా తల్లి ఇంట్లోంచి గెంటివేయబడ్డాడు గుణనిధి దిక్కు లేక తిరుగుతుంటాడు. పాపి అయిన గుణనిధి జీవితం గొప్ప మలుపు తిరిగి అతడు సద్గతి పొందబోతున్న నాటి సాయం సంధ్య ఇక్కడ వర్ణించబడింది. కథ లో కీలకమైన ఈ మలుపు కు సూచకంగానే ఈ వర్ణన సాగింది. కుంకుమపూల దండల ఎర్రదనం లో, చిగురుటాకుల వన్నెలలో, చలువ ముత్యాల వర్ణశోభలో, విచ్చుకున్న చామరీ మృగాల తోకకుచ్చులను భ్రాంతిని కల్పించు ప్రౌఢత్వము లో ఆకాశంలో పద్మబంధువు సూర్యుని కాంతులు పింగళత్వాన్ని పొందాయి.

ఛందస్సు రీత్యా ఈ పద్యం సాధారణ ఛందస్సులకు భిన్నంగా మాలినీ వృత్తంలో ఉంది. పైగా సంధ్యా కాలపు వర్ణన చేసేటప్పుడు దాన్ని సావేరీ రాగం లో పాడితే బాగుంటుంది కాబట్టి ఈ పద్యం లో సావేరీ రాగం కూడా చేర్చారు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇతివృత్తం దృష్ట్యా చూస్తే కథలో గొప్ప మలుపు తిరిగేటప్పుడు ఒక్కసారిగా తాళం మార్చేయడం వంటివి పాఠకుల్లో కన్పిస్తుంటాయి. ఈ కథలో ఇదో పాపి అయిన గుణనిధి జీవితం గొప్ప మలుపు తిరిగి సద్గతి పొందబోతున్న సమయం సంధ్యా వర్ణన కాబట్టి ఈ పద్యాన్ని విభిన్న వృత్తంలో కూర్చి 'ఛందస్సు'లో 'ఔచిత్యం' పాటించారు.

ధ్వని రీత్యా చూస్తే ఈ పద్యంలో 'వస్తుధ్వని' ఉంది. ఛందస్సు ఒక్కసారిగా విలక్షణంగా ఉండి కథలో కీలకమైన మలుపును ధ్వనింపజేస్తుంది. మరోవైపు వర్ణించబడిన అరుణ అస్తమయ సూర్యుడు కావడం వల్ల ముందు ముందు గుణనిధి అస్తమించబడాన్ని ధ్వనించి 'వస్తుధ్వని'ని ప్రదర్శిస్తుంది.

ఔచిత్యం దృష్ట్యా చూస్తే భావి కథార్థ సూచనకి అనుగుణమైన విశేష ఛందాన్ని ఎన్నుకోవడంలో 'వృత్త ఔచిత్యం' ఉంది. మరణించబోతున్న గుణనిధిని తలపిస్తూ అస్తమయ సూర్యుణ్ని వర్ణించడంలో 'వర్ణనౌచిత్యం' కన్పిస్తుంది.

వర్ణన దృష్ట్యా ఈ పద్యశోభ రమ్యమైనది. మొత్తం పద్యమంతా వర్ణించింది ఎరుపు వర్ణాన్నే. కాని ఒక్క ఎరుపు రంగులోనే ఎన్ని ఛాయలకు (shades) అవకాశం ఉందో అన్ని ఛాయలనూ ప్రకృతి లోంచి ఉపమానాలు గ్రహించి వర్ణించిన తీరు అద్భుతమైంది. ఇది శ్రీనాథుని వర్ణనా పటిమ ని ఘనంగా చాటడంతో పాటు కవి సూక్ష్మపరిశీలనా శక్తికి అద్దం పడుతుంది.

శ్రీనాథుని కలం కుంచెగా మారి సూర్యుని ఎర్రదనపు ఛాయల్ని చిత్రించడంతో పాటు కథలో కీలక మలుపుని వైవిధ్యమైన మాలినీ వృత్తంలో ఇమిడ్చి వృత్తౌచిత్యంలో వస్తుధ్వని ని సాధించిన తీరు నిరుపమానమైనది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

వర్ణ విన్యాస వక్రత ఈ పద్య శబ్ద సౌందర్యాన్ని ఇనుమడింపచేసే అంశం. 'మాల్లం' 'పాటల్ల' 'లీలన' 'కిసలయమల్లబాయన' పదాల లాంటి ల కార పునరావృత్తి వృత్త్యనుప్రాసాలంకారం గా ఏర్పడింది. 'విస్రమర' 'స్రమర' పదాల్లో 'స్రమ' పునరావృతం కావడం ఛేకానుప్రాసాలంకారానికి దారి తీసింది. 'విస్రమ' 'విభ్రమ' పదాల్లోనూ ఒక విధమైన శబ్ద సౌందర్యం ధ్వనించి వర్ణ విన్యాస వక్రతని బలపరుస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

చారిత్రక - సామాజిక దృక్పథంలో వ్యాఖ్యానం

1. ఈ దుష్యంతుడనంతసత్త్వుడు నన్నయ్య గారి అంతరంగ మర్శించా — —

క్రీ.శ. 11 వ శతాబ్ది ప్రాంతం లోని వాతావరణం జైన - వైదిక మతాల మధ్య ప్రతిస్పర్థలు, ప్రతిఘటనలతో కూడి ఉంది. స్త్రీ సాంగత్యము దృష్టికి అతి ప్రాధాన్యం గల జైన ధర్మంలో వాళ్ళు స్త్రీ పురుష - గృహస్థాశ్రమాల సంతులిత దృష్టిగల వైదిక మత విశిష్టతను చాటే నన్నయ గారి ప్రయత్నాన్ని ఇనుమడిస్తున్న, నాటి చారిత్రక, సామాజిక పరిస్థితుల్ని ప్రతిబింబించే విశిష్ట పద్యమిది.

భారత వంశకర్త అయిన భరతుడి పుట్టుక ఈ శకుంతలోపాఖ్యాన ఘట్టంలో చెప్పబడింది. అట్టి భరతుడికి ఘనమైన వారసత్వాన్ని అందించిన అతని తండ్రి దుష్యంతుడి ఉత్తమవృత్తం ఈ పద్యంలో కన్పిస్తుంది. అనంతమైన బలం కలిగిన దుష్యంతుడు సముద్రాల చివర దిశలలో అలంకరింపబడిన విశాల భూమండలం తనకు అధీనమై ఉండగా, సూర్యకిరణాలకీ - వాయువులకైనా ప్రవేశ సాధ్యం గానంత తీవ్రమైన భయంకరాలైన అడవి ప్రాంతాలలో సహా లోటులేకుండా మనువు మొదలైన రాజుల వంటి వర్తనంతో, భుజబలంతో, ఏలుబడి చేపట్టి పాలించాడు.

నన్నయ వేంగిని పాలించిన తూర్పు చాళుక్య రాజు రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో ఉన్న క్రీ.శ. 1022-1061 ప్రాంతం లోని కవి. అరణ్యాలతో కూడిన భూమిని పాలించడం ఏమీ గొప్ప కాదు. కాని కవి దుష్యంతుని గొప్పగా ప్రత్యేకించి

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

చెప్పడం వెనుక అనేక కారణాలు కన్పిస్తాయి.

ప్రాచీన భారత రాజులు అడవుల్ని నరికేవారు కాదు, వారు అరణ్యాల్ని కాపాడడాన్ని గర్వంగా భావించే వారని చెప్పడానికి ఇది తార్కాణం.

అరణ్యాలలోనే ఋషులుంటారు. ఆనాటి రాజులు తాము శాంతులైన ఋషుల అదుపులో ఉండాలని కోరుకునేవారు. తమ దూకుడు చేత రాజ్యానికి నష్టం వాటిల్లకుండా నివారించగలవారు ఋషులే. అట్టి ఋషుల ప్రశాంత జీవనానికి అడవులే శరణ్యం.

ఆనాడు జీవకారుణ్యాన్ని గురించి చెప్పే జైనమతానికి సమాధానంగా నన్నయ వైదిక మతం కూడా పర్యావరణ రక్షణ కోసం శ్రద్ధ చూపుతుందని చెప్పడం ఇక్కడ గమనించవచ్చు.

నన్నయ కాలానికి పట్టణ నిర్మాణం బాగా వృద్ధి చెందింది. అయితే వైదిక మతం ఎప్పటికప్పుడు ప్రజల్ని పర్యావరణానికి అనుకూలంగా (eco-friendly) నగరీకరణ చేయమనేది. పురాతత్త్వవేత్తలు సైతం తమ వ్యాసాల్లో భారతీయుల ప్రాచీన నగర నిర్మాణం పర్యావరణానికి అనుకూలంగానే జరిగిందని రాస్తారు. అది ఇక్కడ ప్రతిఫలిస్తుంది. పైగా ఈ వైదిక మత పర్యావరణానుకూల భావాన్ని నన్నయ తన రాజుకి బోధిస్తున్నట్లుగా కూడా తోస్తుంది.

'ఆదిదుశ్చరిత్ర నైతె' అనడం లో నూటికి నూరుపాళ్ల ధర్మాన్ని పాటించే ధూతయశ రాజుల్లా పాలించాలని నన్నయ తన రాజుకి బోధిస్తున్నట్లుంది.

'అజాతశత్రుండై' 'బాహువీర్యంబునన్' పదాలు

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

రాజు యొక్క యుద్ధ స్ఫూర్తిని స్ఫురింపచేస్తున్నాయి. జైన మతంలా తీవ్ర అహింసను గాక అహింస-హింసల సంతులనం చేతనే ప్రకృతి రక్షింపబడుతుందనే వైదిక మత భావాన్ని నన్నయ ఇలా ఈ పద్యంలో రంగరించారు.

చారిత్రక వాస్తవిక వాదులు, మార్క్సిస్టుల ప్రకారం నన్నయాది కవులు రాజుల వలే భూస్వాముల వ్యవస్థను రక్షించేందుకు, వర్గ పోరాటాన్ని నిరోధించేందుకే తమ రచనలు చేశారు. ఇందులో గూడా రాజు గొప్పతనాన్ని అతిశయించి చెప్పడం ద్వారా అసమానతల్ని పెంచి పోషించబడ చేశారు. మైదాన ప్రాంతాల కన్నా అటవీ ప్రాంతాలతో నిండిన రాజ్యాన్ని పాలించడం చాలా కష్టం. అటవీ జాతుల్ని అదుపులో పెట్టడం, క్రూర మృగాల బారి నుంచి రక్షించడం ఇత్యాది అదనపు బాధ్యతలుంటాయి. దుష్యంతుడు అడవులతో నిండిన భూమిని పాలించడం ద్వారా అతని గొప్పదనాన్ని అతిశయించి చెప్పేందుకు వీలవుతుందని అందుకే కవి ఇలా అడవుల్ని ప్రస్తావించి వేశారని మార్క్సిస్టులంటారు.

దళిత వాదులు బ్రాహ్మణ్య వ్యవస్థను పోషించేందుకు నన్నయాదులు ఇలాంటి రచనలు చేస్తారంటారు. 'నా విష్ణుః పృథివీ పతిః' వంటి విశ్వాసాలను ప్రజలలో కల్పించి తద్వారా బ్రాహ్మణులు, క్షత్రియులు పాత్ర ఉద్యుక్తులై సమాజంలో శాశ్వతంగా ఉన్నతస్థానం పొందేందుకు యత్నిస్తారని అందులో భాగంగానే బ్రాహ్మణులైన కవులు క్షత్రియులైన రాజుల్ని తమ రచనల్లో ఇలా అతిశయించి చూపుతుంటారని దళితవాదులంటారు.

ఏదేమైనా భారతంలోని ఉత్తమ వారసత్వాన్నిచ్చిన దుష్యంతుని గొప్పతనంతో పాటు నన్నయనాటి చారిత్రక-సామాజిక పరిస్థితులకూ ఈ పద్యం అద్దం పడుతుంది.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. మనస్తత్వ దృక్పథం లో వ్యాఖ్యానం

"అరయుము కేశి కోదలచ కప్పుడు దాపగ కేసె నమ్మవా
పురుషుని పాలికిం బలుల పోవగ వీరలలోన యేను కై
చ్చెర జని కాటురంబు దగ జేయుదునో? యటుగాక పాండవే
వరపుడ మోడి చేయుదునొ వారికి మాధవ! నిశ్చయింపుమా"

మనస్తత్వ విశ్లేషణ లో తిక్కన అందెవేసిన చెయ్యి అని నిరూపించే అనేక పద్యాల్లో ఆణిముత్యం ఈ పద్యం.

అరణ్య అజ్ఞాత వాసాలను ముగించుకొని వచ్చిన పాండవులు దుర్యోధనుడు తమకు రాజ్యభాగం ఇవ్వడానికి సిద్ధంగా లేడని సంజయుడి ద్వారా తెలుసుకుంటారు. అయినా శ్రీకృష్ణుని ద్వారా మరొక్కసారి రాజ్యభాగం అడిగి చెప్పండని రాయబారం పంపుదామని ధర్మరాజు నిర్ణయిస్తాడు. పంచ పాండవులూ తమ సందేశాలు వినిపించాక ద్రౌపది కృష్ణుని తో పలికే సందర్భం లోనిది ఈ పద్యం. రాయబారం కుదిరితే తాను ఎదుర్కోవాల్సిన అవమానకర పరిస్థితుల గురించి ద్రౌపది పడుతున్న ఆవేదన ఇక్కడ వెల్లడి అవుతుంది. ఆనాడు ఆ ధృతరాష్ట్ర మహారాజు ముందూ వెనకా ఆలోచించక పోవడం వల్ల ఆ జూదమప్పుడు కోడలు కూడా కేమకొ నన్ను దాసిని చేశాడు. ఇకమీదట కూడా నా భర్తలు ఆ మహానుభావుడి దగ్గరకు వెళ్తే నేను కూడా వారితో పాటు శీఘ్రంగా ఆ కౌరవ నివాసానికి చేరి అక్కడ ఊడిగం చెయ్యాలా? లేక ప్రీత ధర్మాన్ని అనుసరించి దాస్యం చెయ్యాలా? నీవే నిశ్చయించు, అని ద్రౌపది కృష్ణుని తో పలికింది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

[illegible]

ద్రౌపదిని దుర్యోధన-దుశ్శాసనులు నువ్వు దాసివి అన్నప్పుడు మౌనంగా ఉండడం చేత ధృతరాష్ట్రుడూ అందుకు అంగీకరించినట్లేనని ద్రౌపది చెప్పి వాదిస్తుంది. కాబట్టి ధృతరాష్ట్రుడూ నన్ను దాసి అన్నట్లే, ఇక తన మాటలో విలువ ఉండాల్సిన పనిలేదు.

'అరయుమి కేసి' అనడం లో ధృతరాష్ట్రుడు ముందూ వెనకా ఆలోచించలేదని ద్రౌపది భావన. ఈ కోడలు దొరకుంటే తర్వాత కోడలు వచ్చి 'మామగారూ, వారు నన్ను దాసి అంటే ఏమి చింతించక మౌనంగా ఉన్నారెందుకు, అంటే మీరూ కూడా నన్ను దాసిగా అంగీకరించినట్లేనా?' అని అడగవచ్చుని ఆలోచించకుండా మౌనం వహించాడు. నా కోడల్ని దాసి అంటున్నారేంటని నిలదీయకుండా దేనికి ఉన్నాడని అతని తప్పు ఎత్తి చూపుతుంది.

'మహాప్రాజ్ఞుడు' అని ధృతరాష్ట్రుని సంబోధించడం లో అంతులేని లోతు ఉంది. ఇది సరిగ్గా వ్యతిరేకార్థంలో అధిక్షేపాత్మకం గా ద్రౌపది వాడింది.

'వీరల తోన యేను వెచ్చెర కఱి' అన్నప్పుడు నాకు ఈ భర్తల వెనకే బానిసలా వెళ్లే మనస్తత్వం లేదు. నాకంటూ నాదైన వ్యక్తిత్వం ఉంది అని ఆమె ధ్వనింపజేస్తుంది.

అన్నదెల్లి అంగీకారం చెయ్యాలా? దాస్యం చెయ్యాలా? అనడం లో నిందింపు ఉంది. ఒకప్పుడు భర్తల్ని ఈ పదం మీద

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

బాగా కోపం వస్తే దాస్య నాంగదీసి నాంగదీసి నిందించే తత్త్వం ఇక్కడ కనబడుతుంది. ద్రౌపది ని 'దాసి' దుర్యోధనుడు సంబోధించడం చేత ధృతరాష్ట్రుని పై ఆమెకు గ్లాని ఏర్పడింది. అలాంటి వ్యక్తి ని నేను 'మామగారు' అనాలా 'అయ్యగారూ' అనాలా ... అని అంటుంది. అతని మొహం చూస్తేనే గుర్తొచ్చే ఆకారం తనను దాసి గా సంబోధించడం. సంధి కుదిరితే ఆ ఇంటికి వెళ్ళాలి వస్తుంది, అప్పుడు మామగారు అని పిలవాల్సి వస్తుంది. అలా నేను పిలవలేను. అతన్ని గౌరవించాలి, కాని నేను గౌరవించలేను. అతని పై ద్వేషం తప్ప ఏమీ లేదు. ఈ ద్వేషమంతా దాచుకుని అతన్ని గౌరవంగా మామగారూ అని పిలవలేను. ఈ నటనంతా నా వల్ల కాదు. ఇది నివారించాలంటే ఆ ఇంటికి వెళ్ళరాదు. కనుక సంధి జరగరాదు అనే ద్రౌపది మనోవాంఛ.

తనకు ఆ రోజు అంతటి తీవ్ర అవమానం జరిగినా అతడు నిమ్మకు నీరెత్తినట్లు దేనికీ చలించకపోవడం ఆమెను ఆమె మనసు ను ఛిద్రం చేసింది. తిరిగి కలిసే ప్రసక్తి లేదని తేల్చి చెబుతుంది.

అతని దృష్టిలో విలువ లేకుండా పడిపోయిన ద్రౌపది మనసు అద్దానికి తగిలిన తన మనస్తత్వ చిత్రణా వైరుధ్యం లో రమణీయంగా ఈ పద్యం లో అద్దం పట్టాడు.

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Q. కళా సౌందర్య దృక్పథం లో వ్యాఖ్యానించండి.

ఎగిరించకు లోహ విహంగాలను!
కదిలించకు సుప్త భుజంగాలను!
ఉండనీ,
మస్తిష్క కులాయంలో!
మనోవల్మీకంలో!

అంతరాంతర భయంకర
ప్రాంతరాలలో నీ విహారం?
మృత్యుదారిలో నీ సంచారం?

పలికించకు మౌన మృదంగాలను!
కెరలించకు శాంత తరంగాలను!
హృదయంలో దీపం పెట్టుకు!
మహానగరి సరిహద్దులు ముట్టకు!

Ans: 'అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం!' అన్న శ్రీశ్రీ పలుకులు విప్లవాత్మకంగానే కాదు అటు కవిత్వ శైలికి వర్తిస్తాయి. చెప్పేందుకు నిదర్శనం గా నిలిచే అద్భుత కళా సౌందర్యం నింపుకున్న 'మహాప్రస్థానం' లోని కవిత ఇది.

అభ్యుదయ కవిత్వానికి మ్యానిఫెస్టో లా నిలిచే శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండ కావ్యం లోని 'సాహసి' అనే కవితా ఖండిక ఇది. నిద్రిస్తున్న ఆలోచనల్ని లేపవద్దని, ఒక పరిధి దాటి ఆలోచనలకు వెళ్ళవద్దని అది ప్రమాదమని చెప్పినట్లు బయటకి కన్పిస్తుంది. కాని 'సాహసి' అన్న శీర్షిక ద్వారా కవి నిజానికి సవాలు చేస్తున్నాడని తెలుస్తుంది. మరొకట

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ధైర్యం చేసే చేవ ఉంటేనే మీరు నిర్వాసి ~~అయితేనే~~ ఆ స్థాయిలో ఆలోచించండి అన్న సవాలు లోపల నిబిడమై ఉంది కవితలో.

నిర్మాణ దృష్ట్యా చూస్తే ఇది శీర్షిక గల కవిత. పైగా ఈ శీర్షిక "పరిపూర్ణ శీర్షిక" కావడం విశేషం. కవిత లో పైకి కన్పించే అర్థం వెనుక దాగున్న సవాలు, కవిత అసలు అర్థం శీర్షిక ద్వారానే తెలుస్తాయి. శీర్షిక ద్వారానే కవిత అర్థం పరిపూర్ణమవుతుంది, అందుకే ఇది పరిపూర్ణ శీర్షిక.

రూపశిల్పం దృష్ట్యా ఇది గేయమవుతుంది. ప్రధానం గా చతురస్రం లో సాగింది. ~~ఈ~~ గేయాలకు ~~ఊళ్ళు~~ అవసరం లేదు కనుక కవి సరిసంఖ్య గణాత్మక చతురస్రాన్ని ఎన్నుకుని ఉంటారు. ~~అయితే~~ గేయమంతా మూడుపాదాల్లు చతురస్రంలో సాగక కొత్త పదప్రయోగాలు చేశారు. మూడవ పాదం గా ఒక్క ఖండం వాడి ఒక ~~ఊళ్ళు~~ ~~చేసి~~ ... మళ్లీ నాల్గవ పాదంలో చతురస్రగతి నడిపారు. మొదటి చరణం ముగిసిందని దాని చివరి పాదం భిన్నం గా ఉండడం ద్వారా తెలుస్తుంది. రెండవ చరణం ఖండం లో సాగినా మొదటి, చివరి పాదాల్లో ఒక లఘువు అధికం గా వచ్చింది. ఇలా రావడం వలన ఆ పాదాలు అక్కడ తెగుతాయి. చివరి చరణం చతురస్రగతిలోనే సాగినా మూడవ పాదం లో మాత్రం రెండు ~~మాత్రలు~~ మాత్రలు తగ్గాయి. ఇలా తగ్గడం వలన ఆ మాత్రల ఖాళీ పూరించబడుతూ మనం సాగదీసి చదువుతాం. గేయం ఈ చిన్న అంతరం ఒక ~~ఊళ్ళు~~ తెచ్చిందని ప్రవాదం చేస్తుంది. మలుపు పాదాల రెండవ పాదం లో ఇలా ఒక ~~ఊళ్ళు~~ నివ్వడం లో ఆ మలుపు ఒ మంత్రముగ్ధం లాంటి శక్తి వస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

ప్రతీక వాదం దృష్ట్యా చూస్తే శ్రీశ్రీ ఈ కవితలో భావ చిత్రాలు వాడడం ద్వారా భావ స్ఫూర్తి కలిగించడం అనే పద్ధతిని వాడారు. లోహ విహంగాలు ఎగరడం, సుప్త భుజంగాలు కదలడం, భయంకర ప్రాంతరాల విహారం, ముక్కదాలలో సంచారం, శాంత తరంగాలను కెరలించడం ఇలాంటివన్నీ మన కళ్లకు దృశ్యాన్ని కడుతున్నాయి, అయితే శ్రీశ్రీ చెప్పదల్చుకుంది ఆ దృశ్యాలు కావు, వాటి ద్వారా కలిగే ప్రమాదకర వాతావరణమనే భావస్ఫూర్తి మాత్రమే.

శక్తివంతమైన పదాల్లో భావాన్ని వ్యక్తీకరించడానికి శ్రీశ్రీ పెట్టింది పేరు, మూఢ మస్తిష్కాన్ని 'మృత్యునగరి' అనే ఒక్క పదంలో పట్టి చూపడం ఇందుకు నిలువెత్తు నిదర్శనం.

తన కలంతో తెలుగు పదాలకు కొత్త నడకలు నేర్పిన శ్రీశ్రీ కళా సౌందర్యానికి శాశ్వత ప్రతీకగా నిల్చిపోతుంది కవిత.

(రూపశిల్పం దగ్గర గేయ పాదాల్ని రాసి గణ విభజనలు చేసి చూపాలి.)

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

10. ఆధ్యాత్మిక దృక్పథం లో వ్యాఖ్యానం

ప్రత్యక్షరంగురుడు నాశ్రయించని మహాశుంభము సేవించి, వా
డంకోన్నిరుంబున మందరక్షయుగ దీపాంధకారమును మాడ్కి
యొక్కంత్రోచి ఘృతంబునించి నిజవస్త్రం) నాంతమును జించి వే
నాక్కొన వత్తిగ నిలువది చెను శిఖిన యోజించె వైశ్వానరుని.

భక్తి భావం, సంకల్పం, అనుభూతుల లో ఏ మాత్రం పవిత్రత లేకుండా కేవలం ఆచార్య దీక్ష, పర్వ మాహాత్మ్యాల చేతనే వ్యక్తులకు సద్గతి కలుగుతుందని ఆధ్యాత్మికత ను ప్రతిపాదించే గుణనిధి కథా పద్యమిది.

పరమ పాపాత్ముడైన గుణనిధి తన సంకల్పం ఏ మాత్రం లేకుండానే శివరాత్రి మహిమ వల్ల మాత్రమే సద్గతి పొందడం గుణనిధి కథాంశం. గుణనిధి చెడునడతను దాచి మోసగించిందని కోపించి అతని తల్లి ని తండ్రి యజ్ఞదత్తుడు ఇంటి నుంచి గెంటివేస్తాడు. [illegible] తననాదరించే తల్లి లేకపోవడం లో దిక్కు తోచక గుణనిధి తిరుగుతూ ఉంటాడు. ఆకలి తో రోజంతా మాడి [illegible] చివరికి [illegible] ఆలయం లో ప్రసాదాలు సంగ్రహించాలని [illegible] అందరూ నిద్రపోయేదాకా మేల్కొంటాడు. తర్వాత లోనికి ప్రవేశించి చీకటి గా ఉండడం లో తాను తినదలచిన అన్నము ను స్పష్టంగా చూడదలచి (x) తన ధోవతి అంచు చించి చేతిలో నలిపి వత్తి గా చేసి, దీపపాత్రలో నేయి పోసి, వత్తి అను నేతిలో తడిపి దానిని అగ్ని లో సంధానించాడు. [(x) గది మూలమున్న కొడిగట్టుతున్న దీపాంధకారము ను పైకి ఎగదోసి] ఈ యాదృచ్ఛిక చర్యయే 'శివారాధన' ఆచారం గా మారడం ఇక్కడ విశేషం.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

వేదాల్లో భగవంతుని లో మోక్షానికి మార్గం:
యజ్ఞయాగాదులనే భావించేవారు. ఉపనిషత్తుల్లో జ్ఞాన మార్గం ద్వారా మోక్షాన్ని పొందడం చెప్పబడింది. తర్వాత జానపదుల సంస్కృతి సంప్రదాయాల ప్రభావం చేత విగ్రహారాధన, దేవాలయాలు, భగవత్సంబంధ స్థల-కాలాలకు ప్రాధాన్యం రావడం జరిగాయి. ఈ పరిణామ మొత్తం పామరులకు స్త్రీలకు కూడా మోక్షాన్ని పొందడం చేత, క్రమంగా దీనికి అధిక ప్రచారం లభించి శుద్ధ వైదిక విధానం ఉపమర్దనమయింది.

తర్వాతి కాలంలో రామానుజాచార్యులు ఇత్యాది గురువుల కృషి వల్ల భక్తి ఉద్యమం ఉధృతంగా ప్రబలింది. మనిషి & అంతరంగికమైన భక్తి సాధన, ఆధ్యాత్మికమైన అంతరంగిక అనుభూతి ముఖ్యం. ఇవి గనుక ఉంటే బహిర్గత ఆచారాలు తీర్థ-క్షేత్ర యాత్రలు, నామ కైంకర్యాలు మొదలైనవి అవసరం లేదు. ఈ అంతరంగిక అనుభూతి లేనప్పుడు ఎన్ని ఆచారాలు పాటించినా, ఎన్ని క్షేత్రాలు తీర్థాలు తిరిగినా నిష్ప్రయోజనమని భక్తి ఉద్యమ తత్వం చెబుతుంది.

దానితో ఈ ఉద్యమాన్ని ఖండిస్తూ తిరిగి భక్తి ఆచారాలు, స్థల-కాల మహిమల గొప్పదనాన్ని చాటిచెప్పే సాహిత్యం ముమ్మరంగా సాగింది. దానిలో భాగంగానే వ్యక్తి సంకల్పం, అనుభూతులతో ఏ సంబంధం లేకుండా దైవ సంబంధ ఆచార, స్థల, కాలాల మహిమ వల్లనే వ్యక్తులు సద్గతి పొందుతారనే తత్వం ప్రచారం చేశారు.

ఈ సందర్భం లో శివరాత్రి 'పర్వ' దినాన

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

'దీపారాధన' అనే ఆచారం పాటించబడడం చూపారు.
తాను తన దొంగతన ఆలోచన తీరిపోవా చూసుకునేందుకు
మాత్రమే గుణనిధి దీపం వెలిగించాడు. కాని అది శివరాత్రి
పర్వదినం కావడం, ఆ ప్రదేశం శివాలయం అందునా శివలింగ
సాన్నిధ్యం కావడం వల్ల యాదృచ్ఛికంగానే దీపం వెలిగించినా దానికి
శివరాత్రి దీపారాధన ఆచార మహిమ కలిగింది. ఫలితంగా
గుణనిధికి ఏ భక్తి భావం లేకపోయినా కేవలం సంకల్పం కూడా
లేకపోయినా అతనికి ఆ శివరాత్రి దీపారాధన ఆచార మహిమ
ఫలం దక్కి తీరుతుంది.

పౌరాణిక దేవతల్లో శివుణ్ణి పరమ దైవంగా
భావించే తత్త్వం శైవ సంప్రదాయం. గుణనిధి కథ ఈ శైవ సంప్రదాయానికి
చెందినదే.

భక్తి భావన, సంకల్పం, అనుభూతుల లాంటి సంబంధం లేకుండా
భగవత్సంబంధ ఆచార, స్థల, కాల మహిమల వల్ల మాత్రమే వ్యక్తి
సద్గతి పొందగలడన్నది మొత్తం మీద
ఈ పద్యం లో ఇమిడి ఉన్న తాత్వికత.

Downloaded at : www.ourstudycircle.in
Downloaded at : ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in

Downloaded at : ourstudycircle.in